మంగళవారం
23-1-2024
సంపుటి : 20 సంచిక : 134
పేజీలు : 12 + 24
వెల : రూ. 6/-
www.ninadam.co.in
# నినాదం
నిఖార్సైన జర్నలిజం
Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar.

## ధరణిపై లోతుగా అధ్యయనం



- త్వరలోనే మధ్యంతర నివేదిక
- ధరణి కమిటీ సభ్యుడు రేమండ్ పీటర్

హైదరాబాద్, జనవరి 22 (నినాదం న్యూస్) : 'ధరణి'లో ఉన్న సమస్యలను అర్థం చేసుకుంటున్నామని.. త్వరలోనే ప్రభుత్వానికి నివేదిక ఇస్తామని ధరణి కమిటీ సభ్యుడు రేమండ్ పీటర్ తెలిపారు. సోమవారం నాడు ఆయన మీడియాతో మాట్లాడుతూ... 'ధరణి' లొసుగులపై చర్చిస్తున్నామని.. అన్ని అంశాలను

## అసోంలో రాహుల్‌కు చేదు అనుభవం

- రాహుల్ గాంధీకి ఆలయంలోకి నిరాకరణ
- ఆందోళనకు దిగిన రాహుల్



రాహుల్ గాంధీ భారత్ జోడో న్యాయ్ యాత్ర చేపట్టిన తొలిరోజు నుంచే అనేక చేదు అనుభవాలు ఎదురవుతున్నాయి. మణిపుర్‌లో పాదయాత్ర ముగించుకుని అసోంలో అడుగుపెట్టిన సమయంలో యాత్ర నిర్వాహకులపై కేసు నమోదు చేశారు.

## జింఖానా గౌరవాల జాడేది?



- పోలీసు కుటుంబాల్లో నైరాశ్యం
- వేడుకలకు కెసిఆర్ సర్కారు మంగళం
- ప్రజల మధ్య పొందే ఆ గౌరవమేదీ
- హానెస్ట్ ఆఫీసర్ల ఆవేదన
- రేవంత్ సర్కారుపై నమ్మకం

ఒక్కో సందర్భంలో తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా ప్రజారక్షణలో ముందుంటారు. అలా ప్రాణాలు కోల్పోయిన సందర్భాలూ చరిత్రలో అనేకమున్నాయి.

మిగతా 2వ పేజిలో..




నిద్రాహారాలు మాని, కుటుంబ సభ్యులకు కూడా దూరంగా ఉండి, ప్రజలను రక్షించే ప్రతి పనిలో కూడా ముందుండే పోలీస్ అన్నలకి గుర్తింపు కరువైందా..? నిజాయితీగా కష్టపడ్డ వారికి తగిన గౌరవం దక్కడం లేదా..? గత ప్రభుత్వంలో భజన చేసిన వారికే గౌరవాలు దక్కాయా..? అత్యంత క్రమశిక్షణ కలిగిన వ్యవస్థగా గుర్తింపు ఉన్న పోలీసు వ్యవస్థలో ఎంతో గౌరవంగా భావించే., అద్భుతంగా భావించే గౌరవ పురస్కారాలు, అవార్డులు ఆగిపో యాయా....?? వీటన్నిటికీ సమాధానం అవునేనని కొంతమంది సీనియర్ పోలీసు అధికా రులు అంటున్నారు. జింఖానా గ్రౌండ్లో పోలీసు కుటుంబాలు, ప్రజలు, అధికారుల మధ్య జరిగే ఆ గుర్తింపు.., ఆ వేడుక ఆగిపోయి నాలుగేళ్లయింది. ఎందుకు..? అసలేం జరిగింది..? - మోహన్ పూసాల నినాదం (జనవరి 22) :

## పార్టీకి ప్రభుత్వానికి మధ్య సమన్వయ లోపం

- సోషల్ మీడియా దుష్ప్రచార ప్రభావం
- అభూతకల్పనలు, అబద్ధాల ప్రచారం
- ఓటమికి ఇదే కారణమంటూ కెటిఆర్ విశ్లేషణ



హైదరాబాద్, జనవరి 22 (నినాదం న్యూస్): పార్టీకి ప్రభుత్వానికి సమన్వయం లేకపోవడం వల్లే అసెంబ్లీ ఎన్నికల్లో ఓడిపోయామని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. సోషల్ మీడియాలో జరిగిన అసత్య ప్రచారాన్ని గట్టిగా తిప్పి కొట్టలేకపోయామన్నారు. కాంగ్రెస్ అభూత కల్పనలు, అబద్ధాలతో ప్రజలను తప్పు దోవ పట్టించారని విమర్శించారు. సోమవారం తెలంగాణ భవన్‌లో నల్గొండ లోక్ సభ నియోజకవర్గ సన్నాహక సమావేశంలో కేటీఆర్ మాట్లాడుతూ.. ఫిబ్రవరి మొదటి వారం నుంచి అసెంబ్లీ నియోజకవర్గాల సమీక్షలు మొదలవు తాయ న్నారు. తాము ఇంకా మాట్లాడటం మొదలు పెట్టనే లేదు.. కాంగ్రెస్ వాళ్ళు ఉలికి పడుతున్నారన్నారు. మిగతా 2వ పేజిలో..



## అయోధ్య అంతా త్రేతాయుగంలో ఉన్నట్లుగా ఉంది

- ఇక్కడంతా ఇక రామమయం
- ఉత్తరప్రదేశ్ సీఎం యోగి ఆదిత్యనాథ్



అయోధ్య:అయోధ్య ప్రాణప్రతిష్ఠతో ఇక్కడంతా.. త్రేతాయుగంలో ఉన్నట్లుగా ఉందని ఉత్తరప్రదేశ్ సీఎం యోగి ఆదిత్యనాథ్ అన్నారు. అయోధ్యలో ఇకపై కర్ఫ్యూలు, కాల్పులు ఉండవని ఆదిత్యనాథ్ అన్నారు. రామ మందిరం ప్రారంభోత్సవం

## బాలరాముడి సేవలో తరలించిన ప్రముఖులు

- చినజీయర్ సహా ప్రముఖుల అయోధ్యకు రాక
- ఇదోక అద్భుత అనుభూతి అన్న పవన్ కళ్యాణ్

అయోధ్య: అయోధ్యలో శ్రీరాముడి ప్రాణ ప్రతిష్ఠ కార్యక్రమం వైభవంగా కొనసాగింది. 'జై శ్రీరామ్' నినాదాలతో అక్కడి వీధులన్నీ మార్మోగాయి. ఇప్పటికే పలువురు సినీ, రాజకీయ, క్రీడా ప్రముఖులు, పారిశ్రామిక వేత్తలు రామమందిరం వద్దకు చేరుకుని స్వా మిని దర్శించున్నారు. 2వ పేజిలో..



# అయోధ్యాపురిలో... అపూర్వ ఘట్టం ఆవిష్కృతం

- రామ్‌లల్లా విగ్రహానికి వేదోక్తంగా పూజలు
- పూజల్లో పాల్గొన్న ప్రధాని మోడీ
- హాజరైన మోహన్ భగవత్, ఆనందీబెన్, యోగి
- రామనామంతో మార్మోగిన అయోధ్యాపురి

అదిగదిగో అయోధ్యాపురి.. రఘుకుల తిలకుడు ఏలిన నగరం.. జగదభిరాముడి జన్మస్థలం.. భవ్య మందిరంలో దివ్య తేజస్సుతో బాలరాముడు కొలువుదీరడంతో.. యావత్ భారతం.. పులకించిపోయింది. ప్రపంచం యావత్తూ వీక్షించి తరించింది. శ్రీ బాల రాముడి ప్రాణ ప్రతిష్ఠ పూజలో భాగంగా రామయ్యకు హారతి పట్టారు ప్రధాని నరేంద్ర మోదీ. 500 ఏళ్ల తరువాత శ్రీరామచంద్రుడు అయోధ్య ఆలయంలో కొలువుదీరారు. బాల రాముడి రూపంలో వజ్ర వైఢూర్యాలతో నిండు అలంకరణలో సుందర రూపుడై నిల్చుని ఉన్నారు. నిండు అలంకరణలో బాల రాముడిని చూసేందుకు రెండు కళ్లు సరిపోవు. సుందర రూపుతో, చిరు దరహాసం చిందిస్తూ మనోహరంగా ఆ శ్రీరామచంద్రుడు నిలుచుని ఉన్నారు. మనోహర రూపంతో కొలువుతీరిన రాములో పాదాల చెంత పద్మాలను ఉంచి ప్రత్యేక పూజలు చేశారు. దీంతో అయోధ్యలో అద్భుత ఘట్టం అవిష్కృతమైంది.



## మన రాముడు వచ్చేశాడు

### కొత్త కాలచక్రం మొదలయ్యింది

- ఇక టెంట్లో ఉండాల్సిన పనిలేదు
- శతాబ్దాల నిరీక్షణకు తెర
- సహనం, కృషి, త్యాగాల ఫలితమే ఈ ఉజ్వల ఘట్టం
- ఎక్కడో లోపం వల్నే ఇన్నాళ నిరీక్షణ
- అందుకు రాముడిని క్షమాపణలు కోరుకుంటున్నా
- మన ఆస్తి..అస్తిత్వం.. సత్యం అంతా రాముడే
- ఉద్వేగపూరతి ప్రసంగంలో ప్రధాని మోడీ

రాముడు వచ్చేశాడు..మన రాముడు వచ్చేశాడు.. నభూతో నభవిష్యతి అనే రీతిలో అయోధ్యలో బాల రాముని ప్రాణప్రతిష్ఠ చేశారు.



శ్రీరాముడికి ప్రధాని తొలిహారతి – పట్టు వస్త్రాలు, వెండికిరీటం సమర్పణ

## పదేళ్లలో పూలే ఇప్పుడే గుర్తుకు వచ్చారా

- పూలే స్ఫూర్తితోనే ప్రజలు కాంగ్రెస్‌కు పట్టం కట్టారు
- పూలే పేరునే ప్రజాభవన్‌కు పెట్టుకున్నాం
- ఎమ్మెల్సీ కవితకు పొన్నం స్ట్రాంగ్ కౌంటర్



హైదరాబాద్, జనవరి 22 (నినాదం న్యూస్): పదేండ్లు అధికారంలో ఉన్నప్పుడు మహాత్మా జ్యోతిరావు పూలే విగ్రహాన్ని అసెంబ్లీ ప్రతిష్ఠించాలన్నది యాదికి రాలేదా అంటూ బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవితపై మంత్రి పొన్నం ప్రభాకర్ విమర్శలు గుప్పించారు. కవిత డిమాండ్‌పై మంత్రి పొన్నం ప్రభాకర్ తనదైన శైలిలో స్పందించారు. ఈ వ్యవహారానికి సంబంధించి ఎక్స్ వేదికగా కవితకు మంత్రి గట్టి కౌంటర్ ఇచ్చారు. మహోన్నతుడు మహాత్మా జ్యోతిరావు పూలే విగ్రహాన్ని అసెంబ్లీలో ప్రతిష్ఠించాలని కోరం విడ్డూ రంగా ఉందని వ్యాఖ్యలు చేశారు. పదేండ్లు అధికారంలో ఉన్నప్పుడు యాదికి రాలేదా అని నిలదీశారు. మహాత్మా జ్యోతిరావు మిగతా 2వ పేజిలో..

## దేశచరిత్రలో సువర్ణాధ్యాయం

### ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖడ్



అయోధ్య:చారిత్రక నగరం అయోధ్యలో రామ మందిర ప్రాణప్రతిష్ఠ సందర్భంగా దేశ ప్రజలకు ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖడ్ శుభాకాంక్షలు



## కాంగ్రెస్ డ్రామాలు చూస్తున్నారు

- మేమేమీ తొందరపడడం లేదు
- అనేకసార్లు పడిలేచిన అనుభవం మాది
- మాజీమంత్రి నిరంజన్ రెడ్డి వెల్లడి

కాంగ్రెస్ డ్రామాలను ప్రజలు చూస్తున్నారని బిఆర్ఎస్ నేత, మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి అన్నారు.

## రాహుల్ యాత్రపై దాడులు దారుణం



### నిరసలనకు ఎపి పిసిసి చీఫ్ షర్మిల పిలుపు

అమరావతి : కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ సాగిస్తున్న భారత్ న్యాయ జోడో యాత్రపై అసోంలో జరిగిన దాడిని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు వైఎస్ షర్మిల ఖండించారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా ఆమె స్పందించారు. అసోంలో అప్రతిహతంగా సాగిపోతున్న భారత్ న్యాయ జోడో యాత్రపై అతివాద బీజేపీ గూండాల దాడిని కాంగ్రెస్ పార్టీ ఖండిస్తోందని ఆమె ఎక్స్‌లో పేర్కొన్నారు. రాహుల్ గాంధీ నాయకత్వంలో నిరాటంకంగా సాగిపోతున్న యాత్ర కోట్ల ప్రజల హృదాయాలను కలుపుతూ, వారిని చైతన్య పరుస్తూ దూసుకుపోవడాన్ని బీజేపీ జీర్ణించుకోలేకపోతోందని 2వ పేజిలో..

# జింఖానా గౌరవాలజాడేది...?

నీతి, నిజాయితీ గల సేవకునిగా పొందిన గుర్తింపు కన్నా .. తీసుకునే జీతం, అలవెన్సులు మిన్న కాదన్నట్లుగా భావిస్తారు పోలీసు శాఖలోని చాలామంది అధికారులు. ఒక్కో సందర్భంలో తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా ప్రజారక్షణలో ముందుంటారు. అలా ప్రాణాలు కోల్పోయిన సందర్భాలూ చరిత్రలో అనేకమున్నాయి. అలాంటి అంకితభావంతో సేవలందించే అధికారులకు ప్రభుత్వం తగిన ప్రతిభా గౌరవ పథకాలు,అవార్డులను ఆగస్టు 15, జనవరి 26 తేదీల్లో అందజేస్తుంది. రాష్ట్ర రాజధాని హైదరాబాద్ లోని జింఖానా గ్రౌండ్ లో ప్రజల సమక్షంలో నిర్వహించే ఈ వేడుకకోసం పోలీసు కుటుంబాలతో పాటు సామాన్య ప్రజలు సైతం అత్యంత ఉత్సాహంగా ఎదురుచూస్తుంటారు.

**ఆనవాయితీ ఇదీ...** విధినిర్వహణలో విశిష్ట సేవలందించి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలచే వివిధ అవార్డులు, సేవాపథకాలు, మెడల్స్‌కు ఎంపికయిన వివిధస్థాయిల్లోని పోలీసు అధికారులకు గౌరవ పురస్కాలందించటం రాష్ట్ర ప్రభుత్వం ఆనవాయితీ. స్వాతంత్ర్యం మొదలు ఈ గౌరవప్రదమైన ఆనవాయితీని నాటి ఉమ్మడి రాష్ట్రంలోనూ ప్రతీ ప్రభుత్వం అనుసరించింది. స్వాతంత్ర్య దినోత్సవానికి వారం రోజులముందు అధికారులకు శిక్షణనిస్తారు. జెండా వేడుకరోజు హైదరాబాదు నగరంలోని జింఖానా గ్రౌండ్ లో పెరేడ్ నిర్వహించి అందులో సదరు అధికారులను వారి వారి కుటుంబసభ్యులతో కలిపి సాధించిన అవార్డు, మెడల్ ను అందజేసి సత్కరిస్తారు. కన్నులపండుగగా ప్రతీ ఏడు జరిగే ఈ వేడుకకు పోలీసు కుటుంబాలతో పాటు భాగ్యనగరం ప్రజలతో జింఖానా గ్రౌండ్ నిండిపోతుంది.

**ఏ పురస్కారాలు ఎవరెవరిస్తారు ?...** గ్యాలంటరీ, రాష్ట్రపతి, ప్రధాన మంత్రి, ఇండియన్ పోలీసు మెడల్ మొదలగు కేంద్ర ప్రభుత్వమిచ్చే అవార్డులను జనవరి 26న రాష్ట్ర గవర్నర్, ఆగస్టు 15న రాష్ట్ర ముఖ్యమంత్రి చేతులమీదుగా అందజేస్తారు.అదే విధంగా రాష్ట్ర ప్రభుత్వం శౌర్య, మహోన్నత మొదలగు సేవాపథకాలను అందిస్తుంది. వీటితోపాటుగా సేవా,ఉత్తమ,కఠిన,ఉత్కృష్ట మొదలగు పథకాలను జనవరి 26 న ఐతే జిల్లా కలెక్టర్, ఆగస్టు 15 న ఐతే జిల్లా మంత్రి చేతులమీదుగా అందజేస్తారు.

**ఆత్మగౌరవాలను విస్మరించిన పింకు పాలకులు...** శాంతిభద్రల పరిరక్షణే ధ్యేయంగా కుటుంబాలను సైతం వదులుకుని రాత్రింబవళ్లు సేవలందిస్తే వచ్చిన గుర్తింపు, గౌరవాన్ని ప్రజలందరి సమక్షంలో పొందే సంస్కృతికి గులాబీ సర్కారు చెక్ పెట్టింది. గడిచిన పదేళ్ల టిఆర్ఎస్ పాలనలో (2015, 2016) రెండేళ్లు మాత్రమే జింఖానా పరేడ్ ను కొనసాగించి ఆపై మంగళం పాడింది.

**రేవంత్ సర్కారైనా...** కవాతు శబ్దాల మధ్య.., గుండెలు ఉప్పొంగే ఆ సమయంలో అవార్డులు పొందే విధానాన్ని మళ్లీ రేవంత్ సర్కారు ప్రారంభిస్తుందని సీనియర్ పోలీసు అధికారులు భావిస్తున్నారు. గతంలో ఖర్చులు పేరిట తగ్గించారో లేక అవార్డులు ఇస్తే ఇంక్రిమెంట్లు లాంటివి ఇవ్వాల్సి వస్తుందనే కారణంతో ఆపేశారో తెలియదు కానీ, నిజమైన గుర్తింపు మాత్రం తమకు ఆగిపోయిందనేది చాలామంది అధికారుల వాదన. ఈ నేపథ్యంలో రేవంత్ సర్కారయినా ఈ విషయమై దృష్టి సారిస్తే పోలీసులు, వారి కుటుంబాల్లో సంతోషం కనిపిస్తుందని పలువురు ఖాకీలు 'నినాదం' ప్రతినిధితో అన్నారు.

# రాహుల్ యాత్రపై దాడులు దారుణం

ఆమె ఎద్దేవా చేశారు. అందుకే హేమంత్ బిస్వా అవినీతి, నిరంకుశ పాలనలో గత కొన్ని రోజులలుగా ఇటువంటి నీచ దుశ్చర్యలకు, కుట్రలకు బీజేపీ పదే పదే పాల్పడుతోందని ఆరోపించారు. ఈ తరహా చర్యలకు స్వస్తి పలకాలని ఆమె సూచించారు. రాహుల్ గాంధీ యాత్రపై చేసిన దాడికి నిరసన కాంగ్రెస్ పార్టీ శ్రేణులు సోమవారం సాయంత్రం రాష్ట్ర; జిల్లా కేంద్రాల్లోని మహాత్మాగాంధీ విగ్రహాల వద్ద భైఠాయించి మౌన దీక్షలు చేపట్టాలని షర్మిల పిలుపునిచ్చారు. ఈ సిగ్గుమాలిన చర్యలకు నిరసనలతో తగిన బుద్ధి చెప్పాలని ఆమె పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలతోపాటు అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో నిరసన చేపట్టాలని ఆమె పిలుపునిచ్చారు. రాహుల్ గాంధీ చేపట్టిన భారత్ న్యాయ జోడో యాత్రతో బీజేపీ అగ్ర నాయకులకు నిద్ర కరువైందనడానికి ఈ తరహా దాడులే నిదర్శనమని షర్మిల పేర్కొన్నారు. సిగ్గుమాలిన రెచ్చగొట్టే చర్యలను పురికొల్పడంలో ఆశ్చర్యం లేదని, దేశం ఐక్యత, ప్రజా శ్రేయస్సు కోసం చేసే ఈ పోరాటం బెదిరింపులకు లొంగదని షర్మిల స్పష్టం చేశారు. ఈ సిగ్గుమాలిన దాడులు తమ ధైర్యాన్ని, స్ఫూర్తిని దెబ్బతీయలేవని షర్మిల ఎక్స్ వేదికగా స్పష్టం చేశారు. కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలిగా బాధ్యతలు స్వీకరించిన తరువాత శ్రేణుల్లో ఉత్సాహం వ్యక్తమవుతోంది. అగ్ర నాయకుడు చేస్తున్న పాదయాత్రపై దాడి జరిగిన విషయం తెలుసుకున్న వెంటనే షర్మిల స్పందించిన తీరు పట్ల ఆ పార్టీ నాయకులు ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఇదే అగ్రెసివ్ యాటిట్యూడ్‌తో ముందుకు వెళితే బలమైన శక్తిగా కాంగ్రెస్ పార్టీ వచ్చే ఎన్నికల్లో అవతరించడం ఖాయంగా పార్టీ ముఖ్య నాయకులు భావిస్తున్నారు. షర్మిల నోటి నుంచి వస్తున్న పదునైన విమర్శలు పార్టీకి మైలేజ్‌ను తీసుకువస్తాయని పార్టీ శ్రేణులు భావిస్తున్నాయి. పీసీసీ అధ్యక్షురాలిగా బాధ్యతలు తీసుకున్న కొన్ని గంటల్లోనే రాహుల్ గాంధీ పాదయాత్రపై దాడిని నిరసిస్తూ మౌనదీక్షలకు పిలుపునిచ్చిన షర్మిల.. తన పోరాటాన్ని ప్రారంభించారని ఆ పార్టీ శ్రేణులు చెబుతున్నారు.

# అయోధ్యాపురిలో అపూర్వ ఘట్టం ఆవిష్కృతం

**అయోధ్య:** బాలరాముడి ప్రాణప్రతిష్ఠాపన చేశారు. అభిజిత్ ముహూర్తంలో వేద పండితులు బాల రాముడి ప్రాణ ప్రతిష్ఠాపన చేశారు. అయోధ్య లో వందల ఏళ్ల నాటి కలను సాకారం చేస్తూ చారిత్రక ఘట్టం ఆవిష్కృతమైంది. రామాలయ ప్రారంభోత్సవం అంబరాన్నంటింది. నవనిర్మిత రామ మందిరంలో నీలమేఘశ్యాముడి ప్రాణ ప్రతిష్ఠ వేడుక అంగరంగ వైభవంగా జరిగింది. ప్రధాని మోదీ చేతుల మీదుగా జరిగిన ఆ మహోన్నత ఘట్టాన్ని వీక్షించి భక్తజనం తమ అంతరంగంలో ఆత్మారాముడిని కొలుచుకున్నారు. మధ్యాహ్నం 12 గంటలకు వేదమంత్రాలు, మంగళ వాయిద్యాల నడుమ ప్రాణప్రతిష్ఠ క్రతువు ప్రారంభమైంది. ప్రధాని మోదీ స్వామివారికి పట్టువస్త్రాలు, వెండి ఛత్రం సమర్పించారు. రామ్‌లల్లా విగ్రహం వద్ద పూజలు చేశారు. 12.29 నిమిషాలకు అభిజిత్ లగ్నంలో బాలరాముడి ప్రాణప్రతిష్ఠ మహోత్సవం జరిగింది. అయోధ్య బాలరాముడి దర్శనంతో భారతావని పులకించిపోయింది. ఎడమచేతిలో విల్లు, కుడిచేతిలో బాణంతో స్వర్ణాభరణాలు ధరించి చిరు దరహాసం, ప్రసన్నవదనంతో బాలరాముడు దర్శనమిచ్చారు. ప్రాణప్రతిష్ఠ సమయంలో గగనవీధుల నుంచి ఆలయంపై హెలికాప్టర్లతో పూలవర్షం కురిపించారు. ఈ క్రతువుల్లో రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ చీఫ్ మోహన్ భాగవత్, యూపీ గవర్నర్ ఆనందిబెన్ పటేల్, రాష్ట్ర ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ పాల్గొన్నారు. ప్రాణప్రతిష్ఠకు ముందు పుజాసామాగ్రితో ఆలయంలోకి ప్రవేశిస్తోన్న వీడియోను మోదీ షేర్ చేశారు. 'ఈ దివ్యవేడుకలో భాగమైనందుకు నాకు అంతులేని ఆనందంగా ఉంది' అని ఉద్వేగానికి గురయ్యారు. ఇకపోతే రామ్‌లల్లా విగ్రహ ప్రతిష్ఠాపన కోసం అయోధ్య సర్వాంగ సుందరంగా ముస్తాబైంది. నగరం మొత్తం ఆధ్యాత్మిక శోభతో కళకళలాడింది. ఎటు చూసినా రామనామ స్మరణతో మార్మోగింది. నగరమంతా రామ్ లీల, భగవద్గీత కథలు, భజనలు, సాంస్కృతిక కార్యక్రమాలను ఏర్పాటు చేశారు. దేశవ్యాప్తంగా పలు ప్రాంతాలకు చెందిన కళాకారులు చేసిన ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. ఈ మహత్కార్యానికి దేశ, విదేశాల్లోని అత్యంత ప్రముఖులు, స్వామిజీలు కలిపి దాదాపు 7 వేల మంది విచ్చేశారు. రాజకీయ, సినీ, క్రీడా రంగానికి చెందిన ప్రముఖులు ప్రాణప్రతిష్ఠ వేడుకను ప్రత్యక్షంగా వీక్షించి పులకించిపోయారు. యావత్ భారతదేశం మొత్తం నేడు రామనామ స్మరణతో మార్మోగింది. వందల ఏళ్లనాటి కోట్లాది మంది హిందువుల కల నెరవేర సమయం ఆసన్నమైన తరుణంలో ప్రజలంతా భక్తిభావంతో ప్రారంభ కార్యక్రమాన్ని వీక్షించారు. ప్రపంచం నలు మూలల ఉన్న భారతీయులు, హిందువులు ఎదురుచూస్తున్న అయోధ్య రామ మందిర ప్రారంభోత్సవం ఆవిష్కృతం కావడంతో పులకరించిపోయారు. బాల రామయ్య ప్రాణ ప్రతిష్ఠ జరుగుతోన్న శుభ తరుణాన్ని పురస్కరించుకొని దేశమంతా రామ నామంతో మార్మోగింది. జగభిరాముడిని కొలువు తీర్చేందుకు అయోధ్య ముస్తాబైంది. ఆలయంలో ప్రతి మూల, దీపాలు, పూలతో సర్వాంగసుందరంగా అలంకరించబడ్డాయి. యోధ్య వేడుకల్లో పాల్గొనేందుకు దేశ నలుమూలల నుంచి సినీ, రాజకీయ, క్రీడా రంగానికి చెందిన ప్రముఖులు అయోధ్య బాట పడుతున్నారు. ఈ మహోన్నత క్రతువు ప్రధాని నరేంద్ర మోదీ చేతుల మీదుగా జరిగింది. ఈ నేపథ్యంలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము తాజాగా ప్రధాని మోదీకి ఓ లేఖను రాశారు. అయోధ్య రామ మందిరంలో రాముడి విగ్రహం ప్రాణ ప్రతిష్ఠ జరుగనున్న నేపథ్యంలో రాష్ట్రపతి ఈ లేఖను రాశారు. లేఖను ప్రముఖ సోషల్ మీడియా ఎక్స్‌లో ప్రెసిడెంట్ ఆఫ్ ఇండియా ఖాతాలో పోస్ట్ చేశారు. ఈ మేరకు ప్రధాని నరేంద్ర మోదీకి రాష్ట్రపతి ముర్ము హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. అయోధ్య రామ మందిర ప్రారంభోత్సవం సందర్భంగా దేశవ్యాప్తంగా పండగ వాతావరణం కొలకొందని, ఇది భారతదేశం ఆత్మను ప్రతిబింబిస్తుందని లేఖలో పేర్కొన్నారు. శ్రీ రాముడు అందించిన ధైర్యం, ఏకాగ్రత, కరుణ వంటి గుణాలు ఈ ఆలయం ద్వారా ప్రజలకు మరింత చేరువవుతుందని రాష్ట్రపతి ఆశాభావం వ్యక్తం చేశారు. రాష్ట్రపతి లేఖలో పేర్కొంటూ మనుషుల సామాజిక నేపథ్యంతో సంబంధం లేకుండా ప్రతీ ఒక్కరిని ప్రేమ, గౌరవంతో చూడాలని ప్రభు శ్రీరామ గొప్ప సందేశాన్ని అందించారని పేర్కొన్నారు. న్యాయ పరిపాలన, ప్రజల సంక్షేమానికి ఎంతో కృషి చేశారని, ఇది ప్రస్తుతం మన దేశ పరిపాలనలో కనిపిస్తోందని రాష్ట్రపతి ముర్ము అభిప్రాయపడ్డారు. అలాగే నరేంద్ర మోదీ చేపట్టిన అనుష్ఠానం గురించి ప్రస్తావించారు. ప్రధాని చేపట్టిన 11 రోజుల అనుష్ఠానం ఒక పవిత్రమైన ఆచారం మాత్రమే కాదని, శ్రీరామునికి త్యాగం, సమర్పణకు ప్రతీక అని రాష్ట్రపతి లేఖలో పేర్కొన్నారు. కోట్లాది మంది ప్రజల జీవితాల్లో రాముడి ప్రాముఖ్యతను ప్రస్తావిస్తూ.. రాముడు భారతదేశ సాంస్కృతి, ఆధ్యాత్మిక వారసత్వం. ఆయన చేసిన పనులు ఆదర్శప్రాయం అంటూ చెడుపై మంచి నిత్యం యుద్ధం చేస్తుందని, విజయం సాధిస్తుందని పేర్కొన్నారు. అలాగే చీకటిలో ఉన్నప్పుడు రామ నామం వెలుగు చూపిందని, ఆ నామం తనను రక్షించిందని, ఇప్పటికీ తనను కాపాడుతోందని రాముడి గురించి మహాత్మా గాంధీ చెప్పిన అంశాలను ఆమె ఉటంకించారు. దేశ వ్యాప్తంగా ప్రజలు రాముడి జీవితం, ఆలయ ప్రాణ ప్రతిష్ఠను జరుపుకునేలా వివిధ ప్రాంతాలలో ఉత్సవాలు జరుగుతున్నాయి. సుదీర్ఘ స్వప్నం సాకారం కాబోతోండడంతో కోట్లాది కళ్లు ఆమహాఘట్టం కోసం వేచిచూసాయి. ఇటాలీవుడ్ తరపున మెగాస్టార్ చిరంజీవి ఆయన సతీమణి సురేఖ హీరో రామ్ చరణ్ అయోధ్య కు చేరుకున్నారు. ప్రత్యేక విమానంలో రామ్‌లల్లా ప్రాణప్రతిష్ఠ కార్యక్రమానికి హాజరయ్యారు.

**మన రాముడు వచ్చేశాడు..**

రాముడు వచ్చేశాడు..మన రాముడు వచ్చేశాడు.. నభూతో నభవిష్యతి అనే రీతిలో అయోధ్యలో బాల రాముని ప్రాణప్రతిష్ఠ అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీఉద్వేగభరితమైన ప్రసంగం చేశారు. 'సియావర్ రామ్ చంద్ర కీ జై, హమారే రామ్ ఆ గయా హై' అంటూ అతిథులు, రామభక్తుల హర్షాతిరేకాలు మధ్య తన ప్రసంగాన్ని ప్రారంభించారు. వేలాది సంవత్సరాల తర్వాత కూడా రామప్రతిష్ఠ జరిగిన ఈరోజును ప్రజలు కలకాలం గుర్తుంచుకుంటారని అన్నారు. రాముని దివ్యాశీస్సులు ఈరోజు మనం అంతా చవిచూస్తున్నామని అన్నారు. శతాబ్దాల నిరీక్షణకు తెరదించుతూ శ్రీరాముడు ఎట్టకేలకు మనముందుకు వచ్చారని అన్నారు. శతాబ్దాల సహనం, కృషి, త్యాగాల ఫలితమే ఈరోజు రాముడు తిరిగి వచ్చారని అన్నారు. దశాబ్దాల పాటు న్యాయపోరాటం జరిగిందని, న్యాయాన్ని గెలిపించిన భారతదేశ న్యాయవ్యవస్థకు కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నానని అన్నారు. ఈరోజు రాముడికి క్షమాపణ చెప్పుకుంటున్నానని, మన ప్రయత్నాల్లో, త్యాగాల్లో ఎక్కడో లోపం జరిగి శతాబ్దాలుగా ఈరోజు కోసం నిరీక్షించాల్సి వచ్చిందని మోదీ అన్నారు. ఈరోజు అందరి కల సంపూర్ణమైందని, శ్రీరామచంద్రుడు అందర్నీ తప్పనిసరిగా క్షమిస్తారని తాను నమ్ముతున్నానని చెప్పారు. జనవరి 22వ తేదీన సూర్యుడు అత్యద్భుతమైన మెరుపులతో కాంతులు వెదజల్లారని, 2024 జనవరి 22వ తేదీ కేవలం క్యాలెండర్ మీద రాసిన రాత కాదని, సరికొత్త కాలచక్రానికి కేంద్రస్థానమని అన్నారు. రామ్‌లల్లా ఇంకెంతమాత్రం టెంట్‌లో కాలం గడపాల్సిన అవసరం లేదని, ఆయన భవ్యమైన రామాలయంలోనే కొలువుతీరుతారని చెప్పారు. రామాలయం జాతీయ ప్రజ్ఞకు సంకేతమని, విశ్వాసాలకు ప్రతీక అని, రాముడు దేశానికి పునాది అనిది, భారతదేశ ఆలోచనా విధానానికి, న్యాయానికి రాముడు ప్రతీక అని కొనియాడారు. దేశ కీర్తిపతాకం శ్రీరాముడని, రాముడిని గౌరవించుకుంటే ఆ ప్రభావం శతాబ్దాలు, వేలాది సంవత్సరాల పాటు ప్రజలపై ఉంటుందని అన్నారు. రామాలయ ప్రాణప్రతిష్ఠ కార్యక్రమానికి హాజరైన ప్రజలందరికీ పేరుపేరునా ప్రధాని అభినందనలు తెలిపారు. దీనికి ముందు, అయోధ్యలో రామ్ లల్లా విగ్రహ ప్రతిష్ఠాపనతో యావద్దేశం పులకించింది. నభూతో నభవిష్యతి అనే రీతిలో నిర్వహించిన బాలరాముని విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమం మధ్యాహ్నం 2 గంటలతో ముగియడంతో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తన ఉపవాస దీక్షను విరమించారు. ప్రధాన అర్చకుల నుంచి పవిత్ర తీర్థాన్ని స్వీకరించి వారి ఆశీర్వాదాలు పొందారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో అయోధ్య రామాలయ జ్ఞాపికను ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ ప్రధానికి బహూకరించారు. 'పవిత్రమైన అయోధ్యాపురికి శిరసు వంచి నమస్కరిస్తున్నా. ఈ రోజు రామ భక్తులంతా ఆనంద పరవశంలో ఉన్నారు. ఎన్నో బలిదానాలు, పోరాటాలు, త్యాగాల తర్వాత మన రాముడు మళ్లీ అయోధ్యకు వచ్చాడు. ఈ శుభ గడియల్లో ప్రజలందరికీ కృతజ్ఞతలు తెలుపుతున్నా. ఈ కార్యం ఆలస్యమైనందుకు క్షమించమని రాముడిని వేడుకుంటున్నా. కొన్ని వందల ఏళ్ల తర్వాత కూడా ఈ తేదీని ప్రజలు గుర్తుంచుకుంటారు. ఈ క్షణం కోసం అయోధ్య ప్రజలు వందల ఏళ్లుగా నిరీక్షించారు. స్వాతంత్ర్యం వచ్చాక కూడా దశాబ్దాల పాటు న్యాయపోరాటం చేశాం. ఇన్నేళ్లకు మన స్వప్నం సాకారమైంది. శ్రీరాముడి ఆశీస్సులతో ఈ అద్భుత ఘట్టంలో పాల్గొనే అవకాశం దక్కింది. ఈ రోజు దేశమంతా దీపావళి జరుపుకుంటోంది. ఈ రాత్రికి ప్రతి ఇంటా రామజ్యోతి వెలగాలని మోదీ పిలుపునిచ్చారు. రామాలయ నిర్మాణంలో ఎన్నో అడ్డంకులు ఎదురయ్యాయని, కానీ, చివరకు న్యాయమే గెలిచిందని ప్రధాని ఈ సందర్భంగా తెలిపారు. ఇందుకు న్యాయవ్యవస్థకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని అన్నారు. 'ఈ శుభ గడియల కోసం 11 రోజుల దీక్ష వహించా. రాముడితో అనుబంధం ఉన్న క్షేత్రాలన్నీ సందర్శించా. ఏపీలోని లేపాక్షి ఆలయం, తమిళనాడులోని రామేశ్వర ఆలయాన్ని దర్శించుకున్నా. సాగర్ నుంచి సరయూ వరకు రామనామం జపించా. ఈ క్షణం దేశ ప్రజల సహనం, పరిపక్వతకు నిదర్శనం. ఇది మన విజయానికే కాదు.. వినయానికి కూడా సూచిక. కొందరు వ్యక్తులు మన సమాజ ఆత్మను అర్థం చేసుకోలేకపోయారు. రామనామం ఈ దేశ ప్రజల కణకణంలో నిండి ఉంది. మన దేశ సంస్కృతి కట్టుబాట్లకు రాముడే మూలం. ఆయన ఆదర్శం, విలువలు, క్రమశిక్షణ మనకు శిరోధార్యం. ఇది విగ్రహ ప్రాణ ప్రతిష్ఠే కాదు.. మన విశ్వాసాలకు ప్రాణప్రతిష్ఠ. రాముడు వివాదం కాదు సమాధానం. రాముడు అగ్ని కాదు.. వెలుగు. రాముడే భారత్ ఆధారం. ఆయనే భారత్ విధానం. రాముడే నిత్యం.. ఆయనే నిరంతరం. రాముడే విశ్వం.. ఆయనే విశ్వాత్మ' అని మోదీ కొనియాడారు. త్రేతా యుగంలో ప్రజలు రాముడు 14 ఏళ్ళు ఎదురు చూస్తే.. అయోధ్య వాసులు 500 ఏళ్ల నుంచి ఈ సమయం కోసం ఎదురు చూశారని అయోధ్యలో బాలరాముడి ప్రాణప్రతిష్ఠ అనంతరం అయోధ్యలో జరిగిన సభలో మోదీ తెలిపారు. వెయ్యేళ్ల తరువాత కూడా ఈ రోజును గుర్తుంచుకుంటారు..సరయూ నదికి... అయోధ్యపురికి నాప్రణామాలు.. రాముడు ఉన్న చోట హనుమంతుడు ఉంటాడు. ఎన్నో ఏళ్లు.. పోరాటాలు.. బలిదానాల తరువాత అద్భుతమైన ఘట్టం ఆవిష్కృతమైందన్నారు. యూపి సిఎం యోగి ఆదిత్యనాథ్ మాట్లాడుతూ.. అనుకున్న చోటే రామాలయం నిర్మించాం. ఎన్నో ఏళ్ల పోరాటాల తర్వాత ఈ అద్భుత ఘట్టం సాకారమైంది. ఈ ఆనందాన్ని నేను మాటల్లో వర్ణించలేను. ఈ క్షణం కోసం దేశమంతా ఎన్నో ఏళ్లుగా ఎదురుచూసింది. ప్రాణప్రతిష్ఠతో దేశమంతా రామమయంగా మారింది. త్రేతాయుగంలో ఉన్నట్లుగా అనిపిస్తోంది. అయోధ్య ప్రపంచ సాంస్కృతిక రాజధానిగా వర్ధిల్లుతుంది. మోదీ దూరదృష్టి, అంకితభావంతోనే ఇదంతా సాధ్యమైంది. అయోధ్యకు పూర్వవైభవం తెచ్చేందుకు రూ. వందల కోట్లు కేటాయించారు. రాముడు మనకు ఓర్పు బోధించారు. ఈ ప్రాణప్రతిష్ఠ వేడుకను తిలకించిన ఈ తరం ఎంతో అదృష్టవంతులు. బాలరాముడి ప్రాణప్రతిష్ఠ రామరాజ్యాన్ని సాకారం చేస్తుంది. ఇందులో భాగస్వాములైన అందరికీ ధన్యవాదాలు' అని సీఎం ఆనందం వ్యక్తం చేశారు.

# పదేళ్లలో పూలే ఇప్పడే గుర్తుకు వచ్చారా

పూలే తమకు సర్వదా స్మరణీయుడు అని చెప్పుకొచ్చారు. అణగారిన జీవితాల్లో వెలుగుల దారులు పంచిన మహోన్నతుడు మహాత్మా జ్యోతిరావు పూలే. ఆ మహనీయుడి విగ్రహం అసెంబ్లీలో ప్రతిష్ఠించాలని మీరు కోరడం మరీ విడ్డూరం. పదేండ్లు అధికారంలో ఉన్నప్పుడు యాదికి లేని మహాత్మా జ్యోతిరావు పూలేను మీకు ఎరుక చేసిన తెలంగాణ ఓటర్ల చైతన్యానికి వందనం. అణచివేతకు వ్యతిరేకంగా పూలే సలిపిన పోరాటమే మా ప్రభుత్వానికి ఆదర్శం. ప్రగతి భవన్‌కు మహాత్మా జ్యోతిరావు పూలే ప్రజాభవన్ అని పెట్టుకున్నాం, ప్రజా పాలన అందిస్తున్నాం. మహాత్మా జ్యోతిరావు పూలే మాకు సర్వదా స్మరణీయుడు. బీసీలను వంచించిన మీరా బీసీల సంక్షేమం గురించి మాట్లాడేది?. మీ నియంతృత్వానికి ఎదురు తిరిగితే ఒక బీసీ మహిళ అని చూడకుండా జగిత్యాల మున్సిపల్ చైర్మన్‌ను ఏడిపించింది మీరు కాదా? బీసీ బిడ్డగా అడుగుతున్నా.. మీ నియోజకవర్గంలో ఎంతమంది బీసీలకు మీరు అధికారాలు ఇచ్చారు? బీసీ మంత్రిగా ఉన్నా.. నేను ఉద్యమకారుడినే.. అణగారిన వర్గాలకు ఆప్తున్ని, సబ్బండ కులాలకు సోదరుడిని. మంత్రిగా ఉండి బీసీల హక్కుల కోసం పోరాడతా. మీ పార్టీ అధ్యక్ష పదవి, కార్యనిర్వాహక అధ్యక్ష పదవి, లీడర్ ఆఫ్ అపోజిషన్ బీసీలకు ఇవ్వగలరా? గత మీ ప్రభుత్వంలో శాసనసభ స్పీకర్, శాసన మండలి చైర్మన్ బీసీలకు ఎందుకు ఇవ్వలేదు?' ఎక్స్‌లో మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రశ్నల వర్షం కురిపించారు.

# ధరణిపై లోతుగా అధ్యయనం

పరిగణనలోకి తీసుకుంటున్నట్లు తెలిపారు. దీనికి సంబంధించిన సమస్యలపై కొంతమంది కలెక్టర్లతో సమావేశం అవుతామన్నారు. మీ సేవలో ఉన్న సమస్యలు, అగ్రికల్చర్, స్టాంప్స్ రిజిస్ట్రేషన్ డిపార్ట్‌మెంట్ అధికారులతో కూడా సమావేశం అవుతామని చెప్పారు. ప్రభుత్వానికి నివేదిక ఇవ్వడానికి చాలా సమయం పడుతుందని అన్నారు. నివేదిక వచ్చాక ప్రభుత్వం 'ధరణి'పై స్పందిస్తుందని రేమండ్ పీటర్ తెలిపారు. 'ధరణి' కమిటీ సమస్యలను పరిష్కారం చేయదు.. మార్పులు, చేర్పులు, సలహాలు ఇస్తుందని ధరణి కమిటీ సభ్యులు సునీల్ తెలిపారు. ఇందులో ఉన్న ప్రా÷–లబెమ్స్ అన్నింటిని జిల్లా పరిధిలో పరిష్కరిస్తామని చెప్పారు. ధరణి ఒక్కటే సమస్య కాదని... ఇతర డిపార్ట్‌మెంట్ అధికారులతో కూడా చర్చించాలని అన్నారు. ప్రతి రాష్ట్రంలో భూముల వివరాలను కంప్యూటర్లలో రికార్డుల్లోకి ఎక్కించారన్నారు. 'ధరణి' సమస్యలపై చాలామంది కోర్టుకి వెళ్లారన్నారు. రైతుకు భూమి ఉండి.. రికార్డులో భూమిని నమోదు చేయకపోతే వారు చాలా ఇబ్బంది పడుతున్నారని సునీల్ చెప్పారు. మధ్యంతర కమిటీ నివేదిక ప్రభుత్వానికి ఇస్తుందని ధరణి కమిటీ సభ్యులు కోదండరెడ్డి అన్నారు. లక్షల మంది రైతులు భూమికి సంబంధించిన పాసు బుక్కులు లేకపోవడంతో వారికి లబ్ది చేకూరడం లేదన్నారు. చట్టాల్లో మార్పులు చేయాల్సిన అవసరం ఉందన్నారు. రెండు, మూడు అంచెలుగా 'ధరణి' కమిటీ నిర్ణయాలు తీసుకుంటుందని కోదండరెడ్డి అన్నారు.

# అసోంలో రాహుల్‌కు చేదు అనుభవం

**గౌహతి:** అనుమతి లేని ప్రాంతాల్లో పాదయాత్ర కొనసాగించారని ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. అయితే సోమవారం ఉదయం బటాద్రవ థాన్ అనే ఆలయ దర్శనానికి వెళ్లిన రాహుల్ గాంధీని.. అక్కడి అధికారులు లోపలికి అనుమతిని నిరాకరించారు. దీంతో రాహూల్ గాంధీ అధికారులతో వాగ్వాదానికి దిగారు. 'మేం ఆలయాన్ని దర్శించుకోవాల నుకుంటున్నాం. నేనేం నేరం చేశా? ఎందుకు ఆలయంలోకి అనుమతించడం లేదు?.. మేం సమస్యల్ని సృష్టించడానికి రాలేదు. కేవలం పూజలు చేసి వెళ్తాం. ఆలయంలో ఎవరు ప్రవేశించాలో కూడా ప్రధాని మోదీనే నిర్ణయిస్తారా ఏంటి? అంటూ కీలక వ్యాఖ్యలు చేశారు. అలాగే అలయంలోకి ప్రవేశించడాన్ని ఎందుకు అడ్డుకుంటున్నారని అధికారులను నిలదీశారు. ఈ ఘటన తర్వాత నాగోవ్‌లో స్థానిక కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలతో రోడ్డుపై బైఠాయించి నిరసన చేపట్టారు. ఇదిలా ఉంటే ఆలయ ఆలయ అధికారులు పలు విషయాలు వెల్లడించారు. అయోధ్యలో బాల రాముని ప్రాణ ప్రతిష్ఠ కార్యక్రమం కొనసాగుతున్నందున దర్శనాన్ని తాత్కాలికంగా మూసివేశామని చెప్పారు. అక్కడి కార్యక్రమాలు అన్నీ పూర్తైన తరువాత మధ్యాహ్నం 3 గంటలకు ప్రతి ఒక్కరినీ లోనికి అనుమతిస్తామని చెప్పుకొచ్చారు. అయితే.. స్థానిక ఎమ్మెల్యేలు, ఎంపీలకు మాత్రమే ఇవాళ ప్రాణప్రతిష్ఠ వేళ లోనికి అనుమతి ఉంటుందని ఒక ప్రకటన చేసినట్లు తెలిపింది ఆలయ కమిటీ. బటాద్రవ థాన్ ఆలయం 15వ శతాబ్దం నాటిది. అక్కడ అసోం సంఘసంస్కర్త శ్రీమంత శంకర్‌దేవ్ జన్మించినట్లు చెబుతారు. ఈ ఆలయ దర్శనం కోసం రాహుల్ గాంధీ ప్రయత్నించగా ఆదివారం సాయంత్రం వరకూ ఆలయ అధికారులు సానుకూలంగా స్పందించినట్లు చెబుతున్నారు. అయితే రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు స్పష్టంగా ఉన్నందునే తనను అనుమతించడం లేదని కాంగ్రెస్ సీనియర్ నేత జైరామ్ రమేష్ ఆరోపించారు. ఇదే నేపథ్యంలో అసోం సీఎం హిమంత బిస్వాశర్మ కీలక ప్రకటన చేశారు. అయోధ్యలో రామ మందిర ప్రాణ ప్రతిష్ఠ జరుగుతున్న తరుణంలో యాత్ర దిశను మార్చుకోవల్సిందిగా రాహుల్ గాంధీకి సూచించారు. దీనిపై రాహుల్ స్పందించని కారణంగా ఈ ఘటన చోటు చేసుకోవడం రాజకీయంగా తీవ్ర చర్చనీయాంశమైంది. రాహుల్ రూట్ మార్చుకోవాలని లేకుంటే ఉద్రిక్త వాతావరణం నెలకొనే పరిస్థితి ఉందని అలాంటి వాటికి కారణం కావొద్దని హెచ్చరించారు. ఉద్దేశపూర్వకంగానే ఇలాంటి చర్యలకు పాల్పడుతున్నారని రాహుల్ అభిప్రాయపడ్డారు. దీనికి బదులుగా కాంగ్రెస్ పార్టీ శ్రేణులు సోమవారం సాయంత్రం దేశ వ్యాప్తంగా నిరసనలు చేపట్టాలని పిలుపునిచ్చారు. అయితే ఒకవైపు రామ మందిర ప్రాణ ప్రతిష్ఠ వేళ ఎలాంటి పరిస్థితులకు కారణమవుతుందో అని దేశ వ్యాప్తంగా ఉత్కంఠ నెలకొంది.

# పార్టీకి ప్రభుత్వానికి మధ్య సమన్వయ లోపం

కేసీఆర్ అసెంబ్లీకి వస్తే ఇంకెలా ఉంటుందో ఉహించుకోవాలన్నారు. హామీలకు కాంగ్రెస్ పంగనామాలు పెట్టే ప్రయత్నం చేస్తోందని.. అయినా వదిలి పెట్టేది లేదని స్పష్టం చేశారు. ఎన్నికల్లో గెలిచేందుకు రేవంత్ రెడ్డి అడ్డమైన మాటలు చెప్పారని మండి పడ్డారు. కార్యకర్తలు ఉదాసీన వైఖరి మీమాంస వీడాలన్నారు. ఎన్నికల్లో కాంగ్రెస్ నేతలు ఏం మాట్లాడారు.. ఇప్పుడేం చేస్తున్నారో ప్రజలకు విడమరచి చెప్పాలని సూచించారు. కోమటి రెడ్డి గత నవంబర్‌లోనే కరెంటు బిల్లులు కట్టవద్దని చెప్పారన్నారు. నల్లగొండ ప్రజలు బిల్లులు కట్టకుండా కోమటి రెడ్డికే పంపించాలన్నారు. సాగర్ ఆయకట్టుకు కాంగ్రెస్ పాలనలో మొదటి సారి క్రాప్ హాలీడే ప్రకటించే దుస్థితి దాపురించిందన్నారు. కృష్ణా రివర్ బోర్డుకు ప్రాజెక్టులను అప్పగించి తెలంగాణ జుట్టును కాంగ్రెస్ కేంద్రం చేతిలో పెడుతోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. శ్రీరాం సాగర్ చివరి ఆయకట్టును కాంగ్రెస్ ప్రభుత్వం ఎండబెడు తోందన్నారు. కాంగ్రెస్, బీజేపీ అక్రమ బంధం నల్లగొండ మున్సిపాలిటీ అవిశ్వాసంలో బయట పడిందన్నారు. రేవంత్ భుజం మీద తుపాకీ పెట్టి మోడీ బీఆర్ఎస్‌ను కాలుస్తారట అంటూ వ్యాఖ్యలు చేశారు. మైనారిటీ సోదరులకు కాంగ్రెస్ – బీజేపీ అక్రమ సంబంధం గురించి చెప్పాలన్నారు. అదానీని రాహుల్ దొంగ అన్నారని.. రేవంత్ దొర అంటున్నారని కేటీఆర్ వ్యాఖ్యలు చేశారు. కార్యకర్తలే పార్టీకి కథనాయకులు అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పష్టం చేశారు. తెలంగాణ భవన్ లో నల్లగొండ నియోజకవర్గంపై సమీక్షా సమావేశం నిర్వహించారు. కార్యకర్తల వల్లే ఇన్నేళ్ళుగా పార్టీ బలంగా ఉందన్నారు. చివరిగా నల్లగొండ రివ్యూ చేస్తున్నామని గత 16 సమావేశాల తీరు చూస్తే కార్యకర్తలే పార్టీకి ధైర్యం చెప్పారని గుర్తు చేసుకున్నారు. నల్లగొండలో ఎన్నికల ప్రచార సరళి మనకు అనుకూలంగా ఉన్నట్టే అనిపించిం దన్నారు. ఎక్కడా ఓటమి పై అనుమానాలు రాలేదు కానీ ఎన్నికల ఫలితాలు మరోలా వచ్చాయన్నారు. సూర్యాపేటలో మాత్రమే గెలిచామని.. పార్టీకి ప్రభుత్వానికి సమన్వయం లేకపోవడం వల్లే ఇలాంటి పరిస్థితి ఎదురైందని కార్యకర్తలు అభిప్రాయపడుతున్నారని కేటీఆర్ చెప్పుకొచ్చారు. ఈ ఓటమి కి అనేక కారణాలు ఉన్నాయి .. ఈ పార్లమెంటు సన్నాహాక సమావేశాలు ఆరంభం మాత్రమేనని కేటీఆర్ తెలిపారు. ఫిబ్రవరి మొదటి వారం నుంచి అసెంబ్లీ నియోజక వర్గాల సమీక్ష లు మొదలవుతాయన్నారు. సోషల్ మీడియా లో జరిగిన అసత్య ప్రచారాన్ని మనం గట్టిగా తిపి కొట్ట లేక పోయామని.. అవతలి వాళ్లు అభూత కల్పనలు ,అబద్దాలతో ప్రజలను తప్పుదోవ పట్టించారని మండిపడ్డారు. మనం ఇంకా మాట్లాడటం మొదలు పెట్టనే లేదు ..కాంగ్రెస్ వాళ్ళు ఉలికి పడుతున్నారన్నారు. కేసీఆర్ అసెంబ్లీ కి వస్తే ఇంకెలా ఉంటుందో ఉహించు కోవాలన్నారు. అధికారం లోకి వస్తామని కాంగ్రెస్ వాళ్లు కూడా కలగన లేదు .అందుకే ఇష్టమొచ్చినట్టు హామీలు గుప్పించారని విమర్శలు ఇచ్చారు. హామీలకు కాంగ్రెస్ పంగనామాలు పెట్టే ప్రయత్నం చేస్తోనీది ..అయినా వదిలి పెట్టమని స్పష్టం చేశారు. ఎన్నికల్లో గెలిచేనీదుకు రేవంత్ రెడ్డి అడ్డమైన మాటలు చెప్పారు. కార్యకర్తలు ఉదాసీన వైఖరి మీమానీస వీడాలి ..ఎన్నికల్లో కాంగ్రెస్ నేతలు ఏం మాటా_డారు ఇపుడేం చేస్తున్నారో ప్రజలకు విడమరచి చెప్పాలని పిలుపునిచ్చారు. కోమటి రెడ్డి గత నవనీబర్ లోనే కరెంటు బిల్లులు కట్టవద్దని చెప్పారని గుర్తు చేశారు. నల్లగొండ ప్రజలు బిల్లులు కట్టకుండా కోమటి రెడ్డి కే పంపండని సూచించారు. సాగర్



ఆయకట్టు కు కాంగ్రెస్ పాలన లో మొదటి సారి క్రాప్ హాలీడే ప్రకటించే దుస్థితి దాపురించిందన్నారు. కృష్ణా రివర్ బోర్డు కు ప్రాజెక్టులను అప్పగినీచి తెలంగాణ జుట్టు ను కాంగ్రెస్ కేంద్రం చేతి లో పెడుతోందని.. శ్రీ రాం సాగర్ చివరి ఆయకట్టును కాంగ్రెస్ ప్రభుత్వం ఎండ బెడు తోందన్నారు. కరెంటు కోతలు అపుడే మొదలు అయ్యాయి .. కాంగ్రెస్ బీజేపీ అక్రమ బంధం నల్లగొండ మున్సిపాలిటీ అవిశ్వాసనీ లో బయట పడిందన్నారు. రేవంత్ భుజం మీద తుపాకీ పెట్టి మోడీ బీ ఆర్ ఎస్ ను కాలుస్తారట.. మైనారిటీ సోదరులకు కాంగ్రెస్ బీజేపి అక్రమ సంబంధం గురించి చెప్పాలన్నారు. రాహుల్ అదానీ ని దొంగ అన్నారు రేవంత్ దొర అంటున్నాడని విమర్శించారు. కేసీఆర్ పై ప్రజల్లో సానుభూతి వెల్లువలా ఉంది ..ఈ పరిస్థితిని పార్లమెంటు ఎన్నికల్లో సానుకూలంగా మలచుకోవాలన్నారు. కాంగ్రెస్ కు ఇప్పటికే అనేక వర్గాలు దూరం అయ్యాయి ..నల్లగొండ పార్లమెంటు ఎన్నికల్లో సమష్టి గా పనిచేసి గెలుద్దామని కేటీ÷–ర్ పిలుపునిచ్చారు. జనవరి 3 ఆదిలాబాద్ తో ప్రారంభమైన సమావేశాలు నల్లగొండతో ముగిశాయి.

# దేశచరిత్రలో సువర్ణాధ్యాయం

తెలియజేశారు. దేశ ఔన్నత్యాన్ని పునరుజ్జీవింపజేసే ఈ వేడుకకు సాక్ష్యంగా నిలవడం సంతోషంగా ఉందన్నారు. ఈ మేరకు ఆయన సోమవారం 'ఎక్స్'లో ఓ సందేశాన్ని పోస్టు చేశారు. ఈ సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్రమోదీకి ధన్‌ఖడ్ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. అయోధ్యలో రామ్‌లల్లా ప్రతిష్ఠాపన వేడుకకు మార్గనిర్దేశర చేసిన గురువులు, సాధువులు, మహనీయుల సమక్షంలో 11 రోజుల కఠిన అనుష్ఠానంతో ఆయన పవిత్రమైన ఆచారాలను పాటించారని గుర్తు చేశారు. జనవరి 22వ తేదీ మన నాగరికత పథంలో గొప్ప రోజుగా నిలిచి పోతుందన్నారు. ఈ సందర్భంగా జీవితంలోకి జ్ఞానోదయం, శాంతి, సామరస్యం, సదాచారాన్ని తీసుకురావడానికి శ్రీరాముడి క్షమాగుణం, శౌర్యం, చిత్తశుద్ధి, వినయం, శ్రద్ధ, కరుణ అనే విలువలను పెంపొందించుకునేందుకు సంకల్పిద్దామని పిలుపునిచ్చారు. అయోధ్య ఆలయంలో శ్రీరాముడి విగ్రహాన్ని నరేంద్ర మోదీ ఈరోజు ప్రతిష్ఠించారు. ఈ కార్యక్రమంలో దేశ, విదేశాల్లోని అత్యంత ప్రముఖులు, స్వామిజీలు ఏడు వేల మంది పాల్గొననున్నారు. రామ్‌లల్లా విగ్రహ ప్రతిష్ఠాపన కోసం అయోధ్య సర్వాంగ సుందరంగా ముస్తాబైంది. ప్రభుత్వం అన్ని ఏర్పాట్లూ చేసింది. బహుళ అంచెల భద్రత కోసం వేల మంది పోలీసులను మోహరించింది.

## కాంగ్రెస్ డ్రామాలు చూస్తున్నారు

**హైదరాబాద్, జనవరి 22 (నినాదం న్యూస్) :** తెలంగాణ భవన్‌లో సోమవారం నాడు ఆయన మీడియాతో మాట్లాడుతూ... బీఆర్ఎస్ పార్లమెంట్ సమీక్షలు అద్భుతంగా జరిగాయని.. 125గంటలు సమీక్ష సమావేశాలు నిర్వహించినట్లు తెలిపారు. కేడర్ నుంచి ఫీడ్ బ్యాక్ తీసుకున్నామని.. అందరి సూచనలు స్వీకరించామని చెప్పారు. పార్టీ పుట్టినప్పటి నుంచి అనేకసార్లు పడిలేచామని.. ఇప్పుడు కూడా శాశ్వతంగా పడిపోలేదన్నారు. ఈ ఓటమి తమను కుంగదీయదన్నారు. అధికార పార్టీకి తమకు కేవలం 4లక్షల తేడా మాత్రమే వచ్చాయని..దీనికే అధికారంలో ఉన్న వారు అవహేళనగా మాట్లాడటం సరికాదన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో తిరిగి పుంజుకుంటామని స్పష్టం చేశారు. ఫిబ్రవరి మొదటి వారంలో అసెంబ్లీ నియోజక వర్గాల వారీగా సమీక్షలు నిర్వహిస్తామని... ఆ తేదీలను కేసీఆర్ ఖరారు చేస్తారని తెలిపారు. నిందలు వేస్తున్నారు తప్పా.. ఎలా అమలు చేస్తారో చెప్పడం లేదన్నారు. 420 హామీల అమలు కోసం క్షేత్ర స్థాయిలో పోరాటాలు చేస్తామన్నారు.

# సంపాదకీయం

## అయోధ్య చరిత్ర ... ఓ సువర్ణాధ్యాయం !



రామనామంతో అయోధ్య మార్మోగింది. ప్రపంచమంతా పులకించింది. రామ ప్రతిష్టాపన మహోత్సవం అంగరంగవైభవంగా సాగింది. నభూతో..నభవిష్యత్ అన్నట్లుగా రామరాజ్యానికి అంకురార్పణ జరిగింది. దేశమంతా రామనామజపం చేస్తునన పుణ్యకాలంలో.. అయోధ్యలో అపూర్వ ఘట్టం ఆవిష్కృతం అయ్యింది. వేదోక్తంగా అయోధ్య రాముడికి ప్రధాని మోడీ చేతులమీదుగా ప్రాణప్రతిష్టాపన జరిగింది. వందల ఏళ్ల కలను సాకారం చేయగా..ఈ తరం అద్భుత అవకాశాన్ని వీక్షించారు. 2025 జనవరి 22 చరిత్రలో సువర్ణాధ్యాయంతో మిగిలిపోనుంది. దేశ చరిత్రలో అయోధ్య..అంటే జనవరి ఒక చారిత్రక ఘట్టంగా నిలవనుంది. ఆగస్ట్ 15ను మించి చిత్రలో లిఖితం కానుంది. భవ్య,దివ్య రామమందిర నిర్మాణంతో పాటు..ప్రాణప్రతిష్ఠతో వందల ఏళ్ల దుర్మార్గానికి చరమగీతం పాడినట్లు అయ్యింది. ప్రాణప్రతిష్ట విజయవంతం కానుండడంతో ఇక ప్రజలంతా అయోధ్య రాముడి దర్శనం చేసుకునే వీలు కలిగింది. ఈ క్రమంలో అయోధ్య కోసం అమరులైన ఎందరో సాధువులు, సంతుల, కరసేవకులు వారి జీవితాలు ధన్యం అయ్యాని భావించాలి. వారిని మనమంతా నిరంతరం స్మరించుకోవాలి. మొత్తంగా ఇప్పుడు వందల ఏళ్ల కల సాకారమయ్యింది. అయోధ్యలో రామయ్యకు దివ్యమైన భవ్యమైన మందిరం కట్టడం ద్వారా ముష్కర దాడులకు సమాధానం చెప్పగలిగాం. 500 ఏళ్ల పోరాటంలో అయోధ్య ఒక విజయ చిహ్నంగా నిలిచిపోగలదు. అయోధ్య ప్రాణప్రతిష్ఠ దివ్య ముహూర్తం 84 సెకండ్లపాటు కొనసాగింది. మధ్యాహ్నం 12:29:03 గంటల నుంచి 12:30:35 వరకు కొనసాగింది. ఈ సమయంలో నిర్వహించే కార్యక్రమంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పాల్గొన్నారు. ఎన్నాళ్లో వేచిన జనహృదయం ఉప్పొంగేలా ..రామభక్తులంతా ఆ బాలరాముని దర్శనం కోసం తపిస్తున్న కల సాకారమయ్యింది. అల సాకేతపురిలో జన్మించి.. సరయూ నది ఒడ్డున ఆటలాడి.. తండ్రిమాట జవదాటని పితృవాక్య పరిపాలకుడిగా ఎదిగి.. ప్రజా హృదయ సామ్రాట్టుగా విరాజిల్లుతున్న ఆదర్శ పురుషుడు, అవతారమూర్తి ప్రాణప్రతిష్ఠ సుముహూర్తం అంతా అనుకున్నట్లుగా పూర్తి కావడం భారీతీయులకు గర్వకారణం. బాలరాముడి నేత్రోన్మీలనాన్ని తిలకించిన జనం పులకరించారు. మరపురాని ఈ వేడుకలను కనులారా వీక్షించేందుకు.. సంబరాల్లో ప్రత్యక్షంగా పాలుపంచుకుని ఆ జ్ఞాపకాలను మనసు పొరల్లో దాచుకునేందుకు.. దేశం నలుమూలల నుంచి తరలి వచ్చి భక్తులతో అయోధ్యాపుర వీధులన్నీ నిండి పోయాయి. లౌడ్ స్పీకర్లలో వినిపించే రాముడి పాటలతో.. రామయ్య భజనలతో మారుమోగాయి!! రెపరెపలాడుతూ ఎగిరే రామ ధ్వజాలతో.. రామనామ సంకీర్తన చేసే సాధుసంతులతో ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది. ఈ సందడి నడుమ.. సోమవారం మధ్యాహ్నం 12.30 గంటలకు అభిజిత్ లగ్నంలో బాలరాముడి విగ్రహ ప్రాణప్రతిష్ఠ కార్యక్రమం మొదలు అయ్యింది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఈ కార్యక్రమంలో పాల్గొని రాముడి విగ్రహం కళ్లకు కట్టిన పుసుపు వస్త్రాన్ని తొలగించి తొలి దర్శనం అందుకున్నారు. మొత్తంగా అయోధ్య ఘట్టం భారతీయ సంస్కృతీ సంప్రదయా లకు చిరునామాగా నిలవనుంది. వేలాది మంది బలిదానాలకు సమాధానం దక్కింది. దాదాపు 500 ఏళ్ల కల సాకారం అయ్యింది. ఈ ఉద్విగ్న ఘట్టంలో ప్రజలంతా మమేకం కావడం..ప్రపంచ వ్యాప్తంగా రామనినాదం మార్మోగం మరువలేని అనుభూతి కానుంది. అయోధ్యలో బాల రాముడి ప్రాణప్రతిష్ఠ అత్యంత వైభవంగా సాగింది. ఈ అద్భుతమైన, అరుదైన ఘట్టాన్ని చూసేందుకు, శ్రీరాముడి ఆశీస్సులు పొందేందుకు భారత ప్రధాని నరేంద్ర మోదీ, రాష్ట్రపతి, కేంద్ర మంత్రులు సహా రాజకీయ, సినీ, క్రీడా ప్రముఖులతో పాటు దేశ నలుమూలల నుంచి భక్త జనులు అయోధ్యకు తరలి వచ్చారు. గత పది రోజులుగా అయోధ్యలో ప్రాణప్రతిష్ఠాపన క్రతువులను వేదోక్తంగా నిర్వహించారు. అయోధ్యకు వెళ్లలేక, ఈ అద్భుత క్షణాలను నేరుగా ఆస్వాదించలేకపోతున్నా మని భావించిన కోట్లాది రామ భక్తులు టీవీల ముందు అఈ అద్భుత ఘట్టాన్ని వీక్షించారు. ఈ మొత్తం వ్యవహారంలో అంలే గత దశాబ్ద కాలంలో ప్రధాని మోడీ తీసుకున్న చొరవ, సుప్రీం తీర్పు, దేశవ్యాప్తంగా ప్రజల మద్దతు కారణంగా అయోధ్య వ్యవహారం కొలిక్కి వచ్చింది. ఇందులో రాజకీయం లేదు. రాజకీయ జోక్యం లేకుంటే అయోధ్య పరిష్కారం అయ్యేది కాదు. ఈ మాత్రం జ్ఞానం లేని కాంగ్రెస్‌తో పాటు, విపక్ష నేతలు దీనిని రాజకీయం చేసి అభాసు పాలయ్యారు. ప్రజలతో కలసి నడవాలన్న జ్ఞానాన్ని పొందలేదు. రామమందిరం ప్రతిష్ఠా కార్యక్రమాన్ని పురస్కరించుకొని ఆలయ ప్రాంగణంలో దాదాపు 2 గంటల పాటు మంగళ ధ్వనులు ప్రతిధ్వనించాయి. దీనికోసం భారతీయ సంప్రదాయానికి చెందిన ఘటం (ఏపీ), మృదంగం, నాదస్వరం (తమిళనాడు), వీణ (కర్ణాటక) తదితర 50 రకాల సంప్రదాయ సంగీత వాయిద్యాలను సిద్ధం చేశారు. 22న ఉదయం 10గంటలకు ఈ కార్యక్రమం ప్రారంభం అయ్యింది. దాదాపు 70 సంవత్సరాల పాటు ఒక గుడారానికి పరిమితమై అక్కడే పూజలందు కుంటున్న పాత రామ్ లల్లా... 21న రాత్రి శయన హారతి అనంతరం 22న సోమవారం కొత్త ఆలయంలో మేల్కొన్నారు. ఆదివారం రాత్రి హారతి తర్వాత పాత విగ్రహాన్ని నూతనంగా నిర్మించిన రామమందిరంలోకి తరలించారు. అలాగే లక్ష్మణుడు, భరతుడు, శత్రుఘ్నుడు, స్వామి హనుమ విగ్రహాలను కొత్త ఆలయంలోకి తీసుకెళ్లారు. దశాబ్దాల అనంతరం ఈ నెల 20, 21వ తేదీల్లో పాత ఆలయం మూసి ఉండటంతో భక్తులకు వరుసగా రెండు రోజుల పాటు రామ్ లల్లా దర్శనం లభించలేదు. ఇప్పుడు వారందరికీ ఆయన కొత్త మందిరంలో దర్శన భాగ్యం కలిగించనున్నారు. కొత్తగా ప్రతిష్ఠించే బాల రాముడి విగ్రహం ముందు భాగంలోనే.. ఈ విగ్రహాలను కూడా ఉంచుతారు. రామ్‌లల్లా పాత విగ్రహం ఎత్తు కేవలం ఆరు అంగుళాలు మాత్రమే కాగా, మిగిలిన విగ్రహాలు అంతకంటే చిన్నవి. ఈ నేపథ్యంలోనే.. పెద్ద విగ్రహాన్ని తయారు చేయించాలని ట్రస్టు నిర్ణయించింది. బాల రాముడి ప్రాణప్రతిష్ఠను పురస్కరించుకొని సోమవారం (22న) సాయంత్రం అయోధ్య నగరాన్ని 10లక్షల మట్టి దీపాలు వెలిగించారు. నగరంలోని 100 ఆలయాలతో పాటు ఇతర ప్రధాన కూడళ్లను దీపాలతో అలంకరిస్తామని ట్రస్టు అధికారులు వెల్లడించారు. ఇక.. అయోధ్యలోని రామమందిరం లో బాలరాముడి విగ్రహ ప్రాణ ప్రతిష్ఠకు సంబంధించిన పూజా క్రతువుల్లో 121మంది ఆచార్యులు పాల్గొన్నారు.

# తాగుబోతు నటనకు భాష్యం చెప్పిన ఎం.ఎస్

**పేరడీకి పెట్టింది పేరు ఎం. ఎస్**

**ఎమ్.ఎస్. నారాయణ వర్ధంతి**





**ఎమ్. ఎస్. నారాయణ (ఏప్రిల్ 16, 1951 - జనవరి 23, 2015) గా పిలువ బడే మైలవరపు సూర్యనారాయణ తెలుగు సినిమా హాస్యనటుడు, దర్శకుడు. దాదాపు 700 చిత్రాలలో నటించారు. కొడుకు, భజంత్రీలు చిత్రాలకు దర్శకత్వం వహించారు. ఆయన తాగుబోతు పాత్రలను పోషించడంలో పేరొందారు. గతంలో ఆయన భీమవరంలో తెలుగు అధ్యాపకుడిగా పనిచేశారు. శ్రీకాంత్, కృష్ణంరాజు నటించిన "మా నాన్నకు పెళ్ళి" చిత్రం ద్వారా తెలుగు చలనచిత్ర రంగానికి పరిచయమయ్యారు. అంతకు ముందు సినీ కథా రచయితగా పనిచేశారు. కథా రచయితగా పేరుపడ్డ తొలిచిత్రం వేగుచుక్క పగటిచుక్క**

స్వగ్రామం పశ్చిమ గోదావరి జిల్లా లోని నిడమర్రు. వీరిది మధ్యతరగతి రైతు కుటుంబము. వీరి తండ్రి మైలవరపు బాపిరాజు రైతు, తల్లి వెంకట సుబ్బమ్మ. పదవ తరగతి పూర్తి అయిన తరువాత నాలుగు మైళ్ళ దూరంలో ఉన్న పత్తేపురంలోని ప్రాచ్య కళాశాలలో ఐదు సంవత్సరాల భాషా ప్రవీణ కోర్సు చేశారు. పత్తేపురంలోని మూర్తిరాజు కళాశాలలో సినీ రచయిత పరుచూరి గోపాలకృష్ణ లెక్చరర్‌గా పని చేసేవారు. ఆయన వద్ద ఎంఎస్ శిష్యరికం చేశారు. అది ఆయన జీవితంలో రచయితగా స్థిర పడడానికి పునాది వేసిందంటారు. తన క్లాస్‌మెట్ అయిన కళాప్రపూర్ణను ప్రేమించగా పరుచూరి వారే దగ్గరుండి పెళ్ళి చేయించడం విశేషం. వీరిది కులాంతర ప్రేమ వివాహము. పశ్చిమ గోదావరి జిల్లా కె.జి.ఆర్ కళాశాలలో అధ్యాపకుడిగా పనిచేశారు. కళారంగంపై ఉన్న ఆస్తకితో అధ్యాపకుడి పదవికి రాజీనామా చేసి నటనా రంగంలోకి అడుగులు వేశారు. మొదటగా రచయితగా చిత్ర పరిశ్రమలోకి ప్రవేశించారు. ఎనిమిది చిత్రాలకు రచయితగా పనిచేశారు. ఎమ్మెస్ నటించిన తొలి సినిమా యమ్.ధర్మరాజు ఎం.ఎ. అయన కుమారుడు విక్రం కొడుకు చిత్రం ద్వారా తన చిత్ర ప్రస్థానాన్ని ప్రారంభించారు. తల్లి సుబ్బమ్మ ప్రోత్సాహంతో ఉన్నత విద్యాభ్యాసం చేసిన ఎంఎస్ ఖాళీ రోజుల్లో మాత్రం నాటకాలు వేస్తు గడిపే వారు. తన స్నేహితులతో కలిసి "బాలనాగమ్మ, భట్టి విక్రమార్క" వంటి పౌరణిక నాటకాలు వేశారు. సాంఘిక నాటకాలకు తానే పాత్రలను ఎంపిక చేసుకుని దర్శకుడిగా నాటకాలు వేసి అందర్ని మెప్పించే వారు. భీమవరం కేజీఆర్ఎల్ కళాశాలలో తెలుగు లెక్చరర్‌గా పనిచేస్తున్న సమయంలో దివిసీమ ఉప్పెన సంభవించగా తోటి కళాకారులతో కలిసి వివిధ ప్రాంతాల్లో నాటకాలు వేసి విరాళాలు సేకరించి దివి సీమ ప్రజలకు అందించారు.

1996లో "పెదరాయుడు" చిత్రంలో తొలిసారిగా వెండి తెరపై కనిపించారు. అయితే అంతుకు ముందే వెగుచుక్క-పగటి చుక్క, ప్రయత్నం, ముగ్గురు మొనగాళ్లు, పేకాట పాపారావు చిత్రాలకు అద్భుతమైన కథలు అందించి సినీ రంగంలో తన స్థానాన్ని సుస్థిరం చేసుకున్నారు. దర్శకుడు రవిరాజా పినిశెట్టితో రుక్మిణీ సినిమా కథ చర్చల్లో ఆయన హావ భావ ప్రదర్శనకు ముగ్ధుడై హాస్య నటుడిగా ఎమ్ ధర్మరాజు ఎం. ఏ. అవకాశం కల్పించారు. పుణ్యభూమి నాదేశం, రుక్మిణి (సినిమా) చిత్రాల్లో చిన్న పాత్రలు వేసినప్పటికి 1997లో ఈవీవీ దర్శకత్వంలో మా నాన్నకు పెళ్ళి సినిమాలో తాగుబోతు తండ్రి పాత్ర ఆయనకు ఎంతో పేరు తెచ్చి పెట్టింది. దర్శకులు తనకు ఇచ్చిన పాత్రకు తానే సంభాషణ రాసుకుని సినిమాల్లో పలికే వారు.

"ఏం చేస్తున్నావ్ ... ఏం చేస్తున్నావ్ ... అని మాటిమాటికీ అడగొద్దు. ఏదో ఒకటి చేసేయ గలను" (నువ్వు నాకు నచ్చావ్)బీ "సోడా కొట్టడం అంటే పీజీ పాసైనంత వీజీ కాదు" (బన్ని)బీ

"ఇక్కడ ఏం జరుగుతుందో నాకు తెలియాలి" (అతడు) లాంటి డైలాగులు తెలుగు వారి హృదయాలలో చిరస్థాయిగా నిలిచి పోయాయి. ఎమ్మెస్ తన నట జీవితంలో 5 నంది అవార్డులు (రామసక్కనోడు, మానాన్నకు పెళ్ళి, సర్దుకుపోదాం రండీ, శివమణి, దూకుడు), 2 సినీ గోయెర్స్ అవార్డులు పొందారు. దూకుడు చిత్రానికిగాను ఉత్తమ సహాయనటుడిగా ఫిల్మ్‌ఫేర్ అవార్డును అందుకున్నారు. 200 చిత్రాల్లో తాగుబోతు పాత్రల్లో ఒదిగి పోయారు. గ్లాస్ చేతిలో పట్టుకున్న ప్రతిపాత్రను ప్రేక్షకులు ఎంతో ఎంజాయ్ చేశారు. అదే విధంగా పేరడీ పాత్రలకు ఎమ్మెస్ పెట్టింది పేరు. దూకుడు, డిస్కో, దూబాయ్ శీను తదితర చిత్రాల్లో పేరడీ, నటనా వైవిధ్యం ప్రదర్శించడం ద్వారా ప్రేక్షకుల మదిలో నిలిచిపోయారు.

ఉత్తమ హాస్యనటుడు – శివమణి, 2003, ఉత్తమ హాస్యనటుడు – దూకుడు, 2001 నంది పురస్కారాలు ఆయనకు లభించాయి. అనారోగ్య కారణాలతో ఆయన చికిత్స పొందుతూ 2015, జనవరి 23 న మృతిచెందారు.

**రామ కిష్టయ్య సంగన భట్ల...**
**9440595494**

## శిష్ట ప్రయోజన ఉద్దేశితం


# కూర్మావతారం

**పుష్య శుద్ధ ద్వాదశి... కూర్మ జయంతి!**









హిందూమత పురాణాలలో శ్రీమహావిష్ణువు యొక్క దశావతారాలలో రెండవ అవతారం కూర్మావతారం. దశావతారాలలో కూర్మావతారం నేరుగా రాక్షస సంహారం కోసం అవతరించినది కాకపోయినా, విశిష్ట ప్రయోజనాన్ని బట్టి ఉద్దేశింప బడినది.

కూర్మము అనగా తాబేలు. అసురు వేధింపులకు తాళలేక ఇంద్రాది దేవతలు బ్రహ్మతో కలసి పురుషోత్తముని ప్రార్ధించారు. కారణాంతరంగుడైన శ్రీ హరి అమృతోత్పాదన యత్నాన్ని సూచించాడు. పాల సముద్రంలో సర్వ తృణాలు, లతలు, ఓషధులు వేసి మందర పర్వతాన్ని కవ్వంగా చేసుకుని, వాసుకి మహా సర్పాన్ని తరి తాడుగా చేసుకుని మధిస్తే సకల శుభాలు కలుగుతాయని, అమృతం లభిస్తుందని పలికాడు. ఆ మేరకు ఇంద్రుడు దానవులనూ సాగర మధనానికి అంగీకరింప చేసాడు. పాముకు విషం తల భాగంలో ఉంటుంది. అది మృత్యు స్వరూపం. రాక్షసులు తామసులు. తమస్సు పాప భూయిష్టం. దాన్ని అణచివేస్తే తప్ప లోకంలోనైనా, మనస్సులోనైనా ప్రకాశం కలుగదు. అందుకే శ్రీహరి రాక్షసుల్ని మృత్యు రూపమైన వాసుకి ముఖం వద్ద నిలిపాడు. మధనంలో బరువుగా ఉండి కింద ఆధారం లేకపోవటంతో పర్వతం సముద్రంలో మునిగి పోయింది. బ్రహ్మాండాన్ని తలపింపజేసే పరిమాణంతో సుందర కూర్మ రూపంలో శ్రీ మహావిష్ణువు అవతరించాడు. పాల సముద్రంలో మునిగి పోయిన సుందర పర్వతాన్ని తన కర్పకం (వీపు) పై నిలిపాడు. క్షీరసాగర మధనంలో చిట్ట చివర లభించిన అమృత కలశానికై దేవ దానవులు కలహించగా, విష్ణువు మోహిని రూపం దాల్చి, రాక్షసులను సమ్మోహితుల్ని చేసి దేవతలకు అమృతం ప్రసాదించాడు. ఇది కృతయుగం లో సంభవించిన అవతారం.

వరాహ పురాణం లోని 40వ అధ్యాయంలో, 1,2శ్లోకాలలో ... "బద్దైవ పౌష మాసేతు అమృతం మధితం సురై: తత్ర కూర్మో భవే ద్దేవ: స్వయమేవ జనార్ధన:"బీ తస్యేయం తిథి రుద్దిష్టా హరేర్వై కూర్మ రూపిణ: పుష్య మాసస్య యా శుద్దా ద్వాదశీ శుక్ల పక్షత: అని దుర్వాస మహాముని విరచిత వాక్యాల ఆధారంగా పుష్య శుద్ధ ద్వాదశి కూర్మ జయంతి అని భావించ బడుతున్నది. కూర్మ అవతారాన్ని పోతన తన భాగవతంలో ఇలా వర్ణించాడు. "సవరనై లక్ష యోజనముల వెడల్పై కడు గఠోరంబైన కర్పరముననదనైన బ్రహ్మాండమైన నాహరించు ఘనతరంబగు ముఖ గహ్వరంబు విశ్వంబుపై వేఱు విశ్వంబు పైబడ్డ నాగిన గదలనియట్టి కాళ్ళు వెలిగి లోనికి జనుదెంచు విపుల తుండ మంబుజంబుల బోలెడి యక్షియుగము సుందరంబుగ విష్ణుండు సురలతోడికూర్మి చెలువొందనొక మహా కూర్మమయ్యె".

అలా దేవదేవుని అండతో సముద్ర మథన కార్యం కొనసాగింది. ముందుగా జగములను నాశనము చేయగల హాలా హలము ఉద్భవించినది. దేవతల మొర విని, కరుణించి, పరమ శివుడు హాలా హలాన్ని భక్షించి, తన కంఠంలోనే నిలిపాడు. అందుచేత ఆయనను గరళకంఠుడు అనీ, నీలకంఠుడు అనీ అంటారు. తరువాత సుర (మధువు), ఆపై అప్సరసలు, కౌస్తుభము, ఉచ్ఛైశ్రవము, కల్పవృక్షము, కామధేనువు, ఐరావతము వచ్చాయి. ఆ తరువాత త్రిజన్మోహినియైన శ్రీలక్ష్మీదేవి ఉద్భవించింది. సకలదేవతలు ఆమెను అర్చించి, కీర్తించి, కానుకలు సమర్పించు కొన్నారు. ఆమె శ్రీమహావిష్ణువును వరించింది. చివరకు ధన్వంతరి అమృత కలశాన్ని చేతబట్టుకొని బయటకు వచ్చాడు. తరువాత విష్ణువే మోహినిగా ఆ అమృతం దేవతలకు దక్కేలా చేశాడు. "క్షితిరతి విపులతరే తవ తిష్ఠతి పృష్ఠే, ధరణి ధరణ కిణ చక్ర గరిష్ఠే కేశవ! ధృత కచ్ఛప రూప! జయ జగదీశ హరే!" అంటూ జయదేవుడు స్తోత్రంలో కూర్మావ తార వర్ణన గావించాడు. ప్రపంచం లోనే ఏకైక కూర్మ దేవాలయంగా చెప్పబడుతున్న పుణ్యక్షేత్రం శ్రీకూర్మం. శ్రీకాకుళం జిల్లాలోని గార మండలంలో శ్రీకాకుళం నుంచి ఎనిమిది కిలోమీటర్ల దూరంలో వంశధారా నది ఒడ్డున ఈ ఆలయం ఉంది. కృతయుగంలో శ్వేతరాజు, ఆయన భార్య వంశధారల తపస్సుకు, భక్తికి మెచ్చుకున్న కూర్మనాధుడు వారి కోరిక ప్రకారం ఈ క్షేత్రంలో పశ్చిమ ముఖంగా వెలిశాడట. ఈ క్షేత్ర ప్రస్తావన కూర్మ, బ్రహ్మాండ, పద్మ పురాణాలలో వుంది. శ్రీరాముడు, బల రాముడు, జమదగ్ని మొదలైన పురాణ పురుషులెందరో ఈ క్షేత్రాన్ని దర్శించి స్వామిని ఆరాధించారని పురాణాలు చెబుతున్నాయి.

మరే దేవాలయంలోను లేనివిధంగా ఇక్కడ రెండు ధ్వజస్తంభాలున్నాయి. ఈ స్తంభాలు రెండూ శివ కేశవులకు ప్రతీకలుగా చెప్తారు. ఇది వైష్ణవ క్షేత్రమే. అయినా శివ కేశవులకు చిహ్నాలుగా చెప్పే ఈ ధ్వజస్తంభాలు శివకేశవుల అభేద తత్వాన్ని సూచిస్తున్నాయి. ఈ క్షేత్రం కృతయుగం నాటిది. దేవాలయంలోని మూలవిరాట్టు సాక్షాత్తు సృష్టికర్త అయిన బ్రహ్మదేవుడి చేత ప్రతిష్టించ బడిందట. కూర్మావతారం మందిరం శిల్పకళాశైలి విశిష్టమైనది. 11వ శతాబ్దం కాలం నాటి శాసనాలు ఇక్కడ లభించాయి.

**రామ కిష్టయ్య సంగన భట్ల...**
**9440595494**

# తెల్లవారి పాలిట సింహస్వప్నం నేతాజీ

**(జనవరి 23 నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి)**



ఆజాద్ హింద్ ఫౌజ్... భారత స్వతంత్ర సంగ్రామంలో ఓ ప్రత్యేక అధ్యాయం. ఫౌజ్ అనగానే అందరికీ గుర్తొచ్చే వ్యక్తి నేతాజీ సుభాష్ చంద్రబోస్. తెల్లోడి గుండెల్లో దడ పుట్టించిన బోస్, ఫౌజ్‌ల గురించి ఎంత చెప్పినా తక్కువే. గివ్ మి యువర్ బ్లడ్ అండ్ ఐ విల్ గివ్ యు ఫ్రీడమ్..యుద్ధంతోనే స్వాతంత్ర్యం సాధ్యం అన్న ఉద్దేశంతో 'ఇండియన్ నేషనల్ ఆర్మీ'ని నెలకొల్పడమే కాదు, తన సైన్యాన్ని పోరాటానికి సన్నద్ధం చేసేందుకు ఉద్వేగంతో ఉపన్యసించిన సందర్భంగా సుభాష్ చంద్ర బోస్ పై విధంగా అన్నారు. ఇది వినగానే ప్రతి ఒక్క సైనికుడి రోమాలూ నిక్కబొడుచుకునేవి. పౌరుషం తన్నుకొచ్చేది. ఈ ఒక్కటే కాదు, 'స్వాతంత్ర్యం ఎవరో ఇచ్చేది కాదు... ఎవరికి వాళ్లు తీసుకునేది...' ఇలా ఆయన మాటలన్నీ ఎక్కుపెట్టిన బాణాల్లా జనంలోకి దూసుకెళ్లి సమర భేరి మోగించేవి. ఒకవైపు గాంధీజీ మొదలైన నాయకులందరూ అహింసావాదం తోనే స్వరాజ్యం సిద్ధిస్తుందని నమ్మి పోరాటం సాగిస్తే బోస్ మాత్రం సాయుధ పోరాటం ద్వారా ఆంగ్లేయులను దేశం నుంచి తరిమి కొట్టవచ్చునని నమ్మి, అది ఆచరణలో పెట్టిన వాడు. ఇతని మరణం ఇప్పటికీ ఒక రహస్యంగా మిగిలిపోయింది.సుభాష్ చంద్రబోస్ జననం1897 జనవరి 23న జన్మించారు.నేతాజీ భారత జాతీయ స్వాతంత్ర్యోద్యమంలో ప్రముఖుడు. నేతాజీ రాజకీయ పార్టీ భారత జాతీయఫార్వర్డ్ బ్లాక్.పోరుబాటలో నేతాజీ బోసు రెండు సార్లు భారత జాతీయ కాంగ్రెస్ కు అధ్యక్షుడిగా ఎన్నికైనా గాంధీతో సిద్ధాంత పరమైన అభిప్రాయ భేదాల వలన ఆ పదవికి రాజీనామా చేశాడు. గాంధీ యొక్క అహింసావాదం మాత్రమే స్వాతంత్ర్య సాధనకు సరిపోదని, పోరుబాట కూడా ముఖ్యమని బోసు భావన. ఈ అభిప్రాయాలతోనే ఆల్ ఇండియా ఫార్వార్డ్ బ్లాక్ అనే రాజకీయ పార్టీని కూడా స్థాపించాడు.

దాదాపు 11 సార్లు ఆంగ్లేయులచే కారాగారంలో నిర్బంధించ బడ్డాడు. 1939లో రెండవ ప్రపంచ యుద్ధం మొదలైంది. ఆంగ్లేయులను దెబ్బ తీయటానికి దీన్ని ఒక సువర్ణవకాశంగా బోసు భావించాడు. యుద్ధం ప్రారంభం కాగానే అతను ఆంగ్లేయుల పై పోరాడేందుకు కూటమి ఏర్పాటు చేసే ఉద్దేశంతో రష్యా, జర్మనీ, జపాను దేశాలలో పర్యటించాడు. జపాను సహాయంతో భారత యుద్ధ ఖైదీలు, రబ్బరు తోట కూలీలు, ఔత్సాహికులతో భారత జాతీయ సైన్యాన్ని ఏర్పాటు చేశాడు. జపాను ప్రభుత్వం అందించిన సైనిక, ఆర్థిక, దౌత్య సహకారాలతో ఆజాద్ హింద్ ప్రభుత్వాన్ని సింగపూర్ లో ఏర్పరచాడు.బోసు రాజకీయ అభిప్రా యాలు, జర్మనీ, జపానుతో అతని మిత్రత్వం పై చరిత్రకారుల్లో భిన్నాభిప్రాయాలున్నాయి. కొందరు వీటిని విమర్శిస్తే, మరి కొందరు వాస్తవిక దృష్టితో చేసిన ప్రయత్నాలుగా బోసును అభిమానిస్తారు.

**జై హింద్..**

ఇది వినగానే ఎవరికైనా ముందుగా గుర్తొచ్చేది సుభాష్ చంద్రబోస్. జర్మనీలో ఇంజినీరింగ్ చదువుకుని నేతాజీ ఐఎన్ఏలో మేజర్‌గా పనిచేసిన జెయిన్ అల్ అబిద్ హసన్ చేసిన వందన నినాదమిది. తన సైన్యానికి భారతీయ తరహాలో వందనం కావాలని బోస్ అడిగినప్పుడు– జై హింద్ అని హసన్ సూచించారట. అలా నేతాజీ సైన్యం ఈ సెల్యూట్ చేసేదట. స్వాతంత్ర్యానంతరం ఇది జాతీయ వందనంగా మారి, రాజకీయ నాయకులూ ప్రధానమంత్రులూ ఉపన్యాసం ముగింపులో జై హింద్ అని పలికే సంప్రదాయం వచ్చింది. అతని జీవితం లాగే మరణం కూడా వివాదాస్పదమైంది. 1945 ఆగస్టు 18 లో తైవాన్లో జరిగిన విమాన ప్రమాదంలో బోసు మరిణించాడని ప్రకటించినప్పటికి, అతను ప్రమాదం నుంచి బయట పడి అజ్ఞాతం లోకి వెళ్ళాడని పలువురు నమ్ముతారు. భారత జాతీయ స్వాతంత్రోద్యమంలో చిరస్మరణీయమైన సేవలందించిన నేతాజీ సుభాష్ చంద్రబోస్ ఆశయ సాధనకు ప్రతిఒక్క భారతీ యుడు నడుంబిగించాలి. ఇదే మనం నేతాజీకి ఇచ్చే ఘన నివాళి. జై హింద్.ఇటీవల విడుదల అయిన తెలుగు చలన చిత్రం డెవిల్ కూడా చంద్ర బోస్ చరిత్ర గురించి తెరకు ఎక్కించారు.

**కామిడి సతీష్ రెడ్డి**
**తెలంగాణ సామాజిక రచయితల సంఘం**
**రాష్ట్ర అధ్యక్షుడు 9848445134**

# ప్రజావాణి దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలి

## ● అదనపు కలెక్టర్ గరిమ అగర్వాల్



**సిద్దిపేట టౌన్, జనవరి 22 ( నినాదం న్యూస్):** ప్రజావాణి ద్వారా వచ్చిన దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలని అదనపు కలెక్టర్ గరిమ అగర్వాల్ పేర్కొన్నారు.సోమవారం సమీకృత జిల్లా కార్యాలయ సముదాయం లోని సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్(లోకల్ బాడిస్) గరిమా అగర్వల్ ఆద్వర్యంలో ప్రజావాణి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నలుమూలల నుండి తమ సమస్యలు పరిష్కరించుకొవడానికి అర్జిదారులు ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ కి అర్జి పెట్టుకున్నారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ సామాన్యులకు అందుబాటులో ఉండి తమ సమస్యలను విన్నవించుకుని పరిష్కరించుకొవడానికి ఒక చక్కని వేదిక ప్రజావాణి అన్నారు. దరఖాస్తులనుసంబంధిత అధికారులుఎప్పటికప్పుడు పరిష్కరించేలాచూడాలని సూచించారు. అలాగే తప్పనిసరిగా జిల్లా అధికారులు ప్రజావాణి కార్యక్రమానికి హాజరు కావాలన్నారు. భూ సంబంధిత, ఆసరా పింఛన్లు ఇతరత్రా మొత్తం కలిపి 16 దరఖాస్తులు వచ్చాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ నాగ రాజమ్మ, డిఆర్డిఎ పిడి జయదేవ్ ఆర్యా, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఆలయాలలో ప్రత్యేక పూజ

● గ్రామాలలో శ్రీరాముని ప్రతిమల ఊరేగింపు

● బాల రాముని ప్రాణ ప్రతిష్ఠతో సంబరాల్లో ప్రజలు



**నిజాంపేట్, జనవరి 22 ( నినాదం న్యూస్)** అయోధ్యలో బాల రాముని ప్రాణ ప్రతిష్టతో నిజాంపేట్, కల్హేర్ మండలాల్లోని గ్రామాలలోని ఆలయాలలో ప్రత్యేక పూజ నిర్వహించారు. నారాయణఖేడ్ నియోజకవర్గ వ్యాప్తంగా అన్ని ఆలయాలలో పూజలు, భజనలు, యజ్ఞలు చేసి భారీ ఎల్ఈడి టీవీ లలో అయోధ్య బాల రాముని ప్రాణ ప్రతిష్ట ప్రత్యక్ష ప్రసారం తిలకించారు. యువకులు శ్రీ రాముల వారి ఫోటోలు ట్రాక్టర్ల పై ఏర్పాటు చేసుకొని శోభాయాత్ర నిర్వహించి భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు. అనంతరంఅన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. సాయంత్రం దీపాలు వెలిగించి ఊరు ఊరంతా రామాలయం వద్ద భక్తిని చాటుకున్నారు.

## శ్రీ వేణుగోపాల స్వామి ఆలయంలో ఘనంగా సీతారామ కళ్యాణ మహోత్సవం

● హాజరైన కెపి విశాల్ గౌడ్







**కుత్బుల్లాపూర్, జనవరి 22 (నినాదం న్యూస్):** అయోధ్యలో శ్రీ బాల రాముడి విగ్ర ప్రాణప్రతిష్ట సందర్భంగా, 132 జీడిమెట్ల డివిజన్ పరిధిలోని, కుత్బుల్లాపూర్ గ్రామంలో, శ్రీ వేణుగోపాలస్వామి ఆలయంలో, యువ నేస్తం ఫౌండేషన్స్ ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీ సీతారామ కళ్యాణ మహోత్సవానికి రంగారెడ్డి జిల్లా మాజీ డిసిసి అధ్యక్షులు కె.యం.ప్రతాప్, యువ నేస్తం ఫౌండేషన్స్ వ్యవస్థాపక అధ్యక్షులు శ్రీ కె.పి. విశాల్ గౌడ్ లు ముఖ్య అతిథులుగా విచ్చేసి ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు, ఈ సందర్భంగా ప్రతాప్ మాట్లాడుతూ శ్రీరాముని ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని, మన దేశం,రాష్ట్రం సుభిక్షంగా, పాడిపంటలతో విరజిల్లేల దీవించాలని వేడుకున్నానన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ వేణుగోపాలస్వామి ఆలయ ప్రధాన అర్చకులు తిరుమల మధుసూదనా చారి, కృష్ణ చైతన్య, తిరుమల రామానుజ చార్యులు, యువ నేస్తం ఫౌండేషన్స్ సభ్యులు కన్నా,ఉల్పి వెంకటేష్, శాతూరు మహేష్, ఊరడి మల్లికార్జున్, కుత్బుల్లాపూర్ గ్రామ ప్రజలు,తదితరులు పాల్గొన్నారు.

# అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న కేఎం ప్రతాప్

**కుత్బుల్లాపూర్, జనవరి 22 (నినాదం న్యూస్)**
అయోధ్యలో శ్రీ బాల రాముడి విగ్రహ ప్రాణ ప్రతిష్ట సందర్భంగా జీడిమెట్ల డివిజన్ అయోధ్య నగర్ చౌరస్తాలో, బిజిలి శంకర్ ఆధ్వర్యంలో నిర్వహించిన అన్నదాన కార్యక్రమానికి రంగారెడ్డి జిల్లా మాజీ డిసిసి అధ్యక్షులు కె.యం.ప్రతాప్ ముఖ్యఅతిథిగా హాజరై శ్రీ రాముని చిత్రపటానికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి, అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సుభాష్ నగర్ ఫేస్ 1 సంక్షేమ సంఘం అధ్యక్షులు బిజిలి కృష్ణ, అయోధ్య నగర్ సంక్షేమ సంఘం మాజీ అధ్యక్షులు మాద రమేష్, వెంకటరమణ రెడ్డి, బాలరాజ్,అచ్చిబాబు, రామ్ విలాస్, బిజిలి శివ, బిజిలి సమ్మ గోపి తదితరులు పాల్గొన్నారు.



# పలు దేవాలయాలలో కార్పొరేటర్ ప్రత్యేక పూజలు







**మల్కాజిగిరి, జనవరి 22(నినాదం న్యూస్):** అయోధ్య రామ మందిర ప్రారంభోత్సవంను పురస్కరించుకొని వినాయక్ నగర్ డివిజన్ పరిధిలోని కాకతీయ నగర్, వినాయక్ నగర్, దీన్ దయాళ్ నగర్, ఓల్డ్ నేరేడ్ మెట్, పలు కాలనీలలోని దేవాలయాలలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమాలకి ముఖ్య అతిథిగా వినాయక్ నగర్ డివిజన్ కార్పొరేటర్ క్యానం రాజ్యలక్ష్మి దేవాలయాలను సందర్శించి, ప్రతేక పూజలు చేశారు. అనంతరం కాకతీయ నగర్ శ్రీ ప్రసన్న ఆంజనేయ స్వామి దేవాలయం లో నిర్వహించిన అయోధ్య రామ మందిరం ప్రారంభోత్సవమును స్క్రీన్ లో ఏర్పాటుచేసిన కార్యక్రమంను భక్తులతో కలిసి వీక్షించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# అయోధ్య ప్రాణప్రతిష్టతో మార్మోగిన రామనామం

## ● అనంతసాగర్ రామాలయంలో భక్తుల సందడి

**కొండాపూర్, జనవరి 22 (నినాదం న్యూస్):** అయోధ్యలో బాలరాముడి ప్రాణ ప్రతిష్ట మహోత్సవంతో మండల పరిధిలోని అనంతసాగర్ రామాలయంలో ఉదయం 6 గంటల నుండే వేదా పండితుల ఆధ్వర్యంలో గణపతి పూజ, పుణ్యాహవాచనం, హెూమం నిర్వహించారు. భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. మల్కాపూర్ లోని ఆయీ మాతాజీ మందిరంలో మార్వాడీలు పెద్ద ఎత్తున పూజలు చేసి అన్నదానం నిర్వహించారు. మండల పరిధిలోని కొండాపూర్ ,మల్కాపూర్, మారేపల్లి,కోనాపూర్ ,హరిదాస్పూర్, మన్సాన్ పల్లి, మునిదేవునిపల్లి, తొగరుపల్లి, గంగారం గ్రామాలలో హనుమాన్ మందిరాలలో ఉదయం నుండి ప్రత్యేక పూజలు చేసీ అన్నదాన కార్యక్రమం చేశారు. అనంతసాగర్ రామాలయంలో నీటి సౌకర్యార్థం అనంతసాగర్ ఎంపిటిసి రేణుక ప్రభాకర్, సొంత నిధులతో బోరు వేయించారు.మండల పరిధిలో ని ఆలయాలలో



ఉదయం నుండే భక్తులు హనుమాన్ సీతారామచంద్రులను దర్శించుకు అన్ని గ్రామాలలోనీ దేవాలయాల్లో ఎల్ ఈ.డి తెరల్లో అయోధ్యలో జరిగినటువంటి బాలరాముడి ప్రాణ ప్రతిష్ట ఉత్సవాలను తిలకించారు.

## శ్రీరాముని సన్నిధిలో మాజీ ఎంపీ సురేష్ షేట్కార్



**సంగారెడ్డి ప్రతినిధి,జనవరి 22 (నినాదం న్యూస్):** నారాయణఖేడ్ నియోజకవర్గంలోని నాగల్గిద్ద మండలం గూడూరు గ్రామంలో నూతనంగా నిర్మించిన రామ మందిరంలో మాజీ ఎంపీ సురేష్ షేట్కార్ దర్శించుకుని ప్రత్యేకపూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పీసీసీ సభ్యులు శంకరాయస్వామి, మాణిక్ రావు పాటిల్, సంజీవ్ పటేల్, మాజీ సర్పంచ్ శాంతయస్వామి, చందు, మల్లన్నపటేల్, సంతోష్ పటేల్, మచందర్ రెడ్డి,తదితరులు ఉన్నారు.

## పిల్లల్లో మనో వికాసం పెంపొందించుటకు సహకరించాలి

● ఎమ్మెల్యే కె.పి. వివేకానంద





**కుత్బుల్లాపూర్, జనవరి 22 (నినాదం న్యూస్) :** నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి లో నూతనంగా ఏర్పాటు చేసిన ఇగ్నీషియో చైల్డ్ డెవలప్మెంట్ సెంటర్ ను ఎమ్మెల్యే కేపీ వివేకానంద ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితుల్లో పిల్లల మనోవికాసం పై తల్లిదండ్రులు ప్రత్యేక దృష్టి సారించాల్సిన అవసరం ఉన్నదని కుత్బుల్లాపూర్ తెలిపారు. టెక్నాలజీ వినియోగం పెరిగిన తర్వాత పిల్లల ఎదుగుదలలో మార్పులు వస్తున్నాయని, చిన్న వయసులోనే పిల్లలకు సెల్ ఫోన్ అలవాటు చేయడంతో వారు మాట్లాడటంలోనూ సమస్యలు వస్తున్నాయని వివరించారు. ఈ కార్యక్రమంలో ఇగ్నీషియో చైల్డ్ డెవలప్మెంట్ సెంటర్ ఫౌండర్, స్పీచ్ పెథాలజిస్ట్ డాక్టర్ విష్ణుప్రియ, ఫిజియాలజిస్ట్ శాలిని, సైకాలజిస్ట్ కృష్ణ భరత్, పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ అమర సుందర వర్మ, ఇగ్నీషియో సి.డి.సి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వానరులకు ఆహారం అందించిన వాట్సాప్ గ్రూప్ సభ్యులు



**మల్కాజిగిరి, జనవరి 22(నినాదం న్యూస్)**
సేవ్ మంకీస్ ఫీడ్ మంకీస్ అనే నినాదంతో మల్కాజ్గిరి నియోజకవర్గానికి చెందిన మానవసేవే మాధవసేవ వాట్సాప్ గ్రూప్ ద్వారా గత 67 నేలల నుండి నర్సాపూర్ అడవిలో ఉన్న వానరులకు ప్రతినెల ఒక రోజు గ్రూప్ సభ్యుల సహకారంతో ఆహారం అందిస్తున్నారు.కార్యక్రమంలో భాగంగా గ్రూప్ అడ్మిన్ కుమ్మరి రాజు,గ్రూప్ సభ్యులు మహమ్మద్ అలీ ఖాన్,ఫణి కుమార్, ఉదారి సత్యనారాయణ యాదవ్, డాక్టర్ సుధాకర్, కలగా పార్వతి, వెంకట్ రమణ, అయ్యంగార్ బేకరీ చిన్న, మల్లేష్ యాదవ్, మాధవి రేణుక ల సహకారంతో సోమవారం మల్కాజిగిరి నుండి నర్సాపూర్ అడవికి వెళ్లి వానరులకు శనగలు, పుచ్చ పండ్లు, బ్రెడ్, బిస్కెట్స్, ఆహారంగా అందించడం జరిగింది. ఈ సందర్భంగా గ్రూప్ అడ్మిన్ కుమ్మరి రాజు మాట్లాడుతూ నర్సాపూర్ అడవుల్లో వానరులకు ఆహారం అందక పల్లెలు పట్టణాలు వైపు వచ్చి వాటి ప్రాణాలు కల్పోతున్నాయని, అది నివారించడానికి గత 67 నేలల నుండి ఒక యజ్ఞాంల గ్రూప్ సభ్యుల సహకారంతో ప్రతి నెలకు ఒక రోజు నర్సాపూర్ అడవికి వెళ్లి వానరులకు ఆహారం అందిస్తున్నామని అన్నారు. పట్టణాల్లో ఉన్న యువత, స్వచ్ఛంద సంస్థలు ముందుకు వచ్చి వీకెండ్ టు నర్సాపూర్ ఫారెస్ట్ అని నెలకు ఒక రోజు అడవిలో ఉన్న వానరులకు ఆహారం అందిస్తే మూగజీవాలకు మేలు జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమం లో ఎన్ వెంకటరమణ, రాజు, మండే సురేష్, తదితరులు పాల్గొన్నారు.

## కర సేవకు వెళ్లిన భక్తులకు సన్మానం



**మునిపల్లి, జనవరి22 (నినాదం న్యూస్)**
ఉత్తర ప్రదేశ్ లోని అయోధ్య రామ్ లల్లా లో 1992 డిసెంబర్ 6న నిర్వహించిన కరసేవ కార్యక్రమంలో మండలంలోని బోడపల్లి గ్రామానికి చెందిన ఐదు మంది భక్తులు పాల్గొన్నారు. కాగా సోమవారం నాడు అయోధ్య రామ మందిరంలో ప్రాణ ప్రతిష్ట సందర్భంగా బోడపల్లి గ్రామానికి చెందిన ఐదు మంది భక్తులకు గ్రామస్తులు సన్మానించారు. ఇందులో భాగంగానే రాముని ప్రతిమను గ్రామంలో డప్పు చప్పుల మధ్య ఊరేగింపుగా హనుమాన్ దేవాలయం వరకు వెళ్లారు. అనంతరం భక్తులకు, గ్రామస్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. సన్మానం పొందిన వారిలో చాట్ల బస్వరాజ్, రామకృష్ణ, వన్నపురం శ్రీనివాస్, రాములు, ధనుంజయ, చాట్ల జగదీశ్వర్, అవుటి సంగన్న, వడ్ల కనకయ్యలను సన్మానించారు.

## సీఎంఆర్ స్కూల్లో ఘనంగా శ్రీ బాల రామ విగ్రహ ప్రతిష్ఠాపన వేడుకలు



**కుత్బుల్లాపూర్, జనవరి 22 (నినాదం న్యూస్):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజులరామారం సీఎమ్ఆర్ హై స్కూల్ లో సోమవారం అయోధ్య లో శ్రీబాలరామ విగ్రహ ప్రాణ ప్రతి ష్టాపన మహెూత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థుల తో జై శ్రీరామ్ పేరు ఆకృతిని వరుసలో నిలబడి శ్రీరాముని పై ఉన్న భక్తిబావాన్ని చాటుకున్నారు. అయోధ్యలోని వేడుకలను సీఎంఆర్ పాఠశాలలో విద్యార్థులు నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమం కళ్ళకు కట్టినట్లుగా ప్రదర్శించి ఆకట్టుకున్నారు. భక్తిబావాన్ని చాటుకోవడమే కాకుండా భిన్నత్వం లో ఏకత్వం ఉట్టిపడే విధంగా చిన్నారులందరూ పాల్గొన్నారు.సీఎమ్ఆర్ స్కూల్ విద్యార్డులు అన్ని మతాలకు అతీతంగా పండుగలు జరుపుకుంటారు.దీనివలన స్కూల్ ఒక మంచి గుర్తింపు తెచ్చుకున్నట్లు విద్యా అభిమానులు, విద్యార్థుల తల్లిదండ్రులు ఆనంద వ్యక్తం చేశారు.

## రామయ్యకు ఘనంగా అభిషేకం సహస్రనామార్చనలు



**మల్కాజిగిరి, జనవరి 22(నినాదం న్యూస్)**
అయోధ్య నగరంలో బాల రాముడు విగ్రహ ప్రతిష్ఠ మహెూత్సవం ను పురస్కరించుకొని ఆనంద్ బాగ్ శ్రీ లక్ష్మీ వేంకటేశ్వర స్వామి ఆలయం లో సోమవారం సీతా లక్ష్మణ హనుమంత్ సమేత రామచంద్ర స్వామి ఉత్సవ మూర్తులకు ఆలయ ప్రధానార్చకులు ముడుంబై వే.కట రమణా చార్యులు



అర్చకులు తులసి వెంకట రమణా చార్యులు స్వామివారికి ప్రత్యేక పంచామృత అభిషేకం, సహస్రనామార్చన, విశేష పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్య నిర్వహణాధికారి ఎబి రవీంద్ర రెడ్డి, ఆలయ జూనియర్ అసిస్టెంట్ సంద్ర సుధాకర్, పెద్ద ఎత్తున భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

## రవాణా కానిస్టేబుళ్ళ సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక

**పెనుబల్లి, జనవరి 22( నినాదం న్యూస్):** తెలంగాణ రవాణాశాఖ కానిస్టేబుళ్ళ సంఘం నూతన కార్యవర్గాన్ని ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నాగోల్ లోని ఆర్టిఏ కార్యాలయంలో నిర్వహించిన సమీక్ష సమావేశంలో భాగంగా ఎన్నికల అధికారులు ప్రదీప్ రామకృష్ణ షేక్ ముంతాజ్ సమక్షంలో ఎన్నికల నియామకం జరిగింది. ఈ ఎన్నికల నియామకంలో 4వ జోన్ ఖమ్మం జిల్లా కార్యవర్గ అధ్యక్షులుగా ఎన్ రామకృష్ణ, సెక్రటరీగా శివయ్య, పెనుబల్లి మండలం పరిధిలోని ముత్తగూడెం చెక్ పోస్ట్ లో విధులు నిర్వహిస్తున్న సయ్యద్ బడేసాహెబ్ ను ట్రెజరర్ గా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ ఎన్నికలకు సహకరించిన సభ్యులందరికీ నూతన కార్యవర్గ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

## 20 దేవాలయాలు సందర్శించిన జారే ఆదినారాయణ





**భద్రాద్రి కొత్తగూడెం, డిసెంబర్ 22 (నినాదం న్యూస్):** అయోధ్య బాల రాముని ప్రతిష్టను పురస్కరించుకొని ములకలపల్లి, దమ్మపేట మండలాలలో అశ్వరావుపేట శాసనసభ్యులు జారే ఆదినారాయణ సుడిగాలి పర్యటన చేశారు. ఈ క్రమంలో సుమారు 20 రామాలయాలను, పలు దేవతామూర్తుల, బొడ్రాయి ప్రతిష్టా కార్యక్రమాల్లో పాల్గొని జైశ్రీరామ్ నినాదాలతో భక్తులను ఉత్సాహపరిచారు. గ్రామ గ్రామాన జై శ్రీ రామ్ నినాదాలతో శ్రీరామ భక్తులు ఆదినారాయణకు స్వాగతం పలికారు. ములకాలపల్లిలో సాక్షి రిపోర్టర్ బండారి శివ నూతన గృహంలో సత్యనారాయణ స్వామి వ్రతం పూజా కార్యక్రమంలో పాల్గొని తీర్థప్రసాదాలు సేకరించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, సర్పంచ్ లు కార్యకర్తలు పాల్గొన్నారు.

## శ్రీరామునికి బార్ అసోసియేషన్ ప్రత్యేక పూజలు





**సంగారెడ్డి ప్రతినిధి, జనవరి 22 (నినాదం న్యూస్)**
అయోధ్యలో బాలరాముని ప్రాణ ప్రతిష్ట సందర్భంగా సంగారెడ్డి బార్ అసోసియేషన్ లో అసోసియేషన్ అధ్యక్షులు విష్ణువర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో శ్రీరాముని చిత్రపటానికి భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు స్వీకరించడం జరిగింది. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఏ. విష్ణువర్ధన్ రెడ్డి, కార్యవర్గ సభ్యులు వి. మహేష్, ఎన్. క్రిష్ణ, డి.రాంరెడ్డి, వి.రాంరెడ్డి, బి. శ్రీనివాస్, పి. మానిక్ రెడ్డి, బి. దయాకర్ రెడ్డి,జూల్ఫాకర్, ఎం.నాగరాజు, అరుణ కుమారి, ఎం.సతీష్, కె.రాములు మరియు సీనియర్ న్యాయవాదులు, బార్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

## జై శ్రీరామ నినాదాలతో భారీ ర్యాలీ...



**కారేపల్లి, జనవరి 22 (నినాదం న్యూస్):** అయోధ్యలో బాలరాముడి విగ్రహ ప్రతిష్ట సందర్భంగా సోమవారం కారేపల్లి లో హిందువులు శ్రీ రాముడి జెండా చేతబట్టి వైభవంగా ర్యాలీ నిర్వహించారు. కారేపల్లి రైల్వే స్టేషన్ రోడ్డులోని శివాలయం వద్ద ప్రారంభమైన ర్యాలీ బస్టాండ్ సెంటర్ మీదుగా సినిమా హల్ సెంటర్, అంబేద్కర్ సెంటర్, భరత్ నగర్ కాలనీ, రైల్వే స్టేషన్ బజార్ లలో ఘనంగా నిర్వహించారు. మహిళలు, పురుషులు చిన్న పెద్ద తేడా లేకుండా కాషాయ జెండా చేతబట్టి శ్రీరామ నామాన్ని జపిస్తూ ర్యాలీ నిర్వహించారు. డీజే లతో నృత్యాలు చేసుకుంటూ ర్యాలీ ఆద్యంతం కన్నుల పండుగగా కొనసాగింది. ఈ సందర్భంగా పలువురు గ్రామస్తులు మాట్లాడుతూ.. హిందువుల చిరకాల వాంఛయైన అయోధ్యలో రాముడి ఆలయ నిర్మాణం సహకారమైనందుకు ప్రతి ఒక్కరు సంతోషంగా ఉన్నారన్నారు. నేడు యావత్ దేశం పండుగల బాలరాముడి ప్రాణ ప్రతిష్ట కార్యక్రమాన్ని నిర్వహించడం సంతోషకరమైన విషయం అన్నారు. రాముడు నడయాడు నేలలో రాముడు విగ్రహ ప్రాణ ప్రతిష్ట అనంతరం దేశఖ్యాతి పెరుగుతుందని అన్నారు. విగ్రహ ప్రాణ ప్రతిష్ట జరిగిన అనంతరం అయోధ్య తీర్థ క్షేత్ర ట్రస్ట్ పంపిణీ చేసిన అక్షింతలను తలపై వేసుకొని రాములవారిని భక్తిశ్రద్ధలతో వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు తురక నారాయణ, గ్రామస్తులు చిన్ని శ్రీనివాసరావు, సూర్యదేవర వెంకటేశ్వరరావు, ఎర్ర నరసింహారావు, చౌదవరపు రమేష్, ఓరుగంటి రంగనాథ్, చిరునోముల రామారావు, తొగర రమేష్, పిల్లి వెంకటేశ్వర్లు, గూడెల్లి శ్రీనివాస్, గణితి నారాయణ, అనుమల రాజు, ఎర్ర మాధవ్, ఎర్ర సాయి ప్రవీణ్, గంగరబోయిన మురళి, పేర్ని వెంకటేశ్వర్లు, తురక రాంబాబు, నేదునూరి నరేష్, గడ్డం దిలీప్, తురక అనిల్, సంగు నాగయ్య, తురక రవి, పోతు వీరబాబు, సోమందుల నాగరాజు, దుస్సా నరేష్, పాంఛారామ్ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# భద్రాచలానికి పోటెత్తిన భక్త జనం

### ● దర్శనానికి మూడు గంటల సమయం

**ఖమ్మం జిల్లా ప్రతినిధి, జనవరి 23 (నినాదం న్యూస్) :** అయోధ్య రామ మందిరంలో బాల రాముని విగ్రహ ప్రాణప్రతిష్ట తరుణాన్ని పురస్కరించుకొని భారతదేశ వ్యాప్తంగా అన్ని ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు . ఈ క్రమంలో దక్షిణ అయోధ్యగా విరాజిల్లుతున్న భద్రాచల శ్రీ సీతారామచంద్ర స్వామివారి దర్శనానికి పెద్ద సంఖ్యలో భక్తులు పోటెత్తారు. భద్రాచల క్షేత్రంలో స్వామివారి దివ్య సన్నిధానమున అయోధ్య మహోత్సవాన్ని పురస్కరించుకొని ఉదయం నుండి ప్రత్యేక పూజలు మరియు పారాయణాలు, కీర్తనలు, శోభాయాత్రలను ఎంతో భక్తిశ్రద్ధలతో నిర్వహించారు . ఎంతో ప్రత్యేకత కలిగిన ఈ రోజున భద్రాద్రి రామయ్యను దర్శించుకుంటే సాక్షాత్తు అయోధ్య రాముని దర్శన భాగ్యం కలిగినట్టేనని భావిస్తూ వివిధ ప్రాంతాల నుంచి భక్తులు వేల సంఖ్యలో భద్రాద్రికి చేరుకొని స్వామివారిని దర్శించుకుని సాక్షాత్తు అయోధ్య బాల రాముడి దర్శన భాగ్యం కలిగినట్లు తరించారు. వేలాది సంఖ్యలో రామయ్య దర్శనానికి తరలివచ్చిన భక్తులతో ఆలయ



ప్రాంగణం అంతా కిటకిటలాడింది. ఆలయంలో మూలవరలను దర్శించుకునేందుకు క్యూలైన్లో భక్తులు బారులు తీరారు. దీంతో భక్తుల ఉచిత దర్శనానికి మూడు గంటల సమయం, ప్రత్యేక ప్రవేశ దర్శనానికి గంట సమయం పట్టింది.

సోమవారం ప్రత్యేక పూజలలో భాగంగా సువర్ణ పుష్పార్చన, భద్రాచల రామాలయం సన్నిధానం నుండి అంబేద్కర్ సెంటర్ వరకు



శోభాయాత్ర నిర్వహించారు. శోభాయాత్ర లో 500 కాషాయ జెండా లో ప్రదర్శన ఆద్యంతం కన్నుల పండుగగా సాగింది. అనంతరం భద్రాద్రి ఆలయం లో సంక్షేప రామాయణ హవనం, సుందరాకాండ పారాయణం , సాయంత్రం ఆలయ ప్రాంగణంలో దీపోత్సవం నిర్వహించారు. సాంస్కృతిక కార్యక్రమాలు భక్తులను విశేషంగా ఆకట్టుకున్నాయి. రామాలయ ప్రాంగణం అంతా శ్రీరామ నామ స్మరణతో మారుమోగింది.

## రామాలయాలలో మట్టా దయానంద్ ప్రత్యేక పూజలు

**పెనుబల్లి, జనవరి 22( నినాదం న్యూస్):** పెనుబల్లి మండల పరిధిలోని పాత కుప్పనగుంట్ల, కుప్పెనగుంట్ల గ్రామాల్లోని రామాలయాల్లో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. అయోధ్యలో రామ్ లల్లా విగ్రహ ప్రాణ ప్రతిష్ట కార్యక్రమం సందర్భంగా కుప్పెనగుంట్ల, పాత కుప్పనగుంట్ల గ్రామాల్లోని రామాలయంలో జై శ్రీ రామ్ అనే నినాదాలతో , శ్రీరామ నామస్మరణతో ప్రత్యేక పూజలు నిర్వహించి విచ్చేసిన భక్తులకు ఆలయ కమిటీ సభ్యులు అన్నదాన ప్రసాదాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మట్టా దయానంద్ శ్రీరామచంద్రమూర్తిని దర్శించి తీర్థప్రసాదాలు స్వీకరించారు. శ్రీరాముని ఆశీస్సులు ప్రజలపై ఎల్లప్పుడూ ఉండాలని శ్రీరామచంద్రమూర్తిని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో చీకటి రామారావు, పసుమర్తి విశ్వనాథ్ ,పొట్లపల్లి వెంకటేశ్వరరావు, గూడూరు మాధవరెడ్డి, కొప్పుల వెంకటేశ్వర్లు, నారాయణవరపు



శ్రీనివాసరావు, వసుమర్తి ఉమా, గద్దె శ్రీను, కీసర వెంకటేశ్వర రెడ్డి , రాజబోయిన కోటేశ్వరరావు, కావిటి సత్యన్నారాయణ, కర్రి కమలాకర్, ఉలాస శ్రీనివాసరావు, గోసు రాజేశ్వరరావు, మామిళ్ళ సత్యనారాయణ,తోట కృష్ణ, శివ, కొప్పుల కుటుంబరావు, ఉలాస వెంకటేశ్వరావు, బుజ్జి తదితరులు పాల్గొన్నారు.

## అందరి సహకారంతోనే అపూర్వ విజయం





### ● ఎమ్మెల్యే కేపీ.వివేకానంద

**కుత్బుల్లాపూర్, జనవరి 22 (నినాదం న్యూస్)**
తనను గెలిపించిన ప్రజలకు ధన్యవాదాలు తెలిపేందుకు ఎమ్మెల్యే కేపీ.వివేకానంద చేపట్టిన కృతజ్ఞత యాత్ర 10వ రోజు 131 డివిజన్ దత్తాత్రేయ నగర్ లో కొనసాగింది. ఈ సందర్భంగా కృతజ్ఞత యాత్రతో ప్రజలకు ధన్యవాదాలు తెలిపేందుకు విచ్చేసిన ఎమ్మెల్యే కు కాలనీ మహిళలు మంగళ హారతులతో ఘన స్వాగతం పలికారు. అనంతరం కాలనీలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే అయోధ్య రాముడు చిత్రపటానికి పూలమాల వేసి కొబ్బరికాయలు కొట్టి పూజలు నిర్వహించారు. అనంతరం స్థానిక శ్రీ పోచమ్మ చిత్తారమ్మ దేవాలయంలో అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అభ్యర్థిగా నన్ను ప్రకటించిన నాటి నుండి నా వెంటే ఉండి నాకు ఇంతటి అఖండ విజయాన్ని అందించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలియజేశారు. మీరు అందించిన ఇంతటి ఘన విజయంతో రానున్న రోజుల్లో మరింత అభివృద్ధి చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో కుత్బుల్లాపూర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ కేయం.గౌరీష్, మాజీ కౌన్సిలర్ సూర్యప్రభ, కుత్బుల్లాపూర్ నియోజకవర్గం బిఆర్ఎస్ యువజన విభాగం అధ్యక్షులు దూదిమెట్ల సోమేష్ యాదవ్, డివిజన్ అధ్యక్షులు దేవరకొండ శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి సత్యనారాయణ రెడ్డి, సీనియర్ నాయకులు నార్లకంటి బాలయ్య, సురేందర్ రెడ్డి, రాముడు యాదవ్, అజయ్, సుధాకర్ చారి, శ్రీను, స్వామి గౌడ్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## సీతారాముల పంచలోహ విగ్రహాలు వితరణ...

### ● ఆలయ సిబ్బందికి అందించిన తాండ్ర కార్తీక్న,నవీన దంపతులు...

**కారేపల్లి, జనవరి 22 (నినాదం న్యూస్):** కారేపల్లి మండలం ఉసిరికాయలపల్లి గ్రామపంచాయతీ పరిధిలో గల నడుమూరు గ్రామంలో కొలువై ఉన్న శ్రీఆంజనేయస్వామి దేవాలయానికి అదే గ్రామానికి చెందిన తాండ్ర కార్తీక్, నవీన దంపతులు అయోధ్య రామ మందిరం ప్రారంభోత్సవ సందర్భంగా సుమారు 35వేల విలువ గల సీతారామాంజనేయ స్వామి పంచలోహ విగ్రహాలను వితరణగా అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. 500 సంవత్సర కాలం తర్వాత అయోధ్య రామ మందిరం నిర్మాణం జరిగిందని,రామ్, లక్ష్మణ విగ్రహ ప్రతిష్ట అత్యంత ప్రతిష్టాత్మకమైనదని మారుమూల గ్రామాలలో శ్రీరామ నామస్మరణతో మారుమోగుతుందని ఆ రాముడి ఆశీస్సులు ప్రజలపై ఉండి ప్రజలు సుఖశాంతులతో దన ధాన్యాలతో, భోగభాగ్యాలతో ఉండాలని కోరుకున్నారు. అనంతరం దేవస్థానము నందు సీతారాముల ప్రత్యేక పూజలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో



గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు ఉండం మోహన్ రావు, కృష్ణవేణి, ఉండం విశ్వనాథం స్వరూప, ఉండం కోటేష్ కవిత, ఈసాల శ్రీను శృతి, కుంజ నాగేశ్వరరావు కౌసల్య, యదలపల్లి నరేష్ కృష్ణవేణి , కుంజ అంజిత్ సంధ్య, ధమసలపూడి అశోక్ స్వరూప దంపతులు, సీతమ్మ,ఉండం జమున, తాండ్ర కమలమ్మ, సోనీ, భవాని,సంపత్, సాయి, విష్ణు, నవీన్, భాను, బాబు, సాధన్ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలకు కాంగ్రెస్ నేతల పరామర్శ...

### ● బాధిత కుటుంబాన్ని పరామర్శించిన జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు, నేతలు...

**కారేపల్లి, జనవరి 22 (నినాదం న్యూస్):** కారేపల్లి మండల పరిధిలోని మంగల్ తండా గ్రామానికి చెందిన ధారావత్ సూర్య ఇటీవల గుండెపోటుతో మృతి చెందగా బాధిత కుటుంబాన్ని జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పువ్వాల దుర్గాప్రసాద్ పరామర్శించి మనోధైర్యాన్ని కల్పించారు. గ్రామంలో సోమవారం సూర్య దశదినకర్మకు జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పువ్వాల దుర్గాప్రసాద్, కాంగ్రెస్ నేతలు హాజరై కుటుంబ సభ్యులను పరామర్శించారు. కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని భరోసా కల్పించారు. ప్రభుత్వం ద్వారా రావలసిన సహాయాన్ని అందజేస్తామని తెలిపారు. అనంతరం పేరేపల్లి, ఉసిరికాయలపల్లిలోని పలు కుటుంబాలను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, రాష్ట్ర మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు పగడాల మంజుల మోహన్ కృష్ణ, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తలారి చంద్రప్రకాష్ మండల కాంగ్రెస్ ఎస్సీ సెల్ అధ్యక్షులు మేదరి వీర ప్రతాప్ టోనీ , ఎస్టీ సెల్ అధ్యక్షులు గోపాల్ నాయక్, గుగులోత్





భీముడు, మండల, కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ అధ్యక్షులు తాజుద్దీన్, జానీ, యువజన నాయకులు ధరావత్ వినోద్ , మంగలి తండా గ్రామపంచాయతీ సర్పంచ్ పిల్లలమరి స్వర్ణ వీరన్న, రామ్మూర్తి నాయక్, మాదారం కిలారి అప్పారావు, మంగలి తండా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తేజావత్ రఘు, పిల్లలమర్రి లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు..

## శ్రీరాముడిని దర్శించుకున్న ఎమ్మెల్యే సంజీవ రెడ్డి



**నాగల్గిద్ద. జనవరి 22 (నినాదం న్యూస్)**
నాగల్ గిద్ద మండల్ మోర్గి గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీ రామ మందిరంలో సోమవారం శ్రీ రాముడి పూజ ఘనంగా నిర్వహించారు. ఆలయ ప్రాంగణం శ్రీరామ నామస్మరణ, భజనలతో మారు మ్రోగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే డా పట్లోల సంజీవ రెడ్డి తో పాటు పీసీసీ సభ్యులు శంకరాయస్వామి,చంద్రకాంత్,నందు పటేల్,శ్రీకాంత్ స్వామి,ఓంకార్ స్వామి,విజయ్ కుమార్,తదితరులు ఉన్నారు.

## అయోధ్య బాలరాముని ప్రాణ ప్రతిష్ట మహోత్సవాలు



**ఆళ్లపల్లి, జనవరి 22 నినాదం న్యూస్:** శ్రీరామ జన్మభూమి తీర్థ క్షేత్ర అయోధ్య బాల రాముని ప్రాణ ప్రతిష్ట మహోత్సవాలను మండల కేంద్రంలోని మర్కోడులో రామాలయంలో అంగరంగ వైభవంగా వేడుకలను నిర్వహించారు తొలుత మర్కోడులో రామాలయం నుండి గ్రామ చివరి వరకు జైశ్రీరామ్ రామ రామ జన్మభూమి అనే నినాదాలతో గ్రామ కూడలిలో ప్రదర్శనలు తీశారు బజరంగ్దళ్ విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో శ్రీ సీతారామచంద్రస్వామి శ్రీ అభయాంజనేయ గుడుల వద్ద మర్కోడు రామాలయ సన్నిధిలో హెూమాలు, అన్నదాన కార్యక్రమాలు అంగరంగ వైభవంగా నిర్వహించడం జరిగిందని కమిటీ సభ్యులు తెలిపారు ఈ కార్యక్రమంలో విశ్వవిందు పరిషత్ బజరంగ్దళ్ రామకృష్ణ, వజ్రేశ్వరరావు, అభయాంజనేయ గౌరవ అధ్యక్షుడు గౌరిశెట్టి శ్రీనివాసరావు, అధ్యక్షులు చిరునోముల వజ్రం, అబ్బు నాగేశ్వరరావు, నరేడ్ల వెంకన్న, అనుమోల వెంకటేశ్వరరావు, సంక ప్రభాకర్, గౌడ సంఘం గ్రామ పెద్దలు తాళ్లపల్లి వెంకన్న, తాళ్లపల్లి రామ్మూర్తి, అనుమోల వెంకటేశ్వరరావు, బూర్ణ రాంబాబు, తాటికొండ వెంకటాచారి, తాళ్లపల్లి నాగేష్, మన్యం సుబ్బారావు, రణం మల్లికార్జున్, వగలబోయిన సతీష్, శ్రీనివాసచారి, సద్గుణ చారి, బానోత్ నాగేశ్వరరావు, పొదిల రాము, వెంకటేశ్వర్లు, సాంబయ్య,యాసరపు సతీష్, శ్రావణ్, భద్రం,వెంకన్న, ఎల్లగౌడ్, హరిబాబు, వేణు, యాకయ్య, నవజీవన్, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## అయోధ్యలో బాల రాముని విగ్రహ ప్రతిష్ట సందర్భంగా అన్నదానాలు...

### ● పలు ఆలయాల్లో పూజలు...



**కారేపల్లి, జనవరి 22 (నినాదం న్యూస్):** సింగరేణి మండలంలోని పలు గ్రామాల్లో అయోధ్యలో రామ మందిరం ప్రారంభోత్సవం సందర్భంగా సోమవారం మండలంలోని పలు ప్రాంతాలలో రామ భక్తులు స్వచ్ఛందంగా అన్నప్రసాద కార్యక్రమాన్ని నిర్వహించారు. బిక్యా తండా గ్రామంలో బిచ్చ నాయక్, మాదారం కొత్త తండా గ్రామంలో ధరావత్ మంగీలాల్ ఆధ్వర్యంలో బాల రాముని విగ్రహ ప్రాణ ప్రతిష్ట అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రతి భారతీయుడు గర్వించదగ్గ విషయమని, 500 సంవత్సరాల నాటి ప్రతి హిందూ కల అని, బాల రాముని విగ్రహ ప్రాణ ప్రతిష్టతో నెరవేరిందని అన్నారు. ఒక పండగ వాతావరణంలో ప్రతి హిందూ కుటుంబం ఈ కార్యక్రమాన్ని జరుపుకోవడం సంతోషంగా ఉందని అన్నారు. ఈ సందర్భంగా అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని చేపట్టడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు.ఈ అన్న ప్రసాద వితరణ కార్యక్రమంలో భక్తులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

నినాదం
నిఖార్సైన జర్నలిజం


# నినాదం దినపత్రిక క్యాలెండర్‌ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి

- ప్రజా చైతన్యంలో పత్రికలదే కీలకపాత్ర...
- ప్రజా సమస్యలపై నిరంతరం నినాదం పోరాడాలి...
- కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి...

**కోదాడ, జనవరి 22 (నినాదం న్యూస్)**
పత్రికలు ప్రజల జీవన ప్రమాణాలు పెంచే విధంగా కృషి చేయాలని ఎమ్మెల్యే పద్మావతి ఉత్తమ్ అన్నారు. ఆదివారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నినాదం దినపత్రిక ఆధ్వర్యంలో రూపొందించిన 2024 నూతన సంవత్సర క్యాలెండర్ ను ఆవిష్కరించి మాట్లాడారు. ప్రజా చైతన్యంలో పత్రికలదే అగ్రస్థానం అన్నారు. ఆ కోవలో నినాదం దినపత్రిక చేస్తున్న కృషిని అభినందించారు. నూతన ఒరవడి సృష్టిస్తూ వినూత్న రీతిలో పాఠకులకు అర్థమయ్యే విధంగా, కథనాలను అందిస్తూ ప్రజా మన్ననలు పొందుతున్న నినాదం దిన పత్రిక భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలనీ అన్నారు. నికార్సయిన వార్తలను, నిష్పక్షపాతంగా అందిస్తున్న



నినాదం పత్రిక యాజమాన్యానికి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి డెలిగేట్ చింతకుంట లక్ష్మీనారాయణ రెడ్డి, నాయకులు ఎర్రనేని వెంకటరత్నం బాబు, కందుల కోటేశ్వరరావు, సీనియర్



పాత్రికేయులు హరికిషన్, పత్రికా కోదాడ ఇంచార్జ్ కొలిచలం నరేష్, టౌన్ రిపోర్ట్ ర్ సిరికొండ శ్రీనివాస్, జర్నలిస్టులు పగడాల వాసు, చలిగంటి దామోదర్, షేక్ నజీర్, గుడిమెట్ల రామకృష్ణ, పాల్గొన్నారు.

## ఎస్సీ వర్గీకరణ సాధనే లక్ష్యంగా ఉద్యమానికి పని చేస్తా..

**మునగాల, జనవరి 22 (నినాదం న్యూస్)**



మండల పరిధిలోని కలకోవ గ్రామానికి చెందిన పాతకోట్ల నాగరాజు మాదిగ ను ఎమ్మార్పీఎస్ సూర్యాపేట జిల్లాకమిటీ ప్రధాన కార్యదర్శిగా ఎన్నుకున్నట్లు ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి జిల్లా ఇన్చార్జి తురుగంటి అంజయ్య మాదిగ, ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి జిల్లా అధికారప్రతినిధి ఏపూరి రాజు మాదిగలు సోమవారం ఒక పత్రికా ప్రకటనలో తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన పాతకోట్ల నాగరాజుమాదిగ మాట్లాడుతూ.....నా ఎన్నికకు సహకరించిన జిల్లా ఇంచార్జ్ తరుగంటి అంజయ్య మాదిగ, జిల్లా అధికార ప్రతినిధి ఏపూరి రాజు మాదిగ, ఎంఎస్పి జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి అంజయ్య మాదిగ ఎం.ఎస్.పి.మండల అధ్యక్షులు లంజపల్లి శ్రీనివాస్ మాదిగలకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తూ... రాబోయే రోజుల్లో ఎమ్మార్పీఎస్ కు గౌరవ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు ఎలాంటి పిలుపునిచ్చిన ప్రతి పిలుపుకి కట్టుబడి ఉద్యమానికి నీతిగా నిస్వార్థంగా పనిచేస్తానని అన్నారు.

## ఘనంగా అయోధ్య రామ మందిర ప్రారంభోత్సవ సంబరాలు



**ఆర్మూర్, జనవరి 22 (నినాదం న్యూస్)**
ఆర్మూర్, బ్రాహ్మణపల్లి క్రాస్ రోడ్ వద్ద ఉన్న ఆల్ ఫోర్స్ పాఠశాల యందు అయోధ్యలో శ్రీరామ మందిర ప్రారంభోత్సవ ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ప్రారంభోత్సవానికి ముందు జ్యోతి ప్రజ్వలన చేశారు. రాముడు ధర్మానికి మారుపేరని నేడు యావత్ భారతదేశానికి ఒక గొప్ప పండగా అని అయోధ్య రామ మందిర ఉత్సవాలలో విద్యార్థిని విద్యార్థులు లవకుశ నాటకం ఆకట్టుకుంది రాముడు చేసిన యోగ్యతను విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఆల్ ఫోర్స్ పాఠశాల ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## పార్టీలకు అతీతంగా నినాదం పత్రిక పనిచేస్తుంది...

- నినాదం ప్రతి అక్షరం ప్రజల పక్షం..

**కోదాడ, జనవరి 22 (నినాదం న్యూస్)**
నినాదం దినపత్రిక ప్రతి అక్షరం ప్రజల పక్షాన నిలుస్తుందని, ఏ పార్టీకి మద్దతు లేకుండా నిజాయితీగా పని చేస్తుందని, ఖానాపురం టిడిపి గ్రామ శాఖ అధ్యక్షులు గింజుపల్లి జగ్గయ్య, కాంగ్రెస్ గ్రామ శాఖ ఉపాధ్యక్షులు గాదె రామారావు , కాంగ్రెస్ నాయకులు ఉయ్యాల వీరయ్య గౌడ్, గుండ్లపల్లి రామారావు అన్నారు.అనంతగిరి మండలం ఖానాపురం గ్రామంలో నినాదం దినపత్రిక 2024 క్యాలెండర్ ను ఆవిష్కరించి మాట్లాడారు...నిలువ నీడ లేక ఆర్థికంగా సతమతమవుతున్న కుటుంబాల యొక్క దినస్థితిని, వ్యాధుల బారిన పడి వైద్యం చేయించుకోలేని అభాగ్యులను నినాదం పత్రిక వెలుగులోకి తీసుకొని వచ్చి అక్షర రూపంలో



వారికి బాసటగా నిలబడిందన్నారు. భవిష్యత్తులో ఇంకా మంచి వార్త కథలను అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వెంకటేష్, ఇతర గ్రామస్తులు పాల్గొన్నారు.

## ప్రజావాణిలో వచ్చిన సమస్యలకు సత్వర పరిష్కారం చూపాలి

- జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా



**కాటారం, జనవరి 22 (నినాదం న్యూస్)**
ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి వచ్చిన సమస్యలకు అధిక ప్రాధాన్యత ఇచ్చి సత్వర పరిష్కారం చూపాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అధికారులను ఆదేశించారు. సోమవారం జయశంకర్ భూపాలపల్లి నూతన కలెక్టర్ కార్యాలయంలోని మీటింగ్ చాంబర్లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాలకు చెందిన ప్రజల సమస్యలకు సంబంధించిన 28 దరఖాస్తులను జిల్లా కలెక్టర్ స్వీకరించారు. ప్రజల నుండి అందిన దరఖాస్తులను వెంటనే పరిష్కరించుటకు సంబంధిత శాఖలకు కలెక్టర్ తెలిపారు. ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను ప్రాధాన్యతతో వెంటనే పరిష్కరించాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. పెండింగ్ లో ఉన్న సమస్యలకు అధిక ప్రాధాన్యత ఇచ్చి పరిష్కరించాలని సంబంధిత శాఖల అధికారులకు కలెక్టర్ సూచించారు.

## ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధి పత్రికలు

- నినాదం క్యాలెండర్ ఆవిష్కరణలో ఎస్పీ సంగ్రామ్ సింగ్ పాటిల్

**కేసముద్రం, జనవరి 22 (నినాదం న్యూస్)**
ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా వుంటూ సమస్యలను ప్రభుత్వానికి చేరదీసే వారధి పత్రిక అని ఎస్పీ పాటిల్ పేర్కొన్నారు. సోమవారం నాడు నినాదం పత్రిక క్యాలండర్ -2024 ఆంగ్ల క్యాలండర్ ను ఎస్పీ సంగ్రామ్ సింగ్ పాటిల్ ఆవిష్కరించారు. ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడే తత్వం పత్రికకు వుంటుందని తెలిపారు. నినాదం పత్రిక విలేకరి వేల్పుల రేవంత్ యాదవ్ ఆధ్వర్యంలో రూపొందిన క్యాలండర్ ను ఎస్పీ ఆవిష్కరించారు. తక్కువ సమయంలోనే నినాదం పత్రిక ప్రజల మన్ననలు పొందింది అని



తెలిపారు. ఈ కార్యక్రమంలో నల్లా కిరణ్ కుమార్, శీలం సత్యనారాయణ, రేనికుంట్ల సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే వేనేపల్లికి మంత్రి తుమ్మల పరామర్శ



**కోదాడ, జనవరి 22 (నినాదం న్యూస్)**
కోదాడ మాజీ శాసనసభ్యులు వేనేపల్లి. చందర్ రావు సోదరుడి కుమారుడు వేనేపల్లి. దీపక్ రావు మృతి బాధాకరమని రాష్ట్ర వ్యవసాయ, కో-ఆపరేటివ్ శాఖ మంత్రి తుమ్మల. నాగేశ్వరరావు అన్నారు. సోమవారం కోదాడ పట్టణంలోని వేనేపల్లి. చందర్ రావు నివాసంలో ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన దీపక్ రావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే చందర్ రావు ను పరామర్శించారు.ఈ సందర్భంగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి వ్యక్తపరిచారు. ఈ కార్యక్రమంలో మాజీ డిసిసిబి చైర్మన్ ముత్తవరపు. పాండురంగారావు, చింతకుంట్ల. లక్ష్మీనారాయణ రెడ్డి, అల్తాఫ్ హుస్సేన్, గుండపునేని. కొండల్ రావు,సామినేని. ప్రమీల, రమేష్,అంబడికర్ర. శ్రీనివాసరావు, కర్రీ. సుబ్బారావు, నాగేంద్రబాబు, రజనీకాంత్, కాళిదాసు. వెంకటరత్నం,తదితరులు పాల్గొన్నారు.

## క్షత్రియ పాఠశాలలో శ్రీరాముని ఉత్సవం

**ఆర్మూర్, జనవరి 22 (నినాదం న్యూస్)**
అయోధ్యలో శ్రీ రాములవారి పునః ప్రతిష్ఠ సందర్భంగా క్షత్రియ పాఠశాలలో శ్రీరాముని ఉత్సవం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఇట్టి కార్యక్రమాన్ని క్షత్రియ విద్యాసంస్థల కోశాధికారి అల్జాపూర్ గంగాధర్ గారు జ్యోతి ప్రజ్వలన చేసి పూజ కార్యక్రమలు శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అల్జాపూర్ గంగాధర్ మాట్లాడుతూ 500 సంవత్సరాలుగా నిరీక్షస్తున్న అయోధ్యలో భవ్య రామ మందిరం నిర్మాణం నేడు భారత ప్రధాన మంత్రి మోదీ గారి చేతుల మీదుగా సాకారం అయిన శుభ తరుణం ఇది అని అన్నారు. విద్యార్థులు విద్యతో పాటు మన దేశ సంస్కృతిని నేర్చుకొని మన ధర్మాన్ని పరిరక్షించాలని అన్నారు. ధర్మో రక్షితో రక్షితః అనే సూక్తి యొక్క అర్థాన్ని విద్యార్థులకు వివరించారు. స్కూల్ ప్రిన్సిపాల్ శ్రీ లక్ష్మి నరసింహ స్వామి మాట్లాడుతూ పితృ వాక్య పరిపాలకుడు, ధర్మ



పరిరక్షకుడు అయిన శ్రీ రాముని లక్షణాలు విద్యార్థులందరు అలవర్చుకోవాలని, పెద్దల మాటను విని బుద్ధిగా నడుచుకోవాలని సూచించారు. అయోధ్య రామాలయం యొక్క నమూనాను ప్రదర్శించినారు. కొందరు విద్యార్థులు శ్రీ రాముడు, సీత, లక్ష్మణుడు,హనుమంతుడు మరియు రావణుల యొక్క వేషధారణను వేసి రామాయణ ఘట్టాన్ని ప్రదర్శించారు. అనంతరం విద్యార్థుల భక్తి పాటలు,నృత్యాలు అందరిని అలరించాయి.ఈ కార్యక్రమంలో డైరెక్టర్స్ అల్జాపూర్ వీరేంద్ర, యశశ్విని, ఇంచార్జెస్ అరుంధతి, శైలజ, అధ్యాపక బృందం విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## నియోజకవర్గంలో రామాలయాల్లో పూజలు చేసిన ఆర్మూర్ ఎమ్మెల్యే



**ఆర్మూర్, జనవరి 22 (నినాదం న్యూస్)**
ఆర్మూర్ నియోజకవర్గంలో అయోధ్య బాల రాముడి విగ్రహ ప్రాణప్రతిష్ట సందర్భంగా ఉదయం ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి, స్వగ్రామం అంకాపూర్ లో,ఆర్మూర్ సిద్ధుల గుట్ట ఆలయంలో కుటుంబ సమేతంగా రామాలయం లో పూజలో పాల్గొన్నారు రాముని పదాలు పల్లకి సేవ లో పాల్గొన్నారు.ఆర్మూర్ మామిడి పల్లి లో రాముని విగ్రహానికి అభిషేకం కార్యక్రమంలో పాల్గొన్నారు అనంతరం ఇస్సపల్లి, అలుర్,వన్నెల,సిద్దపుర్, వెల్మాల్, బోర్గం ఆలయాలలో ఎమ్మెల్యేరాకేష్ రెడ్డి, పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అయోధ్య కళ 500ఏళ్ల నాటిది అని ప్రతి హిందువు గర్వించదగ్గ సంధర్బం అని దేశం,ప్రపంచ వ్యాప్తంగా పండుగ వాతావరణం ఉంది ఆని రాముడు అంటే గుణంలో ఆదర్శం అని ప్రతి ఒక్కరూ రాముడిని ఆదర్శంగా తీసుకోవాలని ఇంతటి మహెూత్చర కార్యక్రమం చేపట్టినా మోది చరిత్రలో నిలిచిపోతారు అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్మూర్ అసెంబ్లి కన్వీనర్ పలేపు రాజు, అలుర్ మండల అధ్యక్షుడు గిరీష్,తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీబాల రాముని ప్రాణ ప్రతిష్ట వేడుకలు

**చింతపల్లి, జనవరి 22 (నినాదం న్యూస్)**
అయోధ్యలో శ్రీ బాల రాముని ప్రాణ ప్రతిష్ట జరుగుతున్న సందర్భంగా మండల కేంద్రంలోని శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయ కమిటీ ఆధ్వర్యంలో శ్రీ సీతారామచంద్ర స్వామి విగ్రహాలకు సోమవారం అత్యంత ఘనంగా అభిషేక వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని శ్రీ షిరిడి సాయిబాబా ఆలయంలోని శ్రీ సీతారామచంద్రుల విగ్రహాలు, శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయంలోని సీతారామచంద్ర విగ్రహాలను గ్రామ పురవీధులలో మేళ తాళాలతో , భక్తి గేయాలు గానం చేస్తూ ఘనంగా ఊరేగింపు నిర్వహించారు. అనంతరం శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో శ్రీ సీతారామచంద్రుల విగ్రహాలకు అశేష భక్త జనసందహం మధ్య ఘనంగా అభిషేక వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా మరోవైపు అయోధ్యలో జరుగుతున్న శ్రీ బాల రాముని ప్రాణ ప్రతిష్ట కార్యక్రమాన్ని ప్రొజెక్టర్ ద్వారా భక్తులు ఎంతో భక్తి శ్రద్ధలతో తిలకించారు. అంతకుముందు ఆలయంలోని శ్రీ రాజేశ్వర స్వామిని వివిధ రకాల పూలతో ఎంతో సుందరంగా అలంకరించారు. అనంతరం అన్నదాత వైష్ణవ మనోహర్ ,యశోద దంపతులు, ప్రొజెక్టర్ సహకారాన్ని అందించిన ఎర్ర వెంకటయ్య ,సుశీల దంపతులు, షామియానా దాత బీనమోని వెంకటయ్య, లింగమ్మ దంపతులను ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. శ్రీ సీతారామ చంద్రుల అభిషేక కార్యక్రమాన్ని పురోహితులు ఆదిత్య సత్తయ్య శర్మ, మహేందర్ శర్మ, భాస్కర శర్మ ,ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచు ముచ్చర్ల యాదగిరి,



ఎంపీటీసీలు ఎల్లంకి వరలక్ష్మి అశోక్, నల్లవెల్లి సదానందం, ఆలయ కమిటీ చైర్మన్ కొమిరిశెట్టి వెంకటయ్య, షిరిడి సాయిబాబా ఆలయ కమిటీ కోశాధికారి ఊరే కృష్ణయ్య,, కమిటీ సభ్యుడు కుంభం పుల్లారెడ్డి, బజరంగ్దళ్ మండల అధ్యక్షుడు సోమరాజు ప్రదీప్, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు గోవింద రవి, గోవింద్ ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

## మండలంలో ప్రత్యేక పూజలు

**మునగాల, జనవరి 22 (నినాదం న్యూస్)**



అయోధ్యలో సోమవారం బాల రాముడి ప్రాణ ప్రతిష్ఠ సందర్భంగా మునగాల మండల కేంద్రం,మండల పరిధి లోని రామాలయాలు, హనుమాన్ దేవాలయాల్లో ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు.ఈ సందర్భంగా మామిడి తోరణాలు, వివిధ రకాల పూలతో ఆలయాలను అందంగా తీర్చిదిద్దారు.మండల కేంద్రంలోని శ్రీ కోదండ రామాలయం లో ఉదయం 5గంటలకు మంగళ తోరణాలు, మూల విగ్రహములకు అభిషేకం, అలంకరణ, స్వామి వారి దర్శనం, శ్రీ రామ నామ సంకీర్తన,ఉత్సవ విగ్రహాలకి అలంకరణ, 12.30 కి కళ్యాణం అనంతరం తీర్థ ప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు.శ్రీ రామలింగేశ్వర హనుమాన్ దేవాలయంలో ఉదయం 6గంటల నుండి అభిషేకం, అలంకరణ సామూహిక హనుమాన్ చాలీసా పారాయణంతో పాటు ఆలయ నూతన కమిటీ ప్రమాణ స్వీకార కార్యక్రమాన్ని నిర్వహించి హరే రామ నమ సంకీర్తన తీర్థ ప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించి అనంతరం గ్రామస్తులు, భక్తులు, వివిధ దేవాలయాల కమిటీ సభ్యులు,యువకులతో సాయంత్రం వేళల్లో మునగాల పురవీధులలో స్వామి వారి శోభాయాత్ర నిర్వహించారు.

# అలియాబాద్‌లో రామ మందిర ప్రతిష్టాపన ఉత్సవాలు

- గ్రామానికి చేరుకున్న టిటిడి లడ్డు..

**పరకాల, జనవరి 22 (నినాదం న్యూస్)**
అయోధ్య రామ మందిర ప్రతిష్టాపనకు తిరుమల తిరుపతి దేవస్థాన ప్రసాదం లడ్డులను పంపిణీ చేసింది. అయోధ్య రామాలయంతో పాటు పరకాల మండలం అలియాబాద్ గ్రామానికి కూడా టిటిడి లడ్డు ప్రసాదం రావడం విశేషం. అలియాబాద్ కు ఎంత విశిష్టత ఉందో భక్తులు చర్చించుకోవడం విశేషం. పరకాల మండలం అలియాబాద్ గ్రామ సర్పంచ్ శాతరాశి రమాదేవి ఆధ్వర్యంలో రైల్వే కాంట్రాక్టర్ జంగిలి సుధా రత్నాకర్ అయోధ్య రామ మందిరం ప్రతిష్టాపన కార్యక్రమం పండుగ వాతావరణంలో సోమవారం రోజు నిర్వహించారు. మన దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీం కోర్టు తీర్పుతో 500 సంవత్సరాల నిరీక్షణ, వందలాది కర సేవకుల ప్రాణ త్యాగ ఫలితంగా మన హిందు బంధువుల చిరకాల కోరిక



నిజమవుతున్న రోజు రామ జన్మభూమిలో రామాలయ నిర్మాణం, ప్రాణ ప్రతిష్టాపన సోమవారం రోజున ఊరూరా ప్రతి గృహం నందు దీపావళి పండగలా అంగరంగ వైభవంగా జరుపుకోవాలని మన ప్రియతమ ప్రధాని నరేంద్ర మోదీ పిలుపున్నిచ్చిన నేపథ్యంలో మన హిందు సంప్రదాయలకు అనుగుణంగా అలియాబాద్ (శ్రీకృష్ణపురం)లో గ్రామ పెద్దలు ఉదయం 9 గంటలకు గ్రామంలో శ్రీ సీతారామచంద్ర మూర్తికి అభిషేకం అనంతరం శ్రీసీతారాముల ఉత్సవ విగ్రహాలతో శోభాయత్ర మేళ తాళాలతో అంగరంగ వైభవంగా నిర్వహించారు. గ్రామ ప్రజలు శ్రీ అయోధ్య రామచంద్రస్వామి విగ్ర ప్రతిష్టాపన చూసేందుకు ఎల్ఈడీ లను అమర్చి గ్రామ ప్రజలందరూ పండుగ వాతావరణంలో ప్రతిష్ట కార్యక్రమాన్ని వీక్షించారు. భక్తులందరికీ మహా అన్నదాన ప్రసాదాన్ని రైల్వే కాంట్రాక్టర్ జంగిలి సుధా రత్నాకర్ నిర్వహించారు. తిరుమల తిరుపతి దేవస్థానం లడ్డూలను జంగలి సంధ్య కమల్ భక్తులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సనత్ కుమార్ పటేల్, జంగే రాజేందర్ ,కమలాకర్ రావు, శ్రీనివాసరావు, కొమ్మిడి మహేందర్ రెడ్డి, ద్యక బాబురావు, భక్తులు ,తదితరులు పాల్గొన్నారు.

## అంతా రామమయం

- 500 ఏళ్ల హిందువుల కల నెరవేరింది



**నిజామాబాద్ ప్రతినిధి, జనవరి 22 (నినాదం న్యూస్)**
ఇందూర్ నగరంలోని ఖిల్లా రామాలయంలో పూజలో పాల్గొన్న అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ 500 ఏళ్ల నాటి హిందువుల కల నెరవేరిందన్నారు.సోమవారం అయోధ్య రామ మందిర ప్రాణప్రతిష్ట కార్యక్రమంలో భాగంగా నగర ఖిల్లా రామాలయంలో పూజలు నిర్వహించామని భారతీయుల 500 సంవత్సరముల నాటి కల నెరవేరిందని దానికి ముఖ్య కారణం ప్రధానమంత్రి మోడీ అని అన్నారు. ఇకపై రానున్నది రామ రాజ్యం అని ప్రపంచ దేశాలలో భారత దేశం ఖ్యాతి వ్యాపించిందని అన్నారు. ప్రపంచ దేశాలలో ఆధ్యాత్మిక పరిమళాలు విరాజిల్లనున్నాయని అన్నారు. ప్రపంచం ఇప్పుడు భారత దేశం వైపు చూస్తుందని అన్నారు.ఈ సందర్భంగా అయోధ్య కరసేవలో పాల్గొన్న భక్తులను సన్మానించారు.ఈ కార్యక్రమంలో నగర కార్పొరేటర్లు,బిజెపి కార్యకర్తలు నాయకులు , ప్రజలు పాల్గొన్నారు.

## నూతన మున్సిపల్ కార్యాలయంలో పురసేవలు ప్రారంభం



**పరకాల, జనవరి 22 (నినాదం న్యూస్)**
పరకాల పట్టణ కేంద్రంలోని జర్నలిస్టుల కాలనీ పక్కన ఏర్పాటుచేసిన నూతన మున్సిపల్ కార్యాలయంలో సోమవారం మున్సిపల్ చైర్ పర్సన్ అనిత రామకృష్ణ పుర సేవలు ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మున్సిపల్ చైర్ పర్సన్ సోదా అనిత రామకృష్ణ గ మాట్లాడుతూ పరకాల పట్టణం లో వేల్లంపల్లి రోడ్డులో నూతన మున్సిపల్ కార్యాలయం ఈరోజు నుండి పురసేవలు పొందగలరు అని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శేషు మున్సిపల్ వైస్ చైర్మన్ రేగూరి విజయపాల్ రెడ్డి , , కౌన్సిలర్స్ ఒంటెరు చిన్న సారయ్య, గొర్రె స్రవంతి రాజు, దామెర మొగిలి, నల్లెల్ల జ్యోతి అనిల్, పసుల లావణ్య రమేష్, బండి రాణి సదానంద%శీ% గౌడ్, శనిగరపు రజిని నవీన్, మార్క ఉమా రఘుపతి గౌడ్, చందుపట్ల సుజాత సాయి తిరుపతి రెడ్డి, ఏకు రాజు, కో ఆప్షన్ మెంబర్ ఎండి. షబ్బీర్ ఆలీ, మున్సిపల్ స్టాప్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## 2022 ఎంబీబీఎస్ ఫస్ట్ ఈయర్ ఫలితాలు విడుదల

- 95.83 శాతం ఉత్తీర్ణత సాధించిన నిజామాబాద్ వైద్య కళాశాల విద్యార్థులు

**నిజామాబాద్ ప్రతినిధి, జనవరి 22 (నినాదం న్యూస్)**
నిజామాబాద్ ప్రభుత్వ వైద్య కళాశాల విద్యార్థులు సోమవారం ప్రకటించిన ఎంబీబీఎస్ 2022 మొదటి సంవత్సరం ఫలితాల్లో 95.83 శాతం ఉత్తీర్ణత సాధించారని కళాశాల ప్రిన్సిపాల్ ప్రొ.డా.ఇందిరా తెలిపారు. కాళోజి నారాయణరావు హెల్త్ యూనివర్సిటీ వారు ప్రకటించిన ఫలితాల్లో నిజామాబాద్ ప్రభుత్వ వైద్య కళాశాలకు చెందిన 120 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కాగా ఐదుగురికి డిస్టింక్షన్ లో పాస్ అయ్యారని, 65 మంది ఫస్ట్ క్లాస్ లో, 45 మంది మాత్రం పాస్ అయ్యారు. 120 మందికి గాను 115 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారని ప్రిన్సిపాల్ తెలిపారు. డిస్టింక్షన్ సాధించిన మొదటి సంవత్సరం విద్యార్థులు అర్ధాక, ప్రవళిక, సుచరిత, మధిహా, దీపికలను ప్రిన్సిపాల్ ప్రొ.డా.ఇందిరా అభినందించారు.

## కోదాడ పట్టణం అంతా రామమయం

- జైశ్రీరామ్ అంటూ నినాదంతో మార్మోగిన కోదాడ పట్టణం
- శివాజీ నగర్ లో ప్రసాదాలు పంపిణీ



**కోదాడ, జనవరి 22 (నినాదం న్యూస్)**
అయోధ్యలో శ్రీరాముని విగ్రహ ప్రతిష్ట సందర్భంగా కోదాడ పట్టణం అంతా రామమయంతో జైశ్రీరామ్, జై, జై శ్రీరామ్ అంటూ భక్తుల నినాదాలతో మార్మోగింది.పట్టణంలోని 24 వ వార్డు శివాజీ నగర్ లో మాజీఎంపీటీసీ.అంబడికర్ర.శ్రీనివాసరావునివాసం వద్ద సీతా, సమేత శ్రీరామచంద్రుని చిత్రపటాలకు ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు.అనంతరం భక్తులకుఅన్నదాన ఏర్పాటు చేసిన అన్న ప్రసాద కార్యక్రమాన్ని ముఖ్య అతిథులుగా పాల్గొన్న మాజీ డిసిసిబి చైర్మన్ ముత్తవరపు. పాండురంగారావు, సామినేని ప్రమీల, రమేష్, కందర బోయిన.వీరస్వామి, వేలాద్రి, నూనె. సులోచన, కనగాల.నారాయణ, బొలిశెట్టి. కృష్ణయ్య, అక్కిరాజు. యశ్వంత్, విశ్వహిందూ పరిషత్ కార్యకర్తలు బసవోజు.విజయ్, రచ్చ. సతీష్, ఉదయ్, యాద. నవీన్, అంబడికర్ర. వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# కష్టజీవుల రాజ్యాన్ని నిర్మించిన మహానేత లెనిన్...

- సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మేదరమెట్ల వెంకటేశ్వరరావు




**కోదాడ, జనవరి 22 (నినాదం న్యూస్)**
కష్టజీవుల రాజ్యాన్ని నిర్మించిన మహానేత లెనిన్ అని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మేదరమెట్ల వెంకటేశ్వరావు అన్నారు. స్థానిక కోదాడ పట్టణ సిపిఎం కార్యాలయంలో ప్రపంచ కార్మికోద్యమ నేత శత వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కమ్యూనిస్టు పార్టీ నిర్మాణం చేయడంలో తన వంతు కృషి చాలా ఉందనిట్రేడ్ యూనియన్ లు ఉండాలని చెప్పి తద్వారా పార్టీని ఎలా నిర్మించుకోవాలో అనేక సూచనలు చేశారని అన్నారు. మహిళల హక్కుల కోసం సంఘాలు పెట్టాలని లెనిన్ మొట్టమొదట ప్రతిపాదన పెట్టాడని అన్నారు. బలమైన కమ్యూనిస్టు పార్టీని ఎలా నిర్మించాలో తన పుస్తకాల ద్వారా వివరించారని గుర్తు చేశారు. లెనిన్ స్ఫూర్తితో నేడు దేశంలో రాష్ట్రంలో పాలక పార్టీలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక వేతనాలకు వ్యతిరేకంగా బలమైన కమ్యూనిస్టు పార్టీని నిర్మాణం చేసుకొని పోరాడాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిస్తున్న జిల్లా అధ్యక్షులు ము లకలపల్లి రాములు,సిపిఎం కోదాడ పట్టణ కార్యదర్శి ఎం ముత్యాలు ,జిల్లా కమిటీ సభ్యులు దేవర వెంకటరెడ్డి ,బెల్లంకొండ సత్యనారాయణ, షేక్ సైదా ,చిలుకూరు, అనంతగిరి, కోదాడ రూరల్, సిపిఎం మండల కార్యదర్శులు నాగటి రాములు, రాపోలు సూర్యనారాయణ, అలసగాని బ్రహ్మయ్య, బి స్వరాజ్యం, వై వీరాంజనేయులు ,ఎస్ జానయ్య, రామకృష్ణారెడ్డి ,వినోద్, కాటయ్య షేక్ కబీర్దాస్ పాల్గొన్నారు.

## అంగరంగ వైభోవంగా ఖిల్లా రాములోరి కళ్యాణం



**నిజామాబాద్ ప్రతినిధి, జనవరి 22 (నినాదం న్యూస్)**
ప్రపంచం అంత ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న అయోధ్య రామమందిర ప్రాణ ప్రతిష్ట సందర్భంగా లిఇందూర్ అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ ఆలయా కమిటి ఆధ్వర్యంలో ఖిల్లా శ్రీ రఘునాథ ఆలయంలో సీత, రాములోరికి అభిషేకం, అర్చన, హెూమం జరిపించి అనంతరం కన్నుల పండుగగా సీత -రాముల కళ్యాణం ఘనంగా జరిపించారు అనంతరం అయోధ్యలో జరుగుతున్నా ప్రాణహిత విగ్రహ ప్రతిష్ట కార్యక్రమాన్ని లైవ్ లో భక్తులతో కలిసి విక్షించడం జరిగింది, అనంతరం వారు మాట్లాడుతూ ఈ రోజు ప్రపంచం అంత రామ నామ జపం చేస్తుందని హిందూ బంధువులు అందరు మన దేశమే కాకుండా ప్రపంచ దేశాలు అన్ని ఎప్పుడెప్పుడ అని ఎదురుచూస్తున్నా 500 ఏళ్లనాటి హిందువుల కల నేటితో సాకారం అయిందని, రాబోయే రోజుల్లో కని వినని రీతిలో ప్రపంచంలోనే మహా పుణ్యక్షేత్రం కాబోతుందని, సమస్త మానవాళికి రాముని జీవితం ఆదర్శం అని,ఆ మహా పుణ్య కార్యాన్ని మనం చూడటం మన పూర్వ జన్మ సుకృతం అని, ఎంతో పుణ్యం చేసుకుంటేనే మనకు ఈ అవకాశం లభించిందని,అయోధ్య రాములోరి కోసం ఎంతో మంది ప్రాణత్యాగాల ఫలితం నేడు ఫలించింది అని, వారి ఆత్మలకు నేటితో శాంతి చేకూరిందని,ఈ సందర్భంగా ఇందూరు నుండి అప్పటి కర సేవలో పాల్గొన్న కొందరిని అర్ ఎస్ ఎస్ ఇందూర్ విభాగ్ ప్రచారక్ శివాఖర్ జీ తో కలిసి సన్మానించడం జరిగింది ఈ కార్యక్రమంలొ బిజెపి జిల్లా నాయకులు, మండల అధ్యక్షులు, కార్యకర్తలు, ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ సైనిక ఉద్యోగుల సంక్షేమానికి పాటుపడుతాం




**నిజామాబాద్ ప్రతినిధి, జనవరి 22 (నినాదం న్యూస్)**
మాజి సైనిక ఉద్యోగుల సంక్షేమానికి పాటుపడుతామని సుబేదార్ ఎ.ఎస్.రావు అన్నారు. సోమవారం నిజామాబాద్ జిల్లా కేంద్రంలో జిల్లా సైనిక వెల్ఫేర్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో మాజి సైనికులతో సమావేశం నిర్వహించారు. మాజి సైనికుల సమస్యలు, వారికి రిటైర్ అయిన తర్వాత వారికి రావాల్సిన సదుపాయాలు గురించి అడిగి తెలుసుకున్నారు. మద్రాస్ రేంజిమెంట్ పరిధిలో పని చేసిన మాజీ సైనికోద్యుగుల సంక్షేమానికి పాటుపడుతామన్నారు. వారికి ప్రభుత్వం ద్వారా రావాల్సిన సకల సౌకర్యాలతో పాటు పెన్షన్లు, వైద్య సేవలకు తాము కట్టుబడి ఉన్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉద్యోగులు ప్రధాన్, జైసాగర్, గంగా శేఖర్ తదితరులున్నారు.

# భీంపల్లి గ్రామంలో రాములోరి ఊరేగింపు



**వరంగల్ జిల్లా ప్రతినిధి, జనవరి 22 (నినాదం న్యూస్)**
అయోధ్య రాములోరి ప్రాణ ప్రతిష్ట సందర్భంగా హనుమకొండ జిల్లా కమలాపూర్ మండలంలోని భీంపల్లి గ్రామంలో రాములోరిని ఊరేగించారు. ప్రాణ ప్రతిష్ట మహెూత్సవం గ్రామ సర్పంచ్ జీవ్యాజీ పద్మ కుమారస్వామి ఆధ్వర్యంలో గ్రామ ప్రజలు, మహిళలు, భక్తులు కోలాటంతో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నలుగురి శ్రీను, కోశాలు చంద్రం, భూపతి రాజు, భూపతి ప్రవీణ్, కొల్లూరి రమేష్, రామ్, హరి అధ్యక్షులు గుండారపు లింగయ్య, కొత్తపెల్లి సారంగం, సముద్రాల మొగిలి, అర్చకులు హరీష్ తదితరులు పాల్గొన్నారు.

## బాధితులకు న్యాయం చేయాలి

- జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పి కిరణ్ ఖరే



**కాటారం, జనవరి 22 (నినాదం న్యూస్)**
సమస్యల పరిష్కారం కోసం పోలీసు స్టేషన్‌కు వచ్చే బాధితులకు న్యాయం జరిగేలా సమర్ధవంతంగా పనిచేయాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే ఆదేశించారు. సోమ వారం ప్రజాదివాస్ కార్యక్రమంలో భాగంగా జిల్లా పోలీసు కార్యాలయంలో వివిధ మండలాల నుంచి వచ్చిన 12 మంది బాధితుల నుంచి ఎస్పి పిర్యాదులు స్వీకరించారు. అనంతరం సంబంధిత పోలీసు అధికారులతో ఫోన్‌లో మాట్లాడారు. బాధితుల సమస్యలపై విచారణ జరిపి, తగు చర్యలు తీసుకోని, నివేదికను అందజేయాలని ఆదేశించారు. ప్రజలు పోలీసులకు శాంతిభద్రతలను కాపాడడంలో సహకరించాలని ఎస్పి కిరణ్ ఖరే కోరారు.

## పరకాలలో అంతా రామజపం

- పల్లెల్లో పట్టణాలలో పట్టాభిషేక ఘట్టాలు...

**పరకాల, జనవరి 22 (నినాదం న్యూస్)**
పరకాల పట్టణ కేంద్రంలో ఎక్కడ చూసినా రామ నామ జపంతో పరకాల ప్రాంతమంతా అయోధ్య శ్రీ రాముని ప్రతిష్టాపన కార్యక్రమాన్ని కనుల విందుగా వీధి వీధిన అంగరంగ వైభవంగా జరుపుకున్నారు. వీధివీధిలో శ్రీ సీతారామ పట్టాభిషేక కార్యక్రమాలు నిర్వహించుకుంటూ శోభ యాత్ర, మహా అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. చెన్నకేశవ స్వామి ఆలయంలో డాక్టర్ సంతోష్ కుమార్ ఆధ్వర్యంలో శ్రీరాముని పట్టాభిషేకం శోభ యాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ సిరంగి సంతోష్ కుమార్ మాట్లాడుతూ 500 సంవత్సరాల నుండి హిందూ బంధువులందరూ రామ మందిర నిర్మాణానికి ఎన్నో ఏళ్లుగా శ్రమించి రామ మందిర నిర్మానికి కృషి చేసి 500 సంవత్సరాల తర్వాత



ఇప్పుడు రామ్ లాల విగ్రహ ప్రతిష్టాపన చూడడం మనం చేసుకున్న పూర్వజన్మ సుకృతమని అన్నారు. శ్రీరామచంద్రుని పట్టాభిషేక సమయంలో అయోధ్య రాజ్యంలో నివసించిన ప్రజలందరూ ఎలాంటి అనుభూతిని పొందారో ఇప్పుడు పట్టాభిషేక సమయంలో భారతీయులందరూ అలాంటి అనుభూతిని పొందారని మనందరం ఎంతో పుణ్యం చేసుకునమని అన్నారు.

## గొల్ల, కురుమలు అన్ని రంగాల్లో ముందుండాలి



**కేసముద్రం, జనవరి 22 (నినాదం న్యూస్)**
గొల్ల, కురుమల హక్కుల సాధనకై గొర్రెల మేకల పెంపకం దారుల సంఘం ఎప్పుడూ కృషి చేస్తుందని రామకృష్ణ యాదవ్అన్నారు. నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ లో భాగంగా గొల్ల కురుమలు అన్ని రంగాలలో ముందుండాలని అనడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల పశువైద్యాధికారి డాక్టర్ విజయ్, జిఎంపిఎస్ మండల ప్రధాన కార్యదర్శి తండా మహేష్, గౌరవ సలహాదారు మధుకర్, వార్డు సభ్యులు నర్సింగం వెంకటేశ్వర్లు, తండా రాము తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.

## కుంకుమేశ్వర ఆలయంలో ప్రత్యేక పూజలు ఎమ్మెల్యే రేవూరి

**పరకాల, జనవరి 22 (నినాదం న్యూస్)**
అయోధ్య రామాలయంలో శ్రీరామ విగ్రహ ప్రాణ ప్రతిష్ట సందర్భంగా పరకాల పట్టణంలోని శ్రీ కుంకుమేశ్వర ఆలయంలో ఆలయ కమిటీ ఆధ్వర్యంలో సోమవారం వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు.వేద పండితులు ఎమ్మెల్యేకి ఘన స్వాగతం పలికి వారిచే వేదమంత్రోత్సవాల మధ్య ఘనంగా ఉత్సవాల నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే రేవూరి



ప్రకాశ్ రెడ్డి మాట్లాడుతూ శ్రీరాముడు ప్రతి ఒక్కరికి ఆదర్శమూర్తి అని తండ్రి మాటను జవదాటని తనయుడిగా, సోదరులను అభిమానించిన అన్నగా, భార్య దూరమైన నిరంతరం అమె కోసం పరితపించే భర్తగా, ప్రజల సంక్షేమం కోసమే వారి మాటకు విలువిచ్చిన రాజుగా ఎక్కడా ధర్మం తప్పకుండా మనిషి అనేవాడు ఇలా జీవించాలని చూపించినవాడు శ్రీరాముడని అన్నారు.శ్రీరాముని అడుగుజాడలలో నడిచే ప్రతి ఒక్కరు సమాజంలో ఆదర్శమూర్తులుగా గొప్ప పేరు తెచ్చుకుంటారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కట్కూరి దేవేందర్ రెడ్డి పట్టణ అధ్యక్షులు కొయ్యడ శ్రీను మరియు కాంగ్రెస్ సీనియర్ నాయకులు కార్యకర్తలు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# అనుమతి లేని అల్ఫోర్స్ జూనియర్ కళాశాలపై చర్యలు తీసుకోవాలి

- ప్రజావాణిలో కలెక్టర్‌కు పిర్యాదు చేసిన విద్యార్థి సంఘాలు

**నిజామాబాద్ ప్రతినిధి, జనవరి 22 (నినాదం న్యూస్)**
ఆల్ ఫోర్స్ జూనియర్ కళాశాల కు నిజామాబాద్ లో అనుమతులు లేవనీ, నిర్మాణ దశలో ఉన్నటువంటి కమర్షియల్ బిల్డింగ్ లో విద్యార్థులను, వారి తల్లిదండ్రులను మోసం చేస్తున్న ఆల్ ఫోర్స్ కళాశాల యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని నిజామాబాద్ ముబారక్ నగర్, వినాయక్ నగర్ లో కమర్షియల్ భవనాలను చూపిస్తూ అదే ఆల్ ఫోర్స్ జూనియర్ కళాశాల తప్పుడు ప్రచారం చేస్తూ రోడ్డుకు ఇరువైపులా పెద్ద పెద్ద తప్పుడు ర్యాంకుల ఓడింగులు, ప్లెక్సీలు ఏర్పాటు చేసి ఎలాంటి అనుమతులు లేకుండా ఆల్ఫోర్స్ జూనియర్ కళాశాలకు అనుమతులు ఉన్నాయని చెప్పి అబద్ధపు ప్రచారాలు చేస్తున్నటువంటి అల్ఫోర్స్ మేనేజ్మెంట్ పైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హన్మంతు కు వినతి పత్రం అందజేశారు. కలెక్టర్ స్పందించి అడ్మిషన్లు జరగకుండా చూడాలని దాంతోపాటు విద్యార్థులు తల్లిదండ్రులు మోసం చేస్తున్నటువంటి విద్యాసంస్థల పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. వెంటనే చర్యలు తీసుకోకపోతే రేపటినుండి జిల్లా వ్యాప్తంగా విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో అందులో నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఎఫ్ ఐ జిల్లా కార్యదర్శి అనిల్, టీ వీ యు వీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ లాల్ సింగ్, ఏ ఐ ఎస్ ఎఫ్ జిల్లా అధ్యక్షురాలు అంజలి, ఏ ఐ ఎస్ ఎఫ్ నిజామాబాద్ జిల్లా కార్యదర్శి రఘురాం, జి వి ఎస్ జిల్లా అధ్యక్షులు జైత్రాం రాథోడ్, టి ఎస్ ఎఫ్ నాయకుడు మహేష్ రెడ్డి ఎస్ఎఫ్ఐ నగర కార్యదర్శి మహేష్ ,సహకార దర్శి సందీప్ పాల్గొన్నారు.




# అల్ఫోర్స్‌లో ఘనంగా అయోధ్య రామునికి స్వాగతం



**కరీంనగర్, జనవరి 22 (నినాదం న్యూస్)**
శ్రీరాముడు ధర్మానికి మార్గదర్శకుడని ధర్మ రక్షణకై పాటుపడిన గొప్ప దేవుడని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డా వి. నరేందర్ రెడ్డి స్థానిక వావిలాల పల్లిలోలని అల్ఫోర్స్ స్కూల్ ఆఫ్ జెన్నెక్ట్స్ కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఇ-టెక్నో పాఠశాలలో వేడుకగా ఆధ్యాత్మిక శోభ వెల్లివిరిసే విధంగా ఏర్పాటు చేసినటువంటి శ్రీరామ ప్రతిష్ఠాప మహోత్సవ కార్యక్రమ ప్రత్యేక్ష వీక్షణ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరై మాట్లాడారు. ప్రారంభానికి ముందు వారు శ్రీరామునికి పూజా కార్యక్రమాలు నిర్వహించి వారి యొక్క గొప్పతనాన్ని విద్యార్థులకు వర్ణించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, రామ నామాన్ని జపించిన వారు పావిముక్తులవుతారని కష్టాల బారిన పడకుండా ఉంటారని చెప్పారు. తల్లిదండ్రుల పట్ల విదేయత కలిగి ఉండటమే కాకుండా సోదరుల పట్ల సోదర భావాన్ని పిల్లల పట్ల అమితమైన ప్రేమను కలిగి ఉండాలని సూచించారు. రాముడు సకల గుణాలు కల్గినవాడని అందరి వ్యక్తులలో ప్రథమ స్థానంలో ఉంటాడని అందుకే అతడిని పురుషోత్తముడిగా కొలుస్తారని చెప్పారు. నేడు రాముని జన్మస్థలమైన అయోధ్యలో చాలా దేదివ్యమానంగా ఆలయ పరిశరాలతో పాటు నగరంతయూ విద్యుత్ కాంతులతో అలంకరించి ఘనంగా స్వాగతించడం జరిగినదని చెప్పారు. ఎన్నో సం ల తర్వాత సుమారు 90 స ల తర్వాత భవ్యమైన రామ మందిరాన్ని నిర్మించుకోగలిగామని తెలుపుతూ అయోధ్య రానున్న రోజుల్లో గొప్ప ఆధ్యాత్మిక కేంద్రంగా మారడమే కాకుండా ప్రజల్లో ప్రేమా ఆప్యాత పట్ల అవగాహన పెంపొందించడం పట్ల చాలా కీలకంగా ఉంటారని చెప్పారు. ఇక నుండి రాముని జన్మ స్థలంలో పలు ఆధ్యాత్మిక కార్యక్రమాలను అధిక సంఖ్యలో నిర్వమించడం జరుగుతుందని రామాయణాన్ని సమగ్రంగా పఠించడం ఉంటుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాలల కళాశాలల ప్రిన్సిపాల్స్, ఉపాధ్యాయులు, అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆకట్టుకుంటున్న బాల రాముడి ముగ్గు




**జగిత్యాల, జనవరి 22 (నినాదం న్యూస్)**
జగిత్యాల పట్టణంలోని కృష్ణా నగర్ కు చెందిన పిప్పరి అమూల్య వేసిన బాల రాముడి ముగ్గు కాలనీ ప్రజలను విశేషంగా ఆకట్టుకుంటుంది. సోమవారం అయోధ్యలో శ్రీరాముడి విగ్ర ప్రాణ ప్రతిష్ట సందర్భంగా బీటెక్ మూడో సంవత్సరం చదువుతున్న అమూల్య ఏకాగ్రతతో బాల రాముడి ముగ్గును అందంగా, ఆకర్షణీయంగా వేసింది. దీనితో బాల రాముడి ముగ్గు వేసిన అమూల్య ను కాలనీ ప్రజలను అభినందిస్తున్నారు. భక్తి భావంతో వేసిన బాల రాముడి ముగ్గు కాలనీ ప్రజలను ఆకట్టుకుంటుండగా అమూల్య తల్లిదండ్రులు మాత్రం ఎంతో మురిసిపోతున్నారు.


## లక్ష్మినగర్‌లో బాల రాముడికి ఘన స్వాగతం



**కరీంనగర్, జనవరి 22 (నినాదం న్యూస్)**
సోమవారం రోజున లక్ష్మినగర్‌లో ఓ ప్రైవేట్ వేడుక మందిరం లో స్థానిక అభయాంజనేయ స్వామి దేవాలయం వారు,అయేధ్య బాల రాముడి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం విక్షినిచ్చేందుకు స్థానిక కార్పొరేటర్ లెక్కల స్వప్న వేణుగోపాల్ ఆధ్వర్యంలో ప్రజల కొరకు ఒక భారీ ఎల్ఈడి స్క్రీన్ ఏర్పాటు చేశారు. కార్పొరేటర్ సీత రాముడి కి ప్రత్యేక పూజలు చేసి కార్యక్రమం ఆరంభించారు. వేడుక మందిరం మొత్తం జై శ్రీరామ్ నినాదం తో మార్మరోగింది ప్రజలు భారీ సంఖ్యలో హాజరై సీత రాముడి ని దర్శించుకొని తీర్థం, ప్రసాద తీసుకొన్నారు. తరువాత భోజనం ఏర్పాటు చేశారు. అందరూ భక్తులు భోజనం చేశారు. భారీ సంఖ్యలో హాజరై ఈ కార్యక్రమం విజవంతం చేసిన భక్తుల కు కార్పొరేటర్ స్వప్న వేణుగోపాల్ ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమం లో దేవాలయం అధ్యక్షులు ఆడెపు కమలాకర్,వార్డ్ పెద్దలు, మహిళలు పాల్గొన్నారు.

## రుక్మాపూర్‌లో పల్లె దవాఖాను ప్రారంభించిన ఎమ్మెల్యే సత్యం...


**చొప్పదండి, జనవరి 22 (నినాదం న్యూస్)**



చొప్పదండి మండలంలోని రుక్మాపూర్ గ్రామంలో (ఎన్.హెచ్.ఎం) 20లక్షల రూపాయల నిధులతో పల్లె దవాఖానని స్థానిక సర్పంచ్ చిలుక లింగయ్య , గ్రామపంచాయతీ పాలకవర్గం మరియు గ్రామ ప్రజలతో కలిసి ప్రారంభించిన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం. ఈ సందర్భంగా వారు గ్రామ ప్రజలకు శుభాకాంక్షలు తెలుపుతూ ప్రాథమిక ఆరోగ్య వసతులు అందుబాటులోకి రావడంతో అందరూ వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అధ్యక్షులు చిలుక రవీందర్ , మున్సిపల్ చైర్మన్ గుర్రం నీరజ, మండల ప్రజా పరిషత్ ఉపాధ్యక్షులు మునిగాల విజయలక్ష్మి ,పలు అధికారులు, నాయకులు పాల్గొనడం జరిగింది.

## కళ్యాణం కమనీయం...


- అంగరంగ వైభవంగా శ్రీరాముని కళ్యాణం
- పట్టు వస్త్రాలు అందించిన ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి దంపతులు



**జమ్మికుంట, జనవరి 22 (నినాదం న్యూస్)**
హుజురాబాద్ మునిసిపాలిటీ ఆధ్వర్యంలో సోమవారం అంబేద్కర్ చౌరస్తాలో శ్రీరాముని కళ్యాణం అంగరంగ వైభవంగా జరిగింది. అయోధ్యలో రాముని ప్రాణప్రతిష్ట సందర్భంగా హుజురాబాద్లో శ్రీరామ కళ్యాణం తో పాటు అయోధ్య శ్రీరామ విగ్రహ ప్రతిష్ట కార్యక్రమాన్ని ప్రత్యక్ష ప్రసారం చేశారు. వేద పండితులు, మంత్రోచ్ఛరణల మధ్య శ్రీరాముని కళ్యాణం జరిపించారు. ఈ కార్యక్రమానికి హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి, శాలిని రెడ్డి దంపతులు ముఖ్య అతిథిగా హాజరై శ్రీరాముని కళ్యాణానికి పట్టు వస్త్రాలు అందించారు. పండితులు శ్రీరాముని కళ్యాణ అట్టహాసాని పూర్తిచేసి శ్రీరాముని గొప్పతనాన్ని భక్తులకు వివరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి మాట్లాడుతూ శ్రీరామచంద్రుడు ప్రజలకు మార్గదర్శకుడని అన్నారు. రామాయణం ద్వారా ప్రజలకు ఎన్నో హితబోధలు చేశారని అన్నారు. మనిషి నడవడిక ఎలా ఉండాలో రామాయణ పారాయణం చేస్తే తెలుస్తుందని అన్నారు. శ్రీరాముని కృపాకటాక్షాలతో రాష్ట్ర ప్రజలంతా సుఖశాంతులతో ఆయురారోగ్యాలతో ఉండాలని ప్రార్థించారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు అందించారు. ఈ కార్యక్రమంలో చైర్ పర్సన్ గందె రాధిక శ్రీనివాస్, వైస్ చైర్మన్ నిర్మల శ్రీనివాస్, మున్సిపల్ కమిషనర్ సమ్మయ్య, ఎమ్మార్వో విజయ్ కుమార్ లతోపాటు %దీ=ా% పార్టీ నాయకులు బండ శ్రీనివాస్ బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి, కౌన్సిలర్లు ప్రతాప తిరుమల్ రెడ్డి, మొలుగు సృజన,పూర్ణచందర్, కేసిలావణ్య, నరసింహారెడ్డి, రమ గతపాటు టిఆర్ఎస్ నాయకులుతోపాటు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## గ్రామ గ్రామాన రామనామం

- కొండగట్టులో ప్రత్యేక పూజలు



**మల్యాల, జనవరి 22 (నినాదం న్యూస్)**
అయోధ్యలో బాలరాముని విగ్రహ ప్రాణప్రతిష్ట సందర్భాన్ని పురస్కరించుకొని ప్రముఖ పుణ్యక్షేత్రమైన కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి సన్నిధానంలోఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రాంగణంలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన వేదికపై సీతారామచంద్ర లక్ష్మణ ఆంజనేయ స్వామి ఉత్సవ మూర్తులకు పూజల నిర్వహించి వేద పారాయణం పటించారు. మల్యాల మండలంలోని గ్రామ గ్రామాన అయోధ్య రాముని ప్రాణ ప్రతిష్టను పురస్కరించుకొని ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. మండల కేంద్రంలోని మార్కండేయ ఆలయ ప్రాంగణంలో ఉన్న దుర్గాదేవి మండపంలో సీతారామ లక్ష్మణ ఆంజనేయస్వామి ఉత్సవ మూర్తులకు ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులకు అక్షతలు పంపిణీ చేశారు. స్థానిక మఠమాంజనేయ స్వామి సన్నిధానంలో మరియు శివాలయంలో శ్రీ స్వామివార్ల ఉత్సవమూర్తులకు ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నదానం ప్రసాదాన్ని భక్తులకు అందజేశారు. మల్యాల గ్రామ అర్చకులు ప్రణీత్ శర్మ మరియు ఇతర అర్చక బృందం ఆధ్వర్యంలో జరిగిన ఆయా కార్యక్రమాలలో మల్యాల ఎంపీపీ మిట్టపల్లి విమల, సర్పంచ్ మిట్టపల్లి సుదర్శన్,ఉప సర్పంచ్ పోతరాజు శ్రీనివాస్, మాజీ ఎంపీటీసీ సభ్యులు దూస వెంకన్న రామతీర్థ ట్రస్ట్ సభ్యులు ముదాం శ్రీనివాస్, బుధారపు శంకర్ దూస నాగభూషణం, బట్టు విజయానంద్, మండలంలో జరిగిన కార్యక్రమంలో నిర్వాహకులు ఒడ్నాల నారాయణ, నేరెళ్ల శ్రవణ్, బొట్ల ప్రసాద్, బోడ గోవర్ధన్ గుండేటి రవితేజ, సంతోష్, దొంతరవేణి శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## ఆలయాల్లో మార్మోగిన శ్రీరామ నామం...



**జమ్మికుంట, జనవరి 22 (నినాదం న్యూస్)**
అయోధ్యలో అత్యంత ప్రతిష్టాత్మకంగా బాల రాముని విగ్రహా ప్రాణ ప్రతిష్ట కార్యక్రమాన్ని పురస్కరించుకొని సోమవారం జమ్మికుంట పట్టణంలోని దేవాలయాల్లో శ్రీరామ నామాన్ని మారుమ్రోగించి భక్తులు అత్యంత భక్తి శ్రద్ధలతో భక్తిని చాటుకున్నారు. అయోధ్యలోని బలరాముని విగ్రహ ప్రతిష్ట సందర్భంగా, ఆబాది జమ్మికుంటలో శ్రీరామ పట్టాభిషేకం నిర్వహించారు. జమ్మికుంట పట్టణ పరిధిలోని, శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయంలో, శివాలయంలో, ఆబాది జమ్మికుంటలో శ్రీ రామలింగేశ్వర స్వామి దేవస్థానం, శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి దేవస్థానం ఆధ్వర్యంలో బస్టాండ్ దగ్గర హనుమన్ దేవాలయంలో శ్రీరామ పట్టాభిషేకాన్ని గ్రామ ప్రజలు ఎలుబాక ఫణి శర్మ, డింగిరి ప్రవీణాచార్యులు ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అయోధ్యలోని బాల రాముని ప్రాణ ప్రతిష్ట కార్యక్రమాన్ని భక్తులు వీక్షించడానికి భారీ ఎల్ఈడి స్క్రీన్ లను ఏర్పాటు అనంతరం భక్తులకు అన్నప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. జమ్మికుంట పట్టణంలోని పురవీధుల గుండా బారి శోభాయాత్ర ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు రావికంటి సదాశివుడు, ఆకుల రాజేందర్, కర్ణకొండ ఆంజనేయులు, పూదరి అనిల్, ఆకుల మహేందర్, కైలాసకోటి సమ్మయ్య,గణేష్, మద్దూరి హరిప్రసాద్, దీటి భీమన్న, ధర్మేందర్, రాజు, ముదాం తిరుపతి,పోడేటి అనిల్, రాజు భాయ్, పోతిరెడ్డి మొగిలి మరియు అనేక మంది భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## సీఈఐఆర్ అప్లికేషన్ ద్వారా పోయిన సెల్ అందజేత

**జగిత్యాల, జనవరి 22 (నినాదం న్యూస్)**
జగిత్యాల కేంద్రంలో గల ఓల్డ్ బస్టాండ్ సమీపంలో అర్చన అనే మహిళ తన మొబైల్ ను పోగొట్టుకోగా వెంటనే ఆ సమాచారాన్ని సి ఈ ఐ ఆర్ పోర్టల్ ద్వారా నమోదు చేసుకోగా ఆ మొబైల్ ను ట్రైస్ చేసి బాధితురాలికి ఐటీ కోర్ ఇన్స్పెక్టర్ రఫీక్ ఖాన్ అందచేశారు. ఈ సందర్భంగా ఇన్స్పెక్టర్ రఫీక్ ఖాన్ మాట్లాడుతూ..దొంగతననికి లేదా పోయిన మొబైల్ ని తిరిగి పొందడానికి అప్లికేషన్ ఎంతో దోహదపడుతుందనిఅన్నారు. పోయిన లేదా దొంగతనానికి గురైన మొబైల్ యెక్క వివరాలను పోర్టల్ లో నమోదు చేసినట్లయితే త్వరగా ట్రైస్ చేసి బాధితులకు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు.



# వీణవంక మెయిన్ రోడ్డు పనులు త్వరగా పూర్తి చేయాలి

- ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి

**జమ్మికుంట, జనవరి 22 (నినాదం న్యూస్)**
హుజురాబాద్ నియోజకవర్గం లోని వీణవంక పోలీస్ స్టేషన్ ముందుగల రోడ్డును త్వరగా పూర్తి చేస్తామని దీనితోపాటు సమ్మక్క సారలమ్మ జాతర సమీపిస్తన్న సమయంలో అన్ని ఏర్పాట్లు సకాలంలో పూర్తి చేస్తామని హుజురాబాద్ బిఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి అన్నారు. సోమవారం వీణవంకలోని రోడ్డు పనులను అధికారులతో పరిశీలించిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. నియోజకవర్గంలోని ప్రజలు ఎవరు అధైర్యపడవద్దని తాను ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారమే ఒక్కొక్కటిగా అన్ని పనులు నెరవేరుస్తానని హామీ ఇచ్చారు. ఇందులో భాగంగా వీణవంక రోడ్డును మొదటగా పూర్తి చేస్తానని ఇప్పటికే అధికారులతో పాటు ఎస్సారె-స్పీ అధికారులతో కూడా మాట్లాడాలని వెంటనే రోడ్డు పూర్తి చేస్తామని అన్నారు. సమ్మక్క సారలమ్మ జాతర కోసం ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఎప్పటికప్పుడు అధికారులతో చర్చించి జాతరకు ఎలాంటి ఆటంకాలు లేకుండా చూసుకుంటానని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో ,ఎంపీడీఓ , మిషన్ భగీరథ మరియు పంచాయితీ రాజ్ అధికారులు పాల్గొన్నారు.



## పోలీసులు వృత్తినైపుణ్యాన్ని పెంపొందించుకోవాలి

- జిల్లా అదనపు ఎస్పీ శ్రీ ప్రభాకర రావు



**జగిత్యాల, జనవరి 22 (నినాదం న్యూస్)**
అన్ని స్థాయిలకు చెందిన పోలీసులు వృత్తి నైపుణ్యాన్ని పెంపొందించుకోవడం ద్వారా సమర్థవంతమైన సేవలందించవచ్చని జిల్లా అదనపు ఎస్పీ శ్రీ ప్రభాకర రావు తెలిపారు. జిల్లా సాయుధ ధళా పోలీసులకు వార్షిక మొబిలైజేషన్ ను జిల్లా ఎస్పి సన్ ప్రీత్ సింగ్ ఆదేశాల మేరకు సోమవారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో జిల్లా అదనపు ఎస్పీ అధికారికంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా అదనపు ఎస్పీ గారు మాట్లాడుతూ పోలీస్ శాఖలో ఏఆర్ విభాగం యొక్క పాత్ర చాలా కీలకమని అన్నారు. శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా పరోక్షంగా, ప్రత్యక్షంగా ఆర్మడ్ రిజర్వ్ పోలీసులు ఎంతగానో కృషి చేస్తున్నారని తెలియజేశారు. జిల్లాలో వివిధ రకాల విధులను నిర్వర్తిస్తూ, సంవత్సరంలో ఒకసారి అందరూ కలిసి అట్టి విదులలో తమ అనుభవాలను పంచుకుంటూ క్రమశిక్షణతో ముందుకెళ్లడానికి ఈ మొబలైజేషన్ ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు. వార్షిక మొబిలైజేషన్ ను ప్రతి సంవత్సరం కు ఒకసారి జిల్లా సాయుధ దళ పోలీసులకు నిర్వహిచడం జరుగుతుందని. ఈ యొక్క వార్షిక మొబిలైజేషన్ లో వారి విధుల గురించి రెండు వారాల పాటు శిక్షణ ఇవ్వడం జరుగుతుందని,ఇందులో శరీర ధారుద్యం, చురుకుదనం ఉండుటకు, నేటి సమాజంలో జరుగుతున్న అనేక రకాల నేరాలను నియంత్రించడానికి, విధులలో అప్రమత్తతకై ఆయుధాల పరిజ్ఞానం, పెరేడ్ శిక్షణ, యోగ, వ్యాయామం, ఫైరింగ్ లాంటి అంశాలపై శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ మొబిలైజేషన్ సరైన విధంగా ఉపయోగించుకొవాలి అని అన్నారు. ఏవైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకరావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ ఏఆర్ భీమ్ రావ్, ఆర్ ఐ లు జానీమియా, వేణు, ఆర్ ఎస్ ఐ లు, సాయుధ ధళా పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## అయోధ్య రాములోరి పాదుకల ప్రతిష్ట



**మల్యాల, జనవరి 22 (నినాదం న్యూస్)**
జగిత్యాల జిల్లా మల్యాల మండలం మధుట్ల గ్రామంలో అయోధ్య నుంచి సురేష్ ఆత్మారాం మహారాజ్ తీసుకొచ్చిన శ్రీరాముల వారి పాదుకలను ప్రతిష్టించారు. సురేష్ ఆత్మరామ్ మహారాజ్ ఆధ్వర్యంలోని భక్త బృందం అయోధ్య ఆలయం నుండి శ్రీ రాములవారి పాదుకలను పాదయాత్రగా వివిధ ప్రాంతాలను దర్శించుకుంటూ కొండగట్టుకు చేరుకున్నాయి. ఈ పాదాలను మద్దుట్ల గ్రామంలో సుంచుల రామచంద్రం- విజయ దంపతులు విరాళంగా ఇచ్చిన ఐదు గుంటల స్థలంలో ప్రతిష్టించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కెల్లేటి మల్లమ్మ, మైకాల మహేష్, బిజెపి నాయకులు కెల్లేటి రమేష్, భూమయ్యగ్రామస్తులు హాజరై పూజలు నిర్వహించారు.

## వాసవి వనిత క్లబ్ ఆధ్వర్యంలో శ్రీహనుమాన్ జెండాల పంపిణీ



**జమ్మికుంట, జనవరి 22 (నినాదం న్యూస్)**
జమ్మికుంట పట్టణంలోనీ వాసవి వనితా క్లబ్ ఆధ్వర్యంలో సోమవారం అయోధ్యలో శ్రీ బాలరాముని ప్రాణ ప్రతిష్ట సందర్భంగా ప్రతి ఇంటిపై హనుమంతుని జెండాలు ఉండాలనే ఉద్దేశంతో స్థానిక శ్రీ భక్తాంజనేయ స్వామి దేవాలయంలో పురోహితులు రతన్ శర్మ ఆధ్వర్యంలో జండాలకు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి దేవస్థానంలో, పలు కాలనీలలో హనుమాన్ జండాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వాసవి వనిత క్లబ్ అధ్యక్షురాలు మురికి పూర్ణిమ మాట్లాడుతూ అయోధ్యలో జరుగుతున్న శ్రీ రాములోరి ప్రాణప్రతిష్ట సందర్భంగా ప్రతి ఇంటిపై హనుమాన్ జండా ఎగురవేయాలనే ఉద్దేశంతో పట్టణంలోని పలు కాలనీలలో హనుమాన్ జండాలు పంపిణీ చేశామని అన్నారు. ఈ కార్యక్రమానికి సహకరించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట వాసవి వనిత క్లబ్ అధ్యక్షురాలు మురికి పూర్ణిమ, సెక్రటరీ యాంసాని భాగ్యలక్ష్మి, మాడిశెట్టి రేవతి, స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## సమస్యలు పరిష్కరించేందుకే ప్రజావాణి

- జిల్లా అదనపు కలెక్టర్ బిఎస్ లత

**జగిత్యాల, జనవరి 22 (నినాదం న్యూస్)**




ప్రజల సమస్యలు పరిశీలించి పరిష్కరించడానికి ప్రజావాణీ కార్యక్రమం ఏర్పాటు చేయ బడిందని అదనపు కలెక్టర్ బి.ఎస్.లత అన్నారు. సోమవారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో ప్రజావాణి కార్యక్రమం నిర్వహించి అర్జీలను స్వీకరించారు. వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల అర్జీలను స్వీకరించి, వాటిని పరిశీలించి పరిష్కరించడానికి సంభందిత శాఖల అధికారులకు అందజేశారు. భూ సంబంధం, వ్యకిగత సమస్యలపై అర్జీలు రావడం జరిగాయని, ఈ ప్రజావాణి లో 11 అర్జీలు రావడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ దివాకర, ఆర్డీఓ లు నరసింహ మూర్తి, రాజేశ్వర్, ప్రత్యేక డిప్యూటీ కలెక్టర్ శ్రీనివాస్, జడ్పీ సీఈఓ రఘువరన్, కలెక్టరేట్ పరిపాలన అధికారి హన్మంతు రావు, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

నినాదం
నిఖార్సైన జర్నలిజం
మంగళవారం | తెలంగాణ
23 జనవరి 2024
www.ninadam.co.in

## బరువు తగ్గాలంటే జిమ్‌లో కసరత్తులు చేయాల్సిన అవసరం లేదు..?




ఈ ఒక్క ట్రిక్ పాటిస్తే చాలు..

నేటి కాలంలో అనేక మంది అధిక బరువుతో బాధపడుతున్నారు. బరువు పెరగడానికి ప్రధాన కారణం నిరంతరం కూర్చోవడం, వ్యాయామం, నడకకు దూరంగా ఉండటం. దీంతో కొవ్వు కడుపులో పేరుకుపోతుంది. అయితే వేగంగా బరువు తగ్గాలనుకునే వారు తక్కువ కేలరీల ఆహారం, నిత్యం వ్యాయామం చేయడం చాలా అవసరం. అలాగే వంటగదిలో దొరికే ఈ మసాలా దినుసువల్ల కూడా సులభంగా బరువు తగ్గొచ్చు. దీంతో శరీరం ఫిట్‌గా ఉండటంతోపాటు బరువు కూడా అదుపులో ఉంటుంది. ప్రతి వంటగదిలో వాము ఉంటుంది. ఇది గ్యాస్, కడుపునొప్పి, అజీర్ణం వంటి సమస్యలను పారదోలడంలో ప్రభావవంతంగా పనిచేస్తుంది. పొట్ట చుట్టూ ఉండే కొవ్వును తొలగించడంలోనూ వాము ఉపయోగపడుతుంది. అంతేకాకుండా వాము అనేక కడుపు సంబంధిత వ్యాధుల నుంచి కూడా ఉపశమనం కలిగిన్తుంది. ఆర్థరైటిస్‌తో బాధపడేవారికి వాము ప్రభావవంతంగా పనిచేస్తుంది. వాములో థైమోల్ అనే పదార్థం ఉంటుంది. ఇది జీవక్రియను పెంచడానికి సహాయపడుతుంది. జీవక్రియ పెరిగినప్పుడు, శరీరంలో కొత్త కొవ్వు ఉత్పత్తి కాదు. ఫలితంగా బరువు తగ్గడం మొదలవుతుంది. వాములో ఫైబర్, విటమిన్లు, ఇతర పోషకాలు ఉంటాయి. అలాగే వాములో యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. ఇది శరీరంలోని కొలెస్ట్రాల్‌ను తగ్గించడంలో సహాయపడుతుంది. గ్రాసుడు నీళ్లలో వాము వేసి బాగా మరిగించి ప్రతి రోజూ ఉదయం తాగితే కొవ్వు ఇట్టే కరిగిపోతుంది. శరీరంలో వాపులను తగ్గించడంలోనూ ఎ ా వ ం ం సహాయపడుతుంది. రక్తపోటును నియంత్రించడంలో కూడా వాము ఉపయోగపడుతుంది. వాములో పొటాషియం అనే యాంటీ ఆక్సిడెంట్ ఉంటుంది. పొటాషియం అధికంగా ఉండే ఆహారాన్ని తీసుకోవడం వల్ల రక్తపోటు అదుపులో ఉంటుంది. దీర్ఘకాలంగా జీర్ణ సమస్యలతో బాధపడేవారు వేడినీళ్లలో వాము వేసి మరిగించి తాగాలి. చక్కగా జీర్ణం అవుతుంది.

## చలికాలంలో బొప్పాయి పండుతో అద్భుత ప్రయోజనాలు



ఇతర సీజన్లతో పోల్చితే చలికాలంలో ఆహారం పట్ల మరింతగా జాగ్రత్తగా వ్యవహరించాలి. ముఖ్యంగా బలవర్ధకమైన ఆహారం తీసుకోవాలంటున్నారు ఆరోగ్య నిపుణులు. పోషకాలతో కూడిన ఆహారం సీజనల్ వ్యాధుల నుంచి రక్షణ అందిస్తుంది. ముఖ్యంగా పండ్లు, కూరగాయలు బాగా తీసుకోవాలంటున్నారు వైద్యులు. ఇక పండ్ల విషయానికి శీతాకాలంలో బొప్పాయి పండుతో పలు ఆరోగ్య ప్రయోజనాలున్నాయంటున్నారు. బొప్పాయి పండులో బీటా కెరోటిన్ పుష్కలంగా ఉంటుంది. ఇది శరీరంలో విటమిన్ ఎను తయారు చేయడానికి సహకరిస్తుంది. మీ కళ్లు ఆరోగ్యంగా ఉండాలంటే విటమిన్ ఎ తీసుకోవాలి. బొప్పాయిలో విటమిన్ సి ఉంటుంది, ఇది రోగనిరోధక శక్తిని బలపరుస్తుంది మరియు మంచి చర్మాన్ని కాపాడుతుంది. అలాగే బొప్పాయిలో విటమిన్ సి ఉంటుంది. ఇది రోగనిరోధక శక్తిని బలపరుస్తుంది. అలాగే చర్మ సంరక్షణకు సహకరిస్తుంది. బొప్పాయి పండులో అధిక ఫైబర్ కంటెంట్ కారణంగా, మలబద్ధకం సమస్యలకు అడ్డుకట్ట వేస్తుంది. తద్వారా జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. బొప్పాయి శరీరంలో మంటను తగ్గించడంలో సహాయపడుతుంది. ఎందుకంటే ఇందులో యాంటీ ఇన్‌ఫ్లమేటరీ లక్షణాలు ఉండే రసాయనాలు, ఎంజైమ్‌లు పుష్కలంగా ఉంటాయి. బొప్పాయిలోని ఫైబర్, పొటాషియం, యాంటీ ఆక్సిడెంట్లు కొలెస్ట్రాల్‌ను తగ్గిస్తాయి, రక్తపోటును నియంత్రించడంలో సహాయపడతాయి. అలాగే గుండె జబ్బుల నుండి కాపాడతాయి. బొప్పాయి తక్కువ కేలరీలు, అధిక ఫైబర్ కలిగిన ఆహారం. ఇది అధిక ఫైబర్ కంటెంట్ కారణంగా బరువు తగ్గడంలో బాగా సహాయపడుతుంది. బొప్పాయిలో ఉండే ఎంజైమ్‌లలో ఒకటైన పాపైన్, జీర్ణక్రియకు సహాయపడటానికి అవసరమైన ప్రోటీన్‌లను అందిస్తుంది. కడుపు, కాలేయ సమస్యలు ఉన్నవారికి ఇది ప్రయోజనకరంగా ఉంటుంది. ఇక విటమిన్ సి వంటి యాంటీ ఆక్సిడెంట్లు కూడా ఈ పండులో ఉంటాయి. ఇది రోగనిరోధక వ్యవస్థను మరింత మెరుగుపరుస్తుంది. వ్యాధులు, ఇన్ఫెక్షన్లను నివారించడంలో శరీరానికి సహాయపడుతుంది. పాపైన్‌తో పాటు, విటమిన్లు ఎ, సి, ఇ ఉండటం వల్ల మెరుస్తున్న, ఆరోగ్యకరమైన చర్మాన్ని అందిస్తుంది. బొప్పాయిలోని యాంటీ ఆక్సిడెంట్ లక్షణాలు ఫ్రీ రాడికల్స్‌తో పోరాడుతాయి. ఇది చర్మంపై ముడతను తగ్గిస్తాయి.



## ఈ సమస్యలున్న వారు టమాటాలు ఎక్కువగా తినకూడదు.. బీ కేర్ ఫుల్



టమాటాలు లేకుండా ఏ వంటకం కూడా పూర్తి కాదు. టమాటా మన ఆహారానికి మంచి రుచిని జోడిస్తుంది. దీనికి తోడు అన్ని సీజన్లలోనూ ఇవి మార్కెట్‌లో సులభంగా దొరుకుతాయి. టమాటాల్లో ఫాస్ఫరస్, పొటాషియం, కాల్షియం, విటమిన్ సి, యాంటీఆక్సిడెంట్లు, పొటాషియం, యాంటీ ఇన్ఫ్లమేటరీ తదితర పోషకాలు సమృద్ధిగా ఉంటాయి. ఇవి ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి. అయితే అతి సర్వత్రా వర్జయేత్ అన్నట్లు ఏదైనా అతిగా తీసుకుంటే అనర్థమే. టమాటాల విషయంలోనూ ఇది వర్తిస్తుంది. కొందరు తమ ఆహారంలో టమాటాలను ఎక్కువగా వినియోగిస్తుంటారు. అయితే ఎన్ని ప్రయోజనాలున్నా, రుచిగా ఉన్నా టమాటాలు ఎక్కువగా తినడం ప్రమాదకరం. ముఖ్యంగా ఈ కింది అనారోగ్య సమస్యలున్న వారు టమాటాలు ఎక్కువగా తీసుకోకూడదని ఆరోగ్య నిపుణులు సూచిస్తున్నారు.

**కీళ్ల నొప్పుల సమస్య**

టమాటాల్లో సోలనిన్ అనే ఆల్కలాయిడ్ ఉంటుంది. ఇది మీ కీళ్లలో వాపు, నొప్పిని కలిగిస్తుంది. టమాటాలు మన కణాలలో కాల్షియం ఉత్పత్తి చేయడానికి పనిచేస్తుంది. అయితే ఎక్కువగా తీసుకుంటే ఇది వాపుకు దారి తీస్తుంది. నిలబడటం, కూర్చోవడం, ఒక్కోసారి నడవడం కూడా కష్టంగా మారుతుంది.

**మూత్రపిండాల్లో రాళ్లు..**

టమాటాల్లో కాల్షియం ఆక్సలేట్ పుష్కలంగా ఉంటుంది. ఆహారంలో టమాటాలు ఎక్కువగా తీసుకోవడం వల్ల కిడ్నీ స్టోన్ సమస్యలు తలెత్తుతాయి. ఇప్పటికే కిడ్నీలో రాళ్ల సమస్య ఉన్నవారు టమాటాలకు దూరంగా ఉండాలని ఆయుర్వేదం నిపుణులు సూచిస్తున్నారు. ఒక్కోసారి మూత్రపిండాలు దెబ్బతినే ప్రమాదం కూడా ఉంది. టమాటాల్లో ఆమ్ల స్వభావం ఉంటుంది. వీటిని ఎక్కువగా తీసుకోవడం వల్ల గ్యాస్ట్రిక్ యాసిడ్ ఉత్పత్తి అవుతుంది. టమాటాలు అధికంగా తింటే గుండెల్లో మంట, అసిడిటీ, యాసిడ్ రిఫ్లక్స్, జీర్ణ సమస్యలు తలెత్తుతాయి. అధిక అసిడిటీ సమస్య ఉన్నవారు టమాటాలు మితంగా తీసుకోవడం మంచిదంటున్నారు నిపుణులు.

**అలర్జీ సమస్యలు**

టమాటాలో హిస్టామిన్ అనే పదార్థం ఉంటుంది. ఇది శరీరంలో అలర్జీల సమస్యలను కలిగిస్తుంది. టమాటాలు ఎక్కువగా తీసుకోవడం వల్ల గొంతులో చికాకు, తుమ్ములు, తామర, నాలుక, ముఖం, నోటి వాపు వంటి సమస్యలు తలెత్తే ప్రమాదం ఉంది. మీకు ఇప్పటికే ఈ సమస్యలన్నీ ఉంటే, మీ ఆహారంలో టమాటాల వినియోగాన్ని తగ్గించడం మేలని నిపుణులు చెపుతున్నారు.

## ఈ లక్షణాలను అస్సలు నిర్లక్ష్యం చేయకండి.. చాలా డేంజర్..

ప్రతీ అనారోగ్య సమస్యకు సంబంధించి శరీరం ముందుగానే మనల్ని అలర్ట్ చేస్తుంది. కొన్ని రకాల లక్షణాల ఆధారంగా శరీరంలో జరిగే ప్రమాదాలను ముందే హెచ్చరిస్తుంది. అయితే ఆ లక్షణాలను సకాలంలో గుర్తించి చికిత్స తీసుకుంటే చాలా సులభంగా సమస్య నుంచి బయటపడొచ్చు. ఇంతకీ శరీరం తెలిపే ఆ లక్షణాలు ఏంటి..? ఏ లక్షణం ఎలాంటి వ్యాధికి సంకేతాన్ని ఇస్తుందో ఇప్పుడు తెలుసుకుందాం.. కడుపు నొప్పి అనేది సర్వసాధారణం. మనలో చాలా మంది ఎప్పుడో ఒకప్పుడు ఈ సమస్యను ఎదుర్కొనే ఉంటారు. కడుపు నొప్పికి ఎన్నో రకాల కారణాలు ఉంఅయి. చాలా వరకు జీర్ణ సంబంధిత కారణాల వల్ల కడుపు నొప్పి వేధిస్తుంటుంది. అయితే ఈ సమస్యకు చాలా సులభంగా పరిష్కారం దొరుకుతుంది. అలా కాకుండా కొన్ని సందర్భాల్లో విపరీతమైన కడుపునొప్పి వస్తుంటుంది. ఇంతకీ ఏయే సందర్భాల్లో కడుపు నొప్పి వస్తుంది.? ఇప్పుడు తెలుసుకుందాం..లి పొత్తికడుపులో నిరంతరం నొప్పిగా ఉంటే అది మూత్రపిండాల్లో రాళ్ల వల్ల కావొచ్చని అర్థం చేసుకోవాలి. ప్రస్తుతం చాలా మందిలో మూత్ర పిండాల్లో రాళ్ల సమస్య వస్తోంది. శరీరంలో కాల్షియం చేరడం వల్ల రాళ్లు ఏర్పాడుతున్నాయి. స్టోన్ పరిమాణం చిన్నగా ఉంటే మూత్రం ద్వారా శరీరం నుంచిబయటకు వెళ్లిపోతాయి. కానీ పెద్ద పరిమాణం ఉంటే పొత్తి కడుపుతో పాటు వీపు కింద భరించలేని నొప్పికి కారణమవుతుంది.లి ఇర్రిటబుల్ బౌల్ సింట్రోమ్ (ఐబీఎస్) ఇది జీర్ణ వ్యవస్థపై ప్రభావం చూపే దీర్ఘకాలిక సమస్య. సింపుల్‌గా చెప్పాలంటే పేగులో అడ్డంకులు ఏర్పడడాన్ని ఈ సమస్యగా చెబుతారు. పొత్తి కడుపులో తీవ్రమైన నొప్పి రావడానికి ఇది కూడా ఒక కారణంగా చెప్పొచ్చు. ఈ సమస్యలో ప్రధానంగా కనిపించే లక్షణాలు.. డయేరియా, మలబద్ధకం, కడుపు ఉబ్బరం వంటి సమస్యలు ఉంటాయి. నాభిపైన దీర్ఘకాలంగా నొప్పి ఉంటే వెంటనే అలర్ట్ అవ్వాలని నిపుణులు చెబుతున్నారు. ఇది కడుపులో కణితి వల్ల ఏర్పడే అవకాశాలు ఉన్నాయని అంటున్నారు. ఇది క్యాన్సర్‌కు ముందస్తు సూచన కావొచ్చని హెచ్చరిస్తున్నారు. కడుపులో నొప్పి, అజీర్ణం, గుండెలో మంట వంటివి పెద్దపేగు క్యాన్సర్ ముందస్తు లక్షణాలుగా చెప్పొచ్చు.లి పొత్తి కడుపు కింది భాగంలో నిరంతరంగా నొప్పితో బాధపడుతుంటే.. అది అపెండిసైటిస్‌కు సంకేతం కావొచ్చని నిపుణులు చెబుతున్నారు. అపెండిక్స్ అనేది పెద్ద ప్రేగు దగ్గర ట్యూబ్ లాంటి నిర్మాణం. అపెండిసైటిస్ ప్రారంభ లక్షణాలు.. జ్వరం, విరేచనాలు, వాంతులు, బలహీనత, ఆకలి లేకపోవడం, కడుపులో నొప్పి వంటివి.

# మార్కెట్

## ఆధార్ కార్డు అప్‌డేట్ చేసుకునేందుకు యూఐడీఏఐ కొత్త నిబంధనలు




మీరు మీ ఆధార్ కార్డ్‌ని అప్‌డేట్ చేయాలనుకుంటే మీ చిరునామా, మొబైల్ నంబర్ లేదా పేరు మార్చాలనుకుంటే ఇది మీకు ముఖ్యమైన వార్త. ఆధార్ నమోదు, అప్‌డేట్ నిబంధనలను సవరించడానికి భారత విశిష్ట గుర్తింపు ప్రాధికార సంస్థ ఆర్డినెన్స్ జారీ చేసింది .ఆధార్‌ను నమోదు చేయడానికి, అప్‌డేట్ చేయడానికి కొత్త ఫారమ్‌లు జారీ చేయబడ్డాయి. ఎవరైనా కొత్త ఆధార్ కార్డ్ లేదా అప్‌డేట్ పొందాలనుకుంటే ఇప్పుడు వారు కొత్త దరఖాస్తును పూరించాలి. ఎన్నారైల కోసం ప్రత్యేక ఫారమ్ నింపాలి. ఆధార్ కార్డ్ డెమోగ్రాఫిక్ డేటా అనగా కొత్త నిబంధనల కారణంగా ఇప్పుడు పేరు, చిరునామా మొదలైన వాటిని అప్‌డేట్ చేయడం చాలా సులభం. కొత్త నియమాలు సెంట్రల్ ఐడెంటిటీ డేటాలో సమాచారాన్ని అప్‌డేట్ చేయడానికి రెండు మార్గాలు ఉన్నాయి. ఒకటి వెబ్‌సైట్ ద్వారా ఆన్‌లైన్‌లో ప్రక్రియను పూర్తి చేయడం లేదా మరొకటి ఆధార్ ఎన్‌రోల్‌మెంట్ కేంద్రానికి వెళ్లడం.

**ఆన్‌లైన్ అప్‌డేట్:**

పాత రూల్‌లో ఆధార్ కార్డ్‌లో మీ చిరునామా, ఇతర వివరాలను ఆన్‌లైన్‌లో అప్‌డేట్ చేసే సౌకర్యం ఉంది. ఇతర అంశాలను అప్‌డేట్ చేయడానికి ఆధార్ ఎన్‌రోల్‌మెంట్ కేంద్రాలను స్వయంగా సందర్శించాల్సి ఉంటుంది. కానీ కొత్త నిబంధనలో ఇప్పుడు చాలా సమాచారాన్ని ఆన్‌లైన్‌లో కూడా అప్‌డేట్ చేయవచ్చు. భవిష్యత్తులో ఆన్ లైన్ లో కూడా మీ మొబైల్ నంబర్ ను అప్ డేట్ చేసుకునే సదుపాయం వచ్చే అవకాశం ఉంది.

**కొత్త ఫారమ్ సౌకర్యం**

ఆధార్ కార్డ్ నమోదు, సమాచారం అప్‌డేట్ కోసం ఇప్పటికే ఉన్న ఫారమ్ కొత్త ఫారమ్‌కు మార్చింది. కొత్త ఫారమ్ నంబర్ 1- 18 సంవత్సరాలు, అంతకంటే ఎక్కువ వయస్సు ఉన్న వ్యక్తులు, %చీ=×%ల కోసం ఆధార్ నమోదు కోసం ఉపయోగిస్తారు. సమాచారాన్ని అప్‌డేట్ చేయడానికి ఒక వర్గం వ్యక్తి ఒక రకమైన ఫారమ్‌ని ఉపయోగించవచ్చు.

**వ్యక్తులకు కూడా ప్రత్యేక దరఖాస్తు**

భారతదేశం వెలుపల నివాసం ఉన్నట్లు రుజువు కలిగి ఉన్న (ప్రవాస భారతీయులు). ఆధార్ ఎన్‌రోల్‌మెంట్, అప్‌డేట్ కోసం వారు ఫారం 2ని ఉపయోగించాలి. 5 సంవత్సరాల, 18 సంవత్సరాల మధ్య వయస్సు గల, భారతీయ చిరునామా కలిగిన %చీ=×%లు ఫారమ్ 3ని ఉపయోగించాల్సి ఉంటుంది. ఫారం 4ని విదేశీ చిరునామాలతో ఎన్నారైల పిల్లలు ఉపయోగించవచ్చు. ఈ విధంగా వివిధ వర్గాల ప్రజలు 5, 6, 7, 8,9 వరకు ఫారమ్‌లను చేయగలుగుతారు.

### క్రెడిట్ స్కోర్ తక్కుగా ఉన్నా

## పర్సనల్ లోన్ పొందే మార్గాలు ఇవే!





రాఘవ్‌కు రుణం అవసరం. అందుకే అతను బ్యాంక్‌లో దరఖాస్తు చేసుకున్నాడు. కానీ క్రెడిట్ స్కోర్ తక్కువగా ఉన్నందున ఆ దరఖాస్తును తిరస్కరించారు. దీంతో ఏం చేయాలో తోచని స్థితిలో ఉన్నాడు. రాఘవ్ మాత్రమే కాదు, మీరు కూడా తక్కువ క్రెడిట్ స్కోర్‌ని కలిగి ఉంటే.. బ్యాంక్ నుండి వ్యక్తిగత రుణాన్ని పొందలేరు. క్రెడిట్ స్కోర్ అనేది మీ క్రెడిట్ చరిత్ర ఆధారంగా వచ్చే 3-అంకెల స్కోర్. ఇది 300 నుండి 900 పరిధిలో ఉంటుంది. 700నుండి 900 మధ్య స్కోర్ ను మంచి క్రెడిట్ స్కోర్ గా లెక్కేస్తారు. ఇది తక్కువ వడ్డీ రేట్లతో రుణ ఆమోదాన్ని అందించే ఛాన్స్ ను పెంచుతుంది. మరోవైపు, 699 కంటే స్కోర్ తక్కువ ఉంటే అది పేలవమైన స్కోర్ గా పరిగణిస్తారు. దీనివల్లే రాఘవ్ వంటి వ్యక్తులకు రుణం పొందడం సవాలుగా మారింది. అయినా, తక్కువ క్రెడిట్ స్కోర్‌లు ఉన్న వ్యక్తులు ఇప్పటికీ రుణ ఆమోదాలకు అర్హతను పొందవచ్చు. తమ ఆదాయం ఆధారంగా చెల్లింపులు చేయగల సామర్థ్యాన్ని చూపించగలిగితే.. తక్కువ క్రెడిట్ స్కోర్ ఉన్నా సరే వారు రుణ ఆమోదాన్ని పొందవచ్చు. మీ జీతం పెరిగినా లేదా మీకు మరొక ఆదాయ వనరు ఉన్నా, బ్యాంకులు లేదా తక్కువ క్రెడిట్ స్కోర్‌తో కూడా మీ వ్యక్తిగత రుణ దరఖాస్తును ఆమోదించవచ్చు. మీ ఉద్యోగం, ఆదాయం స్థిరంగా ఉన్నాయని మీరు రుణదాతకు హామీ ఇవ్వాలి. ఆ తర్వాత మీరు వ్యక్తిగత రుణం కోసం అర్హత పొందవచ్చు. కానీ ఎక్కువ వడ్డీ రేట్లకు సిద్ధంగా ఉండాలి. మరొక విధానం ఏమిటంటే, మీరు చిన్న రుణ మొత్తానికి అప్లై చేయడం. తక్కువ క్రెడిట్ స్కోర్‌తో పెద్ద పరిమాణంలో రుణం పొందడం సవాలుగా ఉంటుంది. రుణదాతలు తిరిగి చెల్లింపు డిఫాల్ట్‌ల గురించి ఆందోళన చెందుతారు. అందుకే మీరు తక్కువ మొత్తంలో రుణం కోసం దరఖాస్తు చేసుకోవచ్చు. దీనివల్ల మీ అప్లికేషన్ ను బ్యాంక్ ఆమోదించే అవకాశాలను పెరుగుతాయి. మీరు సహ-దరఖాస్తుదారుడితో దరఖాస్తు చేసుకోవడాన్ని కూడా పరిగణనలోకి తీసుకోవచ్చు. లేదా మీరు గ్యారంటీర్ ని చూపించొచ్చు. కానీ రెండో అప్లికెంట్ కోసం వంటి అదనపు వ్రాతపని అవసరం. ఇక్కడ ప్రయోజనం ఏమిటంటే సహ-దరఖాస్తుదారు లేదా హామీదారు స్థిరమైన ఆదాయాన్ని కలిగి ఉంటే.. వారు మెరుగైన క్రెడిట్ స్కోర్‌ను కలిగి ఉంటే.. మీరు వ్యక్తిగత రుణం ఆమోదం పొందే అవకాశాలు ఎక్కువగా ఉంటాయి.

**మీరు సురక్షితమైన వ్యక్తిగత రుణాన్ని కూడా ఎంచుకోవచ్చు:**

సురక్షిత వ్యక్తిగత లోన్ అంటే మీరు కొలేటరల్‌పై లోన్ తీసుకోవచ్చు. ఇక్కడ మీరు ఆస్తి, బంగారం, బ్యాంక్ లేదా మ్యూచువల్ ఫండ్స్ వంటి ఆస్తిని తాకట్టు పెట్టాలి. మీరు రుణాన్ని తిరిగి చెల్లించేంత వరకు బ్యాంకు మా రుణ పత్రాలను తన దగ్గర ఉంచుతుంది. మీరు తిరిగి చెల్లించడంలో విఫలమైతే, ఆ డబ్బును తిరిగి పొందడానికి బ్యాంక్ మీ ఆస్తిని వేలం వేయవచ్చు. అందుకే ఈ ఆప్షన్ ను ఎంచుకునే ముందు ఈ అంశాన్ని జాగ్రత్తగా చెక్ చేయండి. ఇలా తక్కువ క్రెడిట్ స్కోర్ ఉన్నా, వ్యక్తిగత రుణాన్ని ఎలా పొందవచ్చు.

## ఆన్‌లైన్, ఆఫ్‌లైన్‌ల్లో అందుబాటులో ఉండే అద్భుత పథకమిదే..!



భారతదేశంలో ప్రజలను పెట్టుబడివైపు ప్రోత్సహించేలా వివిధ పెట్టుబడి పథకాలు అందుబాటులో ఉన్నాయి. ఏ పథకానికి ఆ పథకం ప్రత్యేక లక్షణాలతో ఉంటుంది. నెలవారీ ప్రీమియం చెల్లించే పథకాలతో పాటు ఒకేసారి వచ్చిన సొమ్మును పొదుపు చేసుకునేలా వివిధ పథకాలు ఎక్కువ ఆదరణ పొందాయి. వీటిల్లో జాతీయ పొదుపు ధ్రువీకరణ పత్రం విస్తృతంగా ప్రజలను ఆకట్టుకున్న పెట్టుబడి ఎంపికగా ఉంది. ఎన్ఎస్‌సీ అనేది స్థిర ఆదాయ పెట్టుబడి ప్రోగ్రామ్. ఇది హామీ ఇవ్వబడిన రాబడితో సురక్షితమైన, నమ్మదగిన ఎంపికను అందిస్తుంది. పన్ను ప్రయోజనాలు, ఆకర్షణీయమైన రాబడి రేట్ల కారణంగా మధ్యతరహా పెట్టుబడిదారులలో ప్రజాదరణ పొందింది. ఎన్ఎస్‌సిలు ఆర్థిక మంత్రిత్వ శాఖ నిర్ణయించిన కాలానుగుణ వడ్డీ రేటు సవరణలకు లోనవుతాయి. 2023-24 ఆర్థిక సంవత్సరం (జనవరి-మార్చి) నాలుగో త్రైమాసికంలో ప్రస్తుత ఎన్ఎస్‌సీ వడ్డీ రేటు సంవత్సరానికి 7.7 శాతంగా ఉంది. ఈ రేటు మునుపటి త్రైమాసికంతో (అక్టోబర్-డిసెంబర్ 2023) స్థిరంగా ఉంది. వడ్డీ ఏటా సమ్మేళనం చేస్తారు. అయితే ఈ పథకంలో పెట్టుబడి పెట్టడానికి ఎలాంటి ఎంపికలు అందుబాటులో ఉన్నాయో? ఓసారి తెలుసుకుందాం.

**ఎన్ఎస్‌సీలో పెట్టుబడి ఇలా...**

ఎన్ఎస్‌సీలో పెట్టుబడి అనేది ఒక సాధారణ ప్రక్రియ. ఇది రెండు ప్రాథమిక మార్గాలను అందిస్తుంది. ఆఫ్‌లైన్ (ఫిజికల్ సర్టిఫికేట్), ఆన్‌లైన్ (ఈ-మోడ్) ద్వారా పెట్టుబడి పెట్టవచ్చు. ఈ నేపథ్యంలో ఆఫ్‌లైన్ పెట్టుబడి విధానం గురించి చూద్దాం. ఎన్ఎస్‌సీలు భారతదేశంలోని ఏదైనా పోస్టాఫీసు శాఖలో కొనుగోలు చేయడానికి అందుబాటులో ఉంటాయి. అక్కడ ఫారమ్‌ను తీసుకుని మీ వివరాలు, ప్రాధాన్య డిపాజిట్ మొత్తం, ఎంచుకున్న మెచ్యూరిటీ వ్యవధి (ప్రస్తుతం 5 సంవత్సరాలకు పరిమితం), నామినీ సమాచారాన్ని పూరించండి. మీ గుర్తింపు రుజువు పత్రాలైన ఆధార్ కార్డ్, పాన్ కార్డ్, చిరునామా రుజువు పత్రాలైన ఆధార్ కార్డు, ఓటర్ ఐడీతో పాటు స్వీయ ధ్రువీకృత కాపీలను సమర్పించాలి. అనంతరనం మీరు నగదు రూపంలో లేదా చెక్కు ద్వారా చెల్లింపును పెట్టవచ్చు. ఈ పథకంలో కనీస పెట్టుబడి రూ. 100గా ఉంటే గరిష్ట పెట్టుబడికి మాత్రం పరిమితి లేదు. సంబంధిత అధికారులు మీకు ఫిజికల్ సర్టిఫికేట్‌ను రూపొందించి జారీ చేస్తారు. ఇది మీ పెట్టుబడికి సాక్ష్యంగా ఉపయోగపడుతుంది కాబట్టి దానిని సురక్షితంగా నిల్వ ఉంచుకోండి.

## రామ మందిర ప్రతిష్టోత్సవం ఎఫెక్ట్..

### ఈ స్టాక్‌లకు భారీ లాభాలు..



ప్రతిష్టాత్మక ఈవెంట్ కు దేశం సమాయత్తమైంది. అయోధ్య రామ మందిర ప్రాణ ప్రతిష్ట మహోత్సవం సోమవారం అట్టహాసంగా జరగనుంది. దీనిని చరిత్రలో నిలిచే పోయే ఘట్టంగా నిర్వహించేందుకు ప్రధాని మోదీ ప్రభుత్వం సకల ఏర్పాట్లు చేసింది. దేశ వ్యాప్తంగా అతిథులను ఆహ్వానించింది. ఈ క్రమంలో మత పరమైన టూరిజానికి డిమాండ్ పెరిగింది. దేశ నలుమూలల నుంచి అయోధ్యకు రాకపోకలు పెరిగాయి. ఫలితంగా దలాల్ స్ట్రీట్ కూడా ఉత్సాహంగా ఉంది. స్టాక్ ఎక్స్ చేంజ్ మార్కెట్లో కొన్ని స్టాక్ లకు మంచి డిమాండ్ ఏర్పడుతోంది. దీంతో వాటి షేర్లు అమాంతం పెరిగిపోతున్నాయి. అలాంటి టాప్ షేర్ల గురించి ఇప్పుడు తెలుసుకుందాం..

**ఐఆర్‌సీటీసీ..**

భారతీయ రైల్వేలు దేశంలోని అన్ని ప్రధాన నగరాలకు అయోధ్యను అనుసంధానం చేయాలని ఆలోచిస్తున్నందున ఐఆర్‌సీటీసీ షేర్లు టూరిజంలో విభాగంలో బాగా ప్రయోజనం పొందుతాయని భావిస్తున్నారు. రైల్వే జనవరి 22 నుంచి 200 ప్రత్యేక రైళ్లను కూడా ప్లాన్ చేసింది. కాగా ఈ రైల్వే స్టాక్ ఇప్పటికే మంచి రన్‌ను ప్రదర్శించగా.. క్యాటరింగ్, టికెటింగ్ విభాగంలో కంపెనీ గుత్తాధిపత్యాన్ని కలిగి ఉంది. నిపుణులు చెబుతున్న దాని ప్రకారం స్టాక్ త్వరలో రూ. 1,250 స్థాయిలను తాకే అవకాశం ఉంది.

**ప్రవేగ్..**

ప్రవేగ్ ఈవెంట్ మేనేజ్‌మెంట్, ఎగ్జిబిషన్ మేనేజ్‌మెంట్, టూరిజం, హాస్పిటాలిటీ కంపెనీ. నిపుణులు చెబుతున్న దాని ప్రకారం, ఈ స్టాక్ 6-9 నెలల్లో దాదాపు రూ. 1,300 స్థాయికి చేరుకుంటుంది.

**ఇంటర్‌గ్లోబ్ ఏవియేషన్..**

అయోధ్య విమానాల ప్రారంభం తర్వాత విమానయాన సంస్థ ఇండిగో మాతృ సంస్థ కూడా బాగా ప్రయోజనం పొందనుంది. చౌక ధరల క్యారియర్ ఇప్పటికే ఢిల్లీ, ముంబై, అహ్మదాబాద్ నుంచి అయోధ్యకు నేరుగా విమానాలను ప్రారంభించింది. నిపుణులు చెబుతున్న దాని ప్రకారం దీని స్టాక్ ను పెట్టుబడిదారులు కొనుగోలు చేయవచ్చు లేదా రూ. 3,750 లక్ష్యంతో స్టాక్‌ను ఏ స్థాయిలోనైనా ఉంచుకోవచ్చు.

**అలైడ్ డిజిటల్..**

అయోధ్యలో ప్రాజెక్ట్ వర్క్ కోసం కంపెనీ మాస్టర్ సిస్టమ్ ఇంటిగ్రేటర్‌గా ఉంది. నిపుణులు చెబుతున్న దాని ప్రకారం, పెట్టుబడిదారులు ఒక్కో షేరుకు రూ. 225 లక్ష్యంతో స్టాక్‌ను కలిగి ఉండవచ్చు.

**పేటీఎం..**

డిజిటల్ చెల్లింపులకు పెరుగుతున్న పుష్ మధ్య, అయోధ్యలో పర్యాటకం ఊపందుకోవడంతో పేటీఎం షేర్లు కూడా లాభపడతాయి. ఇప్పటికే కంపెనీ బిజినెస్ బాగానే సాగుతోంది. నిపుణులు చెబుతున్న దాని ప్రకారం ఈ స్టాక్ త్వరలో నాలుగు అంకెల స్థాయిలను తాకవచ్చు.

**కామత్ హోటల్స్..**

అయోధ్యలో టూరిజం ఊపందుకోవడంతో కామత్ హోటల్స్ 50 గదుల కెపాసిటీతో తన కొత్త హోటల్ కార్యకలాపాలను ప్రారంభిస్తోంది. త్వరలో మరో 2 హోటళ్లను కూడా ప్రారంభించాలని యోచిస్తోంది. నిపుణుల ప్రకారం పెట్టుబడిదారులు దీని స్టాక్‌లో తాజా స్థానాలను కొనుగోలు చేయవచ్చు లేదా రూ. 750 స్థాయిలకు హోల్డ్ చేయవచ్చు.

# 6 గ్యారంటీ పథకాలు అమలు చేసి చూపిస్తా

- నూతన గ్రామ పంచాయతీ భవన ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు
- చెరువు కట్ట నుండి బీటీ రోడ్డు కూడా మంజూరు చేస్తా
- దేవాలయ కాంపౌండ్ వాల్ నిర్మాణానికి సహకారం చేస్తా ఎమ్మెల్యే



**సుల్తానాబాద్, జనవరి 22 (నినాదం న్యూస్):**
ప్రజలు ఏమాత్రం సందేహ పడవలసిన అవస రం లేదని హామీ ఇచ్చిన ఆరు గ్యారెంటీ పథకా లను పక్క అమలు చేసి చూపించే బాధ్యత నా ది అని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు స్పష్టం చేశారు. ఈ మేరకు సోమ వారం మండలంలోని కందునూరుపల్లి గ్రామం లో 20 లక్షలతో నూతనంగా నిర్మాణం చేసిన గ్రామ పంచాయతీ భవనాన్ని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు ముఖ్య అతి థిగా హాజరై ప్రారంభించారు ఈ సందర్భంగా జ రిగిన సమావేశంలో ఎమ్మెల్యే చింతకుంట విజ య రమణా రావు మాట్లాడుతూ చెరువు కట్ట నుండి హనుమన్లపల్లి మీదుగా బీటి రోడ్డు మం జూరు చేస్తానని రైతు పొలాల వద్దకు వెళ్లే రోడ్డు ను 20 రోజులలో పూర్తి చేస్తానన్నారు అంతే కా కుండా కందునూరుపల్లి గ్రామంలో నిర్మాణం చే సిన దేవాలయ కాంపౌండ్ వాల్ నిర్మాణానికి త న వంతు సహకారం చేస్తానని గతంలో మిగిలి పోయిన సిసి రోడ్లను పూర్తి చేసి కందునూరిపల్లి గ్రామాన్ని సుందరంగా తీర్చిదిద్దుతానని ఎమ్మె ల్యే విజయ రమణారావు స్పష్టం చేశారు ఇవే కాకుండా గ్రామంలో మిగిలి ఉన్న అన్ని అభివృ ద్ధి పనుల కు అన్ని వర్గాల ప్రజలకు సీఎం రేవం త్ రెడ్డి ఆధ్వర్యంలో సంక్షేమ పథకాలు అందజే స్తామన్నారు గ్రామాల అభివృద్ధికి సీఎం రేవంత్ రెడ్డి చిత్తశుద్ధితో ఉన్నారని ఆరు లక్షల 70 వేల అప్పు ఉన్న ఆర్థిక వనరులను సమకూర్చి అభి వృద్ధి ధ్యేయంగా కాంగ్రెస్ పార్టీ పని చేస్తుందని కాంగ్రెస్ పార్టీ బడుగు బలహీన వర్గాల పేద ప్ర జల పార్టీ అని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎ మ్మెల్యే విజయరమణారావును గజమాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎం పీపీ పొన్నమనేని బాలాజీ రావు సర్పంచ్ ప న్నాల స్వరూప తిరుపతి, సీనియర్ కాంగ్రెస్ నే త జిల్లా పరిషత్ సభ్యురాలు మినుపాల స్వ రూప ప్రకాష్ రావు,సింగిల్ విండో చైర్మన్ శ్రీగిరి శ్రీనివాస్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత బ్లాక్ కాం గ్రెస్ అధ్యక్షులు దన్నాయక్ దామోదర్ రావు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చిలుక సతీష్, సుల్తానాబాద్ పట్టణ అధ్యక్షుడు వేగోళం అబ్బ య్య గౌడ్, ఉప సర్పంచ్ బయ్యు పద్మ కొమురయ్య, తాహసిల్దార్ మధుసూదన్ రెడ్డి,ఎంపీడీవో శశికళ, ఎంపీ ఓ ఫయాజ్ అలీ తో పాటు వార్డు సభ్యులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు. వార్డు స భ్యులు కందునూరి సురేష్ పెంట వెంకటేష్,గా దాసు శ్రీనివాస్, చొప్పరి చంద్రకళ,కార్యదర్శి రా జేష్ కుమార్ కాంగ్రెస్ నేత ఈర్ల శేఖర్ తదితరు లు పాల్గొన్నారు.

## ప్రభుత్వ కళాశాలలను సద్వినియోగం చేసుకోవాలి
### -బాలికల జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ సయ్యద్ సలీం




**మంథని జనవరి 22 నినాదం న్యూస్) :**
ప్రభుత్వ కళాశాలలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని మంథని బాలికల జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ సయ్యద్ సలీం అన్నారు. సోమవారం మండలంలోని అరెంద జడ్పీ హెచ్ ఎస్ పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులతో సమావేశం అయ్యారు. అందుబాటులో ఉన్న తమ బాలికల జూనియర్ కళాశాలలో ఇంటర్లో చేరితే చదువుతో పాటు ఎన్నో ప్రయోజనాలు కలుగుతాయన్నారు. ఉచిత విద్యతో పాటు ఉపకార వేతనాలు, అకాడమీ పుస్తకాలు అందివ్వడం జరుగుతుందన్నారు. వేల రూపాయలతో కార్పొరేట్ కళాశాల్లో చేరితే చేకూరే ప్రయోజనం శూన్యం అన్నారు. అత్యుత్తమ ఫలితాలు సాధిస్తున్న తమ కళాశాలలో చేరి బంగారు భవష్యత్తును బాటలు వేసుకోవాలన్నరు. ఈ కార్యక్రమంలో మండల నోడల్ అధికారి హరిప్రసాద్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్, అధ్యాపకులు రావుల తిరుమల్, ఎల్ ఆర్ కే రెడ్డి, శ్రీదేవి, మానస పాల్గోన్నారు.

## చెకుముకి ప్రతిభా పాటవ పరీక్ష



**మంథని జనవరి 22 (నినాదం న్యూస్) :**
మంథని మండలంలోని అరెంద జడ్ పీ హెచ్ ఎస్ పాఠశాలలో సోమవారం చెకుముకి ప్రతిభా పాటవ పరీక్షలను నోడల్ అధికారి హరిప్రసాద్ ప్రారంభించారు. విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీసేందుకు ఈ పరీక్షలు నిర్వహించడం జరుగుతుందన్నారు. పాఠశాల స్థాయిలో ఎన్నికైన వారికి మండల, జిల్లా, రాష్ట్ర స్థాయిలో పోటీలు ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో మంథని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ సయ్యద్ సలీం, రావుల తిరుమల్ ఎల్ ఆర్ కే రెడ్డి శ్రీదేవి మానస , ఉపాధ్యాయులు పాల్గోన్నారు.

## భక్తాంజనేయ స్వామి ఆలయంలో పూజా కార్యక్రమం నిర్వహించిన పొన్నం



**గోదావరిఖని జనవరి 22 (నినాదం న్యూస్):**
అయోధ్య రామ మందిరంలో బాల రాముని ప్రతిష్టిస్తున్న సందర్భంగా రామగుండం కార్పొరేషన్ 48 వ డివిజన్ భక్తాంజనేయ స్వామి ఆలయంలో లో కార్పొరేటర్ పొన్నం విద్యా లక్ష్మణ్ గౌడ్ ఆధ్వర్యంలో పూజా కార్యక్రమం నిర్వహించారు. ఆ తర్వాత పూజ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమానికి కార్పొరేటర్ పొన్నం విద్యా లక్ష్మణ్ గౌడ్ ఆధ్వర్యంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. అనంతరం పులిహోర తీర్థ ప్రసాదాలు భక్తులకు కార్పొరేటర్ పొన్నం విద్యా లక్ష్మణ్ గౌడ్ చేతుల మీదుగా అందివ్వడం జరిగినది.

## రామనామ స్మరణతో మారుమోగిన మంథని పట్టణం
### -శ్రీరాముని శోభయాత్రలో పాల్గొన్న జడ్పీ చైర్మన్ పుట్ట మధుకర్



**మంథని జనవరి 22 (నినాదం న్యూస్):**
అయోధ్యలో శ్రీరాముల వారి ప్రాణ ప్రతిష్ట శుభ సందర్భంగా మంథని పట్టణము లో సోమవరం శ్రీరాముని శోభయాత్రలో మంథని నియోజకవర్గ ఇంచార్జ్ జడ్పీ చైర్మన్ మధుకర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలంతా సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని వారు దేవుని ప్రార్థించారు. అయోధ్య రామతీర్థ ట్రస్ట్ వారి ఆధ్వర్యంలో మేళ తాళాలతో పురవిదుల గుండా శ్రీరామ జయరామ జయజయరామ భక్తీ పార్వశంతో శోభ యాత్ర సాగించారు.

## వైభవోపేతంగా శ్రీ సీతారాముల కల్యాణ మహోత్సవం



**మంచిర్యాల ప్రతినిధి జనవరి 22 (నినాదం న్యూస్):**
మంచిర్యాల నియోజకవర్గ ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేం సాగర్ రావు,డిసిసి అధ్యక్షురాలు శ్రీమతి కొక్కిరాల సురేఖ పుణ్య దంపతుల అధ్వర్యంలో శ్రీసీతారాముల కళ్యాణ మహోత్సవం సోమవారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. మంచిర్యాల పట్టణంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల క్రీడామైదానంలో ఎమ్మెల్యే దంపతుల నేతృత్వంలో గండభేరండ సుదర్శన నారసింహ యాగం,మహా పూర్ణాహుతి,శ్రీరామాయణ మహాయజ్ఞం,శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం వైభవోపేతంగా నిర్వహించారు. ఈ కళ్యాణ మహోత్సవంలో పట్టణంలోని వేలాది భక్తులు పాల్గొన్నారు.

## సదరన్ క్యాంపునకు పోటెత్తిన దరఖాస్తుదారులు

**సుల్తానాబాద్, జనవరి 22 ( నినాదం న్యూస్):**
రాష్ట్ర ప్రభుత్వం వికలాంగుల పెన్షన్ కోసం ప్రత్యే కంగా ఏర్పాటు చేసిన సదరన్ క్యాంపుకు విక లాంగుల నుండి పెద్ద సంఖ్యలో దరఖాస్తులు చేశారు. ఈ మేరకు మండల కేంద్రంలోని ఎంపీ డీవో కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్ర మానికి మండలంలోని వివిధ గ్రామాల నుండి పెద్ద సంఖ్యలో దరఖాస్తుదారులు చేరుకున్నా రు, ఒకేసారి పెద్ద సంఖ్యలో దరఖాస్తుదారులు చేరుకోవ డంతో కార్యాలయ ఆవరణలో గందర గోళ పరిస్థితి నెలకొంది దీంతో స్పందించిన అధి కారులు స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో మరో కౌం టర్ ను ఏర్పాటు చేసి దరఖాస్తులు స్వీకరించా రు. ఎంపీడీవో కార్యాలయంలో గర్రెపల్లి పి హెచ్ సి డాక్టర్ నార్ల అనుదీప్ ఆధ్వర్యంలో ఎంపి డీ వో శశికళ తో పాటు కార్యదర్శులు ఏఎన్ఎంలు దరఖాస్తులు స్వీకరించగా సివిల్ ఆసుపత్రిలో మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున్ గౌడ్ ఆధ్వ ర్యంలో వైద్య సిబ్బంది మున్సిపల్ సిబ్బంది ఏ ఎన్ఎంలు ఆశ వర్కర్లు దరఖాస్తులను స్వీకరిం చారు. ఈ సందర్భంగా డాక్టర్ల బృందం మాట్లా డుతూ గతంలో స్లాట్ బుక్ చేసుకొని క్యాంపుకు అటెండ్ అయిన వారు తిరస్కరణకు గురైతే తిరిగి వారి దరఖాస్తులు ఆన్లైన్లో స్వీకరించ బడ వని నూతనంగా గతంలో దరఖాస్తులు చేసుకొని వారివి మాత్రమే స్వీకరించ బడతాయని తధా నంతరం క్యాంపు తేదీలు తదితర వివరాలను తెలుపరుస్తామని తెలిపారు.



## రామాలయంలో టిపిసిసి కన్వీనర్ నాతరి స్వామి ప్రత్యేక పూజలు

**మంచిర్యాల ప్రతినిధి జనవరి 22 (నినాదం న్యూస్):**
అయోధ్యలో ప్రతిష్టాత్మకంగా ప్రారంభిస్తున్న రామమందిరం ప్రారంభోత్సవ సందర్భంగా ఎఎంసి కోదండ రామాలయంలో శ్రీరామ జన్మ తీర్థ క్షేత్ర ట్రస్టు ఆధ్వర్యంలో శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం సోమవారం వైభవోపేతంగా నిర్వహించారు. తిరుమల తిరుపతి దేవస్థానం నుండి వచ్చిన పట్టువస్త్రాలు,తలంబ్రాలను టిపిసిసి రాష్ట్ర ప్రచార కమిటీ కన్వీనర్ నాతరి స్వామి దంపతులు వేదపండితుల మంత్రోత్సవాలతో ఆలయ ఆవరణలోకి తీసుకొచ్చారు. శ్రీరామ జన్మతీర్థ క్షేత్ర ట్రస్టు సభ్యులు,కోదండరామాలయంలో బెల్లంపల్లి నియోజకవర్గ ప్రజలందరికి శ్రీరాముని ఆశీర్వాదాలు ఉండాలని,శాసనసభ్యులు గడ్డం వినోద్ నాయకత్వంలో బెల్లంపల్లి నియోజకవర్గం అభివృద్ధి దిశగా ముందుకు సాగాలని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయానికి వచ్చిన ప్రజలందరికీ అయోధ్య రామమందిరం ప్రారంభోత్సవ కార్యక్రమం ప్రత్యక్షంగా చూడడానికి ఎల్ ఈ డి స్క్రీన్ ఏర్పాటు చేసారు. భక్తుల సౌకర్యార్థం అన్ని విధాల ఏర్పాట్లు చేసిన శ్రీ రామజన్మ తీర్థ క్షేత్ర ట్రస్టు సభ్యులకు,అదేవిధంగా వారికి సహాయ సహకారాలు అందించిన వారందరికి హృదయపూర్వకంగా ధన్యవాదాలు తెలియజేశారు.



## ఉచిత అంబులెన్స్ ప్రారంభించడం అభినందనీయం

**మంచిర్యాల ప్రతినిధి జనవరి 22 (నినాదం న్యూస్):**
మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణంలోని13వ వార్డు కాల్ టెక్స్ ఏరియాలో నేతాజీ సుభాష్ చంద్రబోస్ సేవాసమితి ఆధ్వర్యంలో ఉచిత అంబులెన్సు సేవలను సోమవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బెల్లంపల్లి ఎసిపి సదయ్య,టిపిసిసి ఒబిసి రాష్ట్ర వైస్ చైర్మన్ బండి ప్రభాకర్ యాదవ్ లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎసిపి మాట్లాడుతు నేతాజీ సుభాష్ చంద్రబోస్ సేవాసమితి అధ్యక్షులు ఉమామహేశ్వర్ రెడ్డి,కొండయ్య ల సేవలు అభినందనీయమని వారికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు. ఎవరైనా ఒక మనిషి మరణిస్తే ఆ వ్యక్తి శవాన్ని తీసుకురావడానికి వాళ్ళ బందువులు ఎన్నో వ్యయప్రయాసలకోర్చుకుని ఆర్థికంగా లేకున్నప్పటికీ ఇబ్బందులు పడుతున్నారనే మానవతా దృక్పథంతో కేవలం పెట్రోల్,డ్రైవర్ చార్జీలనే చార్జి చేస్తు అంబులెన్స్ ఉచితంగా అందుబాటులోకి తీసుకురావడం అభినందనీయమని అన్నారు. అనంతరం బండి ప్రభాకర్ మాట్లాడుతు తమ వార్డుకు చెందిన స్వచ్ఛంద సేవా సంస్థ సభ్యులు అందరికీ ఉపయోగపడేలా ఉచిత అంబులెన్స్ ను ప్రారంభించడం తనకు గర్వంగా ఉందన్నారు. పేద,మధ్యతరగతి ప్రజల కోసం వారు చేపట్టిన ఈ బృహత్తర కార్యక్రమం నిరంతరం విజయవంతం కావాలని ఆయన ఆకాంక్షించారు. అనంతరం వారిని శాలువా,పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో స్థానికులు గోపి కిషన్ సింగ్,సలీం,గట్టయ్య,నరేష్,ఆసం అఖిల్,శ్రీనాథ్, సురేష్,రవి, షకీల్, ముజీబ్,ఇమ్రాన్,స్థానిక మెకానిక్ అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## రామనామ స్మరణతో మారుమోగిన రామాలయాలు





**సిర్పూర్, జనవరి 22(నినాదం న్యూస్):**
కొమురం భీం జిల్లా సిర్పూర్ నియోజక వర్గంలోని వివిధ ఆలయాలు సోమవారం రామనామ స్మరణతో మారుమోగాయి. అయోధ్యలో బాల రాముని విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమం పురస్కరించుకొని నియోజకవర్గంలోని అన్ని రామాలయాలలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అయోధ్యలోని బాల రాముని విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమాన్ని భక్తులు ఆలయాలలో ఏర్పాటుచేసిన స్క్రీన్ ల ద్వారా తిలకించారు. అంతకుముందు భక్తులు జై శ్రీరామ్ నినాదాలు చేస్తూ ద్విచక్ర వాహన ర్యాలీలు నిర్వహించారు. కాగజ్నగర్, కౌటాల, చింతలమానిపెల్లి, బెజ్జూరు, సిర్పూర్ మండల కేంద్రాలలో ర్యాలీలు నిర్వహించి, టపాసులు పేల్చి, భక్తులు నృత్యాలతో సందడి చేశారు. ఆలయాల్లో ప్రత్యేక పూజలు, పాలాభిషేకాలతో పాటు రామనామ స్మరణతో ఆధ్యాత్మిక శోబా పండగ వాతావరణం నెలకొంది. చింతలమానేపల్లి మండలం డబ్బా గ్రామంలో అభయ ఆంజనేయ స్వామి ఆలయ ప్రాంగణంలో మహా హోమయజ్ఞం చేశారు. ఆలయ ప్రాంగణాలలో వందలాది మంది భక్తులు తెల్లవారుజాము నుండి బారులు తీరారు. ఆలయ ప్రాంగణాలు భక్తులతో కిటకిటలాడాయి. ఈ కార్యక్రమంలో ఆయా మండలాల్లోని ఆలయాల కమిటీల సభ్యులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఆలయాల వద్ద భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

## కన్నుల పండువగా శ్రీ రాముని ప్రాణ ప్రతిష్టాపన కార్యక్రమం



**బోథ్, జనవరి 22(నినాదం న్యూస్) :**
అయోధ్య లో రామా మందిర ప్రారంబాన్ని పురస్కరించుకొని సోమవారం బోథ్ నియోజకవర్గం లోని గ్రామల్లో రామనామ జపాన్ని ఊరువాడలోని ప్రజలు శ్రీరాముని ఆలయాల్లో భారీ సంఖ్యలో చేరుకొని ప్రత్యేక పూజలు గావించారు. ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల్లోని విద్యార్థిని విద్యార్థులు శ్రీరాము, సీత దేవి వేశాధారణతో అలరించారు. సన్ షైన్ పాఠశాల విద్యార్థులు చేసిన విద్యార్థులు శ్రీ రాముడు హనుమంతుడు లక్ష్మణుడు సీత దేవి వేషధారణలతో ఊరేగింపు గా వెళ్లి స్థానిక హనుమాన్ దేవాలయం లో పూజలు చేసారు. ఊరు వాడాల్లో శోభాయాత్రలు శ్రీరామ్ భక్తులతో నిండిపోయింది. ఎక్కడ చూసినా అన్నదాన కార్యక్రమాలుఅధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా శ్రీరాముని విగ్రహ ప్రాణ ప్రతిష్ట వేడుకలు



**మంచిర్యాల ప్రతినిధి జనవరి 22 (నినాదం న్యూస్) :**
మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణంలో శ్రీరాముని విగ్రహ ప్రాణ ప్రతిష్ట వేడుకలు భక్తులు అత్యంత వైభవోపేతంగా నిర్వహించుకున్నారు. బెల్లంపల్లి పట్టణంలోని స్థానిక పాత బస్టాండ్ ఏరియా ఆవరణలో దుర్గా బ్యాంగిల్స్ స్టోర్ వద్ద అయోధ్యలో శ్రీరాముని విగ్రహ ప్రాణ ప్రతిష్ట వేడుకలను భక్తులు వీక్షించేందుకు పెద్ద ఎత్తున స్క్రీన్ ఏర్పాటుచేసి భక్తుల సౌకర్యార్థం తేనీరు,భోజన సౌకర్యాలను ఏర్పాటు చేశారు. అదేవిధంగా పట్టణంలోని స్థానిక ఎఎంసి ఏరియాలో గల కోదండ రామాలయంలో నిర్వహించిన వేడుకల్లో బెల్లంపల్లి ఎసిపి సదయ్య దంపతులు,టిపిసిసి ప్రచార కమిటీ రాష్ట్ర కన్వీనర్ నాతరి స్వామి దంపతులు వేడుకల్లో పాల్గొన్నారు. అదేవిధంగా రైల్వే స్టేషన్ వద్ద గల శ్రీ రామ అభయాంజనేయ స్వామి ఆలయంలో,చిన్నబూద గ్రామంలోని ఆంజనేయ స్వామి ఆలయంలో,శివాలయం వద్ద,రైల్వేస్టేషన్ ఏరియా వద్ద గల ఆంజనేయ స్వామి ఆలయాల్లో శ్రీరామ విగ్రహ ప్రతిష్ట వేడుకలు భక్తులు ఘనంగా నిర్వహించుకున్నారు. అయోధ్యలో శ్రీరాముని విగ్రహ ప్రాణ ప్రతిష్ట వేడుకలు వీక్షించేందుకు ప్రతి ఆలయం వద్ద ఆయా ఆలయాల కమిటీల నిర్వాహకులు పెద్ద ఎత్తున ఎల్ఈడి స్క్రీన్ లు ఏర్పాటు చేశారు. అదేవిధంగా ఆలయాల వద్దకు ప్రత్యేక పూజల్లో పాల్గొనడానికి వచ్చిన భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్నివిధాల ఏర్పాట్లు చేయడమే కాకుండా మహా అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు.



## అంగన్వాడీ ఉద్యోగుల బదిలీల్లో అవకతవకలు లేకుండా చూడాలి

**మంచిర్యాల ప్రతినిధి జనవరి 22 (నినాదం న్యూస్):**
అంగన్వాడీ ఉద్యోగుల బదిలీల్లో ఎలాంటి అవకతవకలు జరగకుండా చూడాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి దుంపల రంజిత్ కుమార్ సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణిలో జిల్లా అదనపు కలెక్టర్ రాహుల్ కు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు మంచిర్యాల జిల్లాలో ఐసిడిఎస్ పరిధిలో అంగన్వాడి ఉద్యోగుల బదిలీలు,ప్రమోషన్ల దరఖాస్తుల ప్రక్రియను జిల్లా అధికారులు గత సంవత్సరం జులై నెలలో ప్రారంభించారని,ఇంకా నెలలు గడుస్తున్నా అధికారులు మాత్రం బదిలీల ప్రక్రియను ఇంకా పూర్తి చేయలేదని అన్నారు.

# ప్రజావాణికి జిల్లా అధికారులు విధిగా హాజరు కావాలి





- హాజరు కాని వారిపై చర్యలు తప్పవు
- ప్రజావాణి దరఖాస్తులను వెంటనే పరిష్కారించాలి
- కలెక్టర్ వల్లూరు క్రాంతి

**సంగారెడ్డి ప్రతినిధి, జనవరి 22 (నినాదం న్యూస్ ):** ప్రజావాణి కార్యక్రమానికి జిల్లా అధికారులు తప్పనిసరిగా హాజరు కావాలని జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ లోని గ్రీవెన్స్ హాల్లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా నలుమూలల నుండి వచ్చిన ప్రజల నుండి అదనపు కలెక్టర్లతో కలిసి కలక్టర్ అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిర్వహిస్తున్న ప్రజావా ణికి జిల్లా అధికారులందరూ విధిగా హాజరు కావాలని, హాజరు కాని వారిపై చర్యలు తీసుకుంటామన్నారు. ఆయా శాఖల అధికారులు తమ శాఖకు సంబంధించి ప్రజావాణిలో వచ్చిన అర్జీలను సత్వరమే పరిష్కరించాలన్నారు. ఎలాంటి పెండింగ్ లేకుండా చూడాలన్నారు. ప్రజావాణిలో మొత్తం (34 ) దరఖాస్తులు రాగా, అందులో (15) రెవెన్యూ శాఖ కు సంబంధించినవి కాగా, ఇతర శాఖలకు సంబంధించి (19) దరఖాస్తులు అందాయని తెలిపారు. హైదరాబాదులో ముఖ్య మంత్రి నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాకు సంబంధించి వచ్చిన దరఖాస్తుల కు సంబంధించి తీసుకున్న చర్యలపై నివేదిక సమర్పించాలని సంబంధిత శాఖల అధికారులకు కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు చంద్రశేఖర్ , మాధురి, డిఆర్ఓ నగేష్, సంబంధిత శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# కమనీయంగా శ్రీరాముని శోభాయాత్ర





- ముస్తాబైన ఆలయాలు
- సంకీర్తనలు,భజనలు,ప్రసాద వితరణలు
- వాసవీ క్లబ్ ఆధ్వర్యంలో రథమహోత్సవం
- శ్రీ బాలాజీ రామ్ మందిర్ లో ఎల్ఈడి తెర ఏర్పాటు

**ఇల్లందు,జనవరి22(నినాదం న్యూస్):** అయోధ్య శ్రీరామ ప్రాణ ప్రతిష్ట పురస్కరిం చుకొని సోమవారం పట్టణంలో కమనీయంగా శ్రీరాముని శోభాయాత్ర జరిగింది. వేరువేరుగా వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ ఇల్లందు,శ్రీ బాలాజీ రామ్ మందిర్ బాధ్యులు ప్రత్యేక పూజలు నిర్వహించి శ్రీరామ జయ రామ జయ జయ రామ,జైశ్రీరామ్ జై జై శ్రీరామ్,అయోధ్య రామ దశరథ రామ అంటూ నినాదాలు చేస్తూ వందలాది మంది భక్తులు హనుమాన్ జండాలతో పురవీధుల్లో శోభాయాత్ర నిర్వహించారు. వీధులన్నీ కాషాయం రామ నామ స్మరణతో మార్మోగిపోయాయి. జై శ్రీరామ్ అంటూ లయబద్ధంగా వృద్ధులు,మధ్యతరం, యువత, చిన్నారులు ఇలా వయోభేదం లేకుండా మొదటి సారిగా రోడ్ పైకి వచ్చి ప్రదర్శనలు చేయడం విశేషం. కాగా ఏర్పాటు చేసిన ఎల్ఈడి స్క్రీన్ ద్వారా ప్రాణప్రతిష్ఠను ప్రత్యక్ష ప్రసారాన్ని వీక్షించారు.

# కళాజాత ద్వారా ఓటర్లకు అవగాహన



- ఓటరు చైతన్య రథాన్ని ప్రారంభించిన కలెక్టర్ వల్లూరు క్రాంతి

**సంగారెడ్డి ప్రతినిధి, జనవరి 22 (నినాదం న్యూస్):** కళాజాత కార్యక్రమాల ద్వారా ఓటర్లకు అవగాహన కల్పిస్తారని జిల్లా కలెక్టర్ వల్లూరి క్రాంతి కలెక్టర్ తెలిపారు. ఈ నెల 25న జాతీయ ఓటరు దినోత్సవాన్ని పురస్కరించుకుని కేంద్ర ఎన్నికల సంఘం సూచనల మేరకు ఓటరు చైతన్య రథాన్ని జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి సోమవారం కలెక్టరేట్ ఆవరణలో జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఇట్టి ప్రచార రథం జిల్లాలోని అన్ని నియోజకవర్గాలలో ఓటర్లకు అవగాహన కల్పిస్తూ తిరుగు తుందన్నారు. జనవరి 22న సంగారెడ్డి నియోజకవర్గం నుండి అందోల్ కు వెళు తుందని, సాయంత్రం అందోల్ నుండి నారాయణఖేడ్ కి వెళ్తుందన్నారు. 23న మధ్యాహ్నం నారా యణఖేడ్ నియోజకవర్గం నుండి జహీరాబాద్ కు వెలుతుందని తెలి పారు. 24న ఉదయం జహీరాబాద్ నుండి పటాన్చెరు కు వెళుతుందని తెలిపారు. జనవరి 25న సంగారెడ్డి జిల్లా కేంద్రంలో నిర్వహించు జాతీయ ఓటరు దినోత్సవ కార్యక్రమాల్లో పాల్గొంటుందని తెలిపారు. ప్రచార రథం తో పాటు తెలంగాణ సాంస్కృతిక సారధి జిల్లా కళాకారులు ఆయా నియోజకవర్గాలలో జాతీయ ఓటరు దినోత్సవం, ఓటరుగా నమోదు కావాలని, ఓటు హక్కు వినియోగించుకోవడం తదితర అంశాలపై ప్రజలకు తమ కళాజాత కార్యక్రమాల ద్వారా అవగాహన కల్పిస్తారని కలెక్టర్ తెలిపారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు చంద్రశేఖర్, మాధురి, డిఆర్ఓ, జిల్లా అధికారులు ఎన్నికల విభాగపు అధికారులు పాల్గొన్నారు.

# 'దర్గాలో' హిందూ ముస్లింల మధ్య అయోధ్య రామునికి ప్రత్యేక పూజలు

- దర్గాలో ఆధ్యాత్మికత ఉట్టిపడేలా పూజలు
- మాలిక్ లక్ష్మీనారాయణ నేతృత్వంలో అక్షింతలు,ప్రసాదాలు పంపిణీ
- సాంస్కృతిక పోటీలు..బహుమతులు..
- మతసామరస్యానికి ప్రతీకగా హజరత్ నాగుల్ మీరా దర్గా





**ఇల్లందు,జనవరి22(నినాదం న్యూస్):** యావత్ ప్రపంచం ఎంతో ఆసక్తిగా ఎదురు చూసిన అయోధ్య రామ మందిరం ప్రాణ ప్రతిష్ఠను పురస్కరించుకొని పండగ వాతావరణంలో ప్రపంచవ్యాప్తంగా అంగరంగ వైభవంగా జరుపుకున్నారు. 500 ఏళ్ల నాటి కల నేటితో సాకారం అవడంతో అయోధ్య రామాలయం ప్రాంగణంతో పాటు..యావత్ దేశ వ్యాప్తంగా జై శ్రీరాం నినాదం మార్మోగిపోయింది. ఇందులో భాగంగానే భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇల్లందు పట్టణంలోని సత్యనారాయణపురం హజరత్ నాగుల్ మీరా మౌలా చాన్ దర్గాలో హిందూ ముస్లింల మధ్య అయోధ్య రామునికి భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. దర్గా మాలిక్ లక్ష్మీనారాయణ నేతృత్వంలో దర్గాలో ఆధ్యాత్మికత ఉట్టిపడేలా పూజలు నిర్వహించి సత్యనారాయణపురం కొలువై ఉన్న పట్టాభి రామున్ని వెండి ఉయ్యాలలో పురవీధుల్లో శోభాయాత్ర చేసి ఇంటింటికి అక్షింతలు,ప్రసాదాలను అందజేశారు. అనంతరం వివిధ ప్రదేశాల నుంచి విచ్చేసిన నృత్య కళాకారులచే సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి బహుమతులను అందజేశారు. దీంతో యావత్ ప్రపంచంతో పాటు దర్గాలో సైతం పెద్ద ఎత్తున ప్రత్యేక పూజలు నిర్వహించడం పట్ల ప్రజలు మతసామరస్యానికి ప్రతీక సత్యనారాయణపురం హజరత్ నాగుల్ మీరా దర్గా మౌలా చాన్ అని సంతోషం వ్యక్తం చేస్తున్నారు. కార్యక్రమంలో దర్గా కమిటీ సభ్యులు,భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## సినిమా నినాదం



### రాజమౌళితో తదుపరి
### చిత్రంకోసం మహేశ్ రెడీ

ఇటీవలే గుంటూరు కారం సినిమా విజయంతో జోరుమీదున్న సూపర్ స్టార్ మహేశ్‌బాబు ఎస్ఎస్ఎంబీ 29 తో బిజీ అవబోతున్నాడని ఇప్పటికే వార్తలు ఫిలింనగర్ సర్కిల్‌లో రౌండప్ చేస్తున్నాయి. తాజాగా ప్రిన్స్ అభిమానులకు మంచి కిక్కిచ్చే అప్‌డేట్ బయటకు వచ్చింది. ఎస్ఎస్ఎంబీ 29కు సంబంధించి డైరెక్టర్ ఎస్–ఎస్ రాజమౌళి ప్రీ ప్రొడక్షన్ కార్యక్రమాలు పూర్తి చేసినట్టు ఇన్‌సైడ్ టాక్. ఈ ఏడాది ఉగాది నుంచి రెగ్యులర్ షూటింగ్ కూడా మొదలు కానుందట. అంతేకాదు ఆఫ్రికన్ అడ్వెంచరస్ ప్రాజెక్ట్‌గా రాబోతున్న ఎస్ఎస్ఎంబీ 29 స్క్రిప్ట్ వర్క్ పూర్తి చేశానని, ఇందులో పాపులర్ హాలీవుడ్ యాక్టర్ కూడా నటించే అవకాశాలున్నాయని రైటర్ విజయేంద్రప్రసాద్ హింట్ కూడా ఇచ్చేశారు.





### అయోధ్యలో తారల సందడి

అయోధ్యలో రాముడి ప్రతిష్ట జరగబోతున్న శుభ సందర్భాన్ని పురస్కరించుకొని యావత్ ప్రపంచం రామనామ స్మరణతో భక్తితో పులకరించిపోయింది. ఆహ్వానాన్ని పురస్కరించుకొని బాలీవుడ్, టాలీవుడ్, తమిళనాడు, మలయాళం నుండు అనేకమంది నటీనటులు అయోధ్య నగరాన్ని చేరుకున్నారు. హైదరాబాద్ నుండి మెగా స్టార్ చిరంజీవి, భార్య సురేఖతో పాటుగా తనయుడు రామ్ చరణ్ కూడా అయోధ్యకు చేరుకున్నారు. ప్రముఖ వ్యాపారవేత్త అనిల్ అంబానీ కూడా కనిపించారు. తమిళ సూపర్ స్టార్ రజినీకాంత్ కూడా అయోధ్యకి చేరుకున్నారు. అక్కడ అతను తన ప్రియ మిత్రుడు అనుపమ్ ఖేర్ ని కలవటంతో చాలా సంతోషంగా కనిపించారు. ఇక బాలీవుడ్ నుండి రణబీర్ కపూర్, అతని భార్య అలియా భట్ కూడా ప్రత్యేక ఆహ్వానాన్ని పురస్కరించుకొని అయోధ్య నగరం చేరుకున్నారు. వారితో పాటు దర్శకుడు రోహిత్ శెట్టి కూడా వున్నారు. బాలీవుడ్ లెజెండ్ అమితాబ్ బచ్చన్, తనయుడు అభిషేక్ బచ్చన్ మిగతా కుటుంబ సభ్యులతో అయోధ్య నగరం చేరుకున్నారు. రామ ప్రతిష్ఠా కార్యక్రమాన్ని కన్నులారా వీక్షించడానికి బచ్చన్ కుటుంబం అంతా అయోధ్య చేరుకున్నారు. నటి మాధురి దీక్షిత్ తన భర్తతో అయోధ్య నగరం చేరుకొని ఈ ఉత్సవం వీక్షించడానికి వచ్చారు.



### నచ్చింది ఎంచుకునే స్వేచ్ఛ ఉంది: తాప్సీ

'డంకీ' సక్సెస్‌ను ఆస్వాదిస్తున్న తాప్సీ తాజాగా ఇచ్చిన ఓ ఇంటర్వ్యూలో 'యానిమల్' చిత్రంపై ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ' ఇండస్ట్రీ ఏదైనా నటీనటులకు ఒక పవర్ ఉంటుంది. దాంతోపాటే కొన్ని బాధ్యతలు కూడా ఉంటాయి. ఇతర నటీనటులను వేలెత్తి చూపించి.. వాళ్లు ఇలాంటివి చేయకుండా ఉండాల్సిందని చెప్పే మనస్తత్వం నాకు లేదు. ఎందుకంటే, అది వాళ్ల వ్యక్తిగత అభిప్రాయం. మనం ప్రజాస్వామ్య దేశంలో ఉన్నాం. నచ్చింది ఎంచుకునే స్వేచ్ఛ సమాజం మనకు ఇచ్చింది. నేను అయితే అలాంటి కథలకు ఓకే చెప్పను' అని తాప్సీ అన్నారు. దేశ సరిహద్దుల ద్వారా అక్రమంగా ప్రయాణించడాన్ని డాంకీ ట్రావెల్ అంటారు. పంజాబీ వాళ్లు దానిని 'డంకీ' అని పిలుస్తుంటారు, అలా.. భారత్ నుంచి ఎన్నో దేశాలు దాటి యూకేలోకి అక్రమంగా ప్రవేశించే స్నేహితుల చుట్టూ తిరిగే కథతో రూపొందిన చిత్రమిది. రాజ్‌కుమార్ హిరాణీ దర్శకత్వం వహించారు. షారుక్ ఖాన్, విక్కీ కౌశల్, తాప్సీ కీలక పాత్రలు పోషించారు. కామెడీ డ్రామాగా తెరకెక్కిన ఈ చిత్రం డిసెంబర్ 21న విడుదలై విజయం సాధించింది.



# సాయుధ దళాల పతాక దినోత్సవ నిధికి
# ఎస్బీఐ సిబ్బంది రూ.34.16 లక్షల విరాళం





**హైదరాబాద్ బ్యూరో, నినాదం న్యూస్ :** స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, హైదరాబాద్ సర్కిల్ (తెలంగాణ రాష్ట్రం) ఉద్యోగులు తెలంగాణ సాయుధ దళాల పతాక దినోత్సవ నిధికి విరాళాలు అందించారు. ఎస్.బీ.ఐ., హైదరాబాద్ సర్కిల్ ఛీఫ్ జనరల్ మేనేజర్ రాజేష్ కుమార్ ఈ రోజు విరాళం నిమిత్తం రు. 34,16,750/- చెక్కును తెలంగాణ గవర్నర్ డాక్టర్ తమిళిసై సౌందరరాజన్ కి అందజేశారు. "సైనిక్ వెల్ఫేర్ డే ఫండ్" (తెలంగాణ) డైరెక్టర్ కల్నల్ రమేష్ కుమార్, డి.జీ.యం మరియు సి.డి.ఓ. జితేంద్ర కుమార్ శర్మ మరియు లెఫ్టినెంట్ సీడీఆర్ అతుల్య ఆనంద్, సీ.ఎస్.ఓ. ల సమక్షంలో చెక్కును అందజేశారు. ఈ చర్య ను అభినందిస్తూ, తెలంగాణ గవర్నర్, డా. తమిళిసై సౌందరరాజన్, ఎస్.బీ.ఐ. సిబ్బంది అందించిన సహకారం గొప్ప దని ఒక శ్రేష్ఠమైన ఉద్దేశ్యమని కొనియాడారు. ఇటువంటి పనులు ఇతర సంస్థలకు మరియు పౌరులకు స్ఫూర్తినిస్తాయని అన్నారు. యుద్ధ అనుభవజ్ఞులు, మాజీ సైనికులు, యుద్ధ వితంతువులు మరియు వారిపై ఆధారపడిన వారి సంక్షేమానికి మద్దతుగా ఎస్.బీ.ఐ. అందిస్తున్న నిరంతర సేవలను మరియు విలువైన సహకారాన్ని ఆమె గుర్తించి అభినందించారు. వివిధ ప్రభుత్వ కార్యక్రమాలను అమలు చేయడంలో మరియు తెలంగాణ ప్రజలకు మద్దతు ఇవ్వడంలో ఎస్‌బీఐ ప్రభావవంతమైన పాత్ర పోషిస్తున్నందుకు ఆమె ప్రశంసించారు. అనంతరం, ఎస్.బీ.ఐ., హైదరాబాద్ సర్కిల్ ఛీఫ్ జనరల్ మేనేజర్ రాజేష్ కుమార్ మాట్లాడుతూ, "ఎస్.బీ.ఐ. ఉద్యోగులమైన తాము, సమాజానికి మరియు దేశానికి తమ సంపాదనలో కొంత మొత్తం తిరిగి ఇవ్వడం ద్వారా వారి పురోగతికి సహాయపడతామని విశ్వసిస్తున్నామన్నారు. ఈ లక్ష్యం కోసం హైదరాబాద్ సర్కిల్ సిబ్బంది సమిష్టిగా 'ఫ్లాగ్ డే ఫండ్' కోసం విరాళాలు ఇవ్వడం ప్రారంభించారనీ, ఇదే విధంగా కొనసాగుతుందని అన్నారు. యుద్ధ అనుభవజ్ఞులు/మాజీ సైనికులు/యుద్ధ వితంతువుల పిల్లల సంక్షేమం కోసం మేమందరం మా మద్దతును అందించడానికి కట్టుబడి ఉన్నామన్నారు. మన సైనికులకు మద్దతు ఇచ్చే విషయంలో ఎస్.బీ.ఐ. ఎల్లప్పుడూ ముందంజలో ఉంటుందని తెలిపారు.

### ప్రధానితో
### నటుడు అర్జున్ భేటీ

అయోధ్యకు ముందు ప్రధాని మోడీ ఆదివారం వరకు తమిళనాడులోనే పర్యటిస్తూ ఉన్నారు. ఈ నేపథ్యంలో యాక్షన్ కింగ్, ప్రముఖ నటుడు అర్జున్ సర్జా పీఎం మోడీని ప్రత్యేకంగా కలిశారు. ఈ సందర్భంగా చెన్నైలో తాను స్వయంగా నిర్మించిన హనుమాన్ ఆలయాన్ని సందర్శించాలని ప్రధానికి విజ్ఞప్తి చేశారు. అలాగే తన కుమార్తె, హీరోయిన్ ఐశ్వర్యతో కలిసి ప్రధాని మోడీకి అంజనేయ స్వామి చిత్రపటాన్ని జ్ఞాపికగా అందజేశారు. అర్జున్ విజ్ఞప్తిపై ప్రధాని కూడా సానుకూలంగా స్పందించారు. త్వరలోనే హనుమాన్ ఆలయన్ని సందర్శిస్తానని హామీ ఇచ్చారు. ప్రస్తుతం అర్జున్, మోడీల భేటీకి సంబంధించిన ఫొటోలు సోషల్ మీడియాలో వైరలవుతున్నాయి. అర్జున్ చివరిగా విజయ్ దళపతి లియో సినిమాలో మెరిశాడు. అందులో హరోల్డ్ దాస్‌గా నెగెటివ్ రోల్‌లో అభిమానులను మెప్పించాడు. ఇక అర్జున్ కూతురు ఐశ్వర్య కూడా హీరోయిన్‌గా ఎంట్రీ ఇచ్చింది. పలు సినిమాల్లో నటించింది. అయితే సరైన సక్సెస్ ఇంకా లేదు. త్వరలోనే వైవాహిక బంధంలోకి అడుగుపెడుతోందీ అందాల తార. తమిళ స్టార్ కమెడియన్ తంబి రామయ్య కుమారుడు ఉమాపతి తో కలిసి ఏడడుగులు నడవనుంది ఐశ్వర్య. ఇటీవలే వీరి నిశ్చితార్థం వేడుక గ్రాండ్‌గా జరిగింది.

